RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in








హైదరాబాద్ 01 అక్టోంబర్ 2026 గురువారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:106





## మోదీ-ట్రంప్ ఫోన్ కాల్.. వాణిజ్యం, రక్షణ, ఇంధనంపై కీలక చర్చలు

**వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చ**

**ప్రాంతీయ పరిణామాలపై అభిప్రాయాల మార్పిడి**

**ప్రపంచ శాంతి, భద్రతపై చర్చ**

**సన్నిహిత సంబంధాలు కొనసాగించేందుకు అంగీకారం**

ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా భారత్–అమెరికా ద్వైపాక్షిక సంబంధాల్లో కీలకమైన అంశాలపై చర్చించారు. వాణిజ్యం, రక్షణ, ఇంధనం, కీలక సాంకేతికతల రంగాల్లో ఇరు దేశాల సహకారాన్ని సమీక్షించినట్లు మోదీ తెలిపారు.

ట్రంప్‌తో జరిగిన చర్చలు ఫలప్రదంగా సాగాయని మోదీ 'ఎక్స్'లో వెల్లడించారు. భారత్–అమెరికా సమగ్ర గ్లోబల్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు సన్నిహితంగా కొనసాగాలని ఇరు దేశాల నేతలు అంగీకరించినట్లు తెలిపారు.

ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపైనా ఇద్దరూ అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రపంచ శాంతి, భద్రతను ముందుకు తీసుకెళ్లేందుకు జరుగుతున్న ప్రయత్నాలపై చర్చించారు. ఇరు దేశాల ప్రజల ప్రయోజనాల కోసం ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నేతలు పునరుద్ఘాటించినట్లు ప్రధానమంత్రి కార్యాలయం తెలిపింది. అలాగే భవిష్యత్తులోనూ పరస్పరం సంప్రదింపులు కొనసాగించాలని నిర్ణయించినట్లు పేర్కొంది.



భారత్–అమెరికా సంబంధాల్లో వాణిజ్యం, రక్షణ, ఇంధనం, కీలక సాంకేతికతల వంటి రంగాలు ముఖ్యమైనవిగా కొనసాగుతున్నాయి. ఇరు దేశాల మధ్య వాణిజ్య సహకారం కొనసాగుతున్నప్పటికీ, ప్రస్తుతం సమగ్ర ద్వైపాక్షిక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమల్లో లేదని విదేశాంగ మంత్రిత్వ శాఖకు చెందిన ఇండియా–యూఎస్ ట్రేడ్ ఫెసిలిటేషన్ పోర్టల్ పేర్కొంటోంది.

గతంలోనూ మోదీ, ట్రంప్ పలుమార్లు ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ ఏడాది జూన్‌లో జీ7 సదస్సు సందర్భంగా ఇద్దరూ భేటీ అయి భారత్–అమెరికా సంబంధాలపై చర్చించినట్లు విదేశాంగ శాఖకు సంబంధించిన వివరాలను ఉటంకిస్తూ తాజా నివేదికలు తెలిపాయి.



**పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ ని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులు సామ రామ్మోహన్ రెడ్డి, రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి.**

## ప్రజాపాలన--2 ప్రభుత్వం ఖాయం: టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



సిరిసిల్ల: రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారంలోకి వచ్చి ప్రజాపాలన–-2 ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. సిరిసిల్లలో నిర్వహించిన 'ప్రజాపాలన ప్రగతి బాట' బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.

వేములవాడ రాజన్న సాక్షిగా చెబుతున్నానని, యూపీఏ–1, యూపీఏ–2 ప్రభుత్వాల మాదిరిగానే సీఎం రేవంత్ రెడ్డి--తన సారథ్యంలో ప్రజాపాలన ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తుందని అన్నారు. "వచ్చే ఎన్నికల్లో ప్రజాపాలన--2 ప్రభుత్వాన్ని సాధించి తీరుతాం" అని స్పష్టం చేశారు.

సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని పేర్కొంటూ, "కేటీఆర్ రాసి పెట్టుకో.. మళ్లీ ఎమ్మెల్యేగా గెలవడం కల్ల" అని వ్యాఖ్యానించారు. రాజుల కాలానికి, దోపిడీ చేసిన దొరల రాజ్యాలకు కాలం చెల్లిందన్నారు. 2023లో అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని గుర్తుచేశారు.

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులు, కార్మికులు, నేతన్నలు, గీత కార్మికులు సహా అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. సిరిసిల్లలో అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.

కేటీఆర్ ఆస్తులు ప్రతి ఎన్నికల అఫిడవిట్‌లో పెరుగుతున్నాయని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. కేటీఆర్‌కు సంబంధించిన ఆస్తులపై ఆయన సోదరి కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. సిరిసిల్లలో జరిగిన నేరెళ్ల ఘటనను ప్రజలు మరిచిపోలేదన్నారు. దళితులపై జరిగిన అఘాయిత్యాల విషయంలో కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు పలుమార్లు సిరిసిల్లలో పర్యటించి ప్రశ్నించారని పేర్కొన్నారు.

గత పదేళ్లలో సంపాదించిన సొమ్ముతో సోషల్ మీడియా వ్యవస్థను నడుపుతూ అసత్య ప్రచారాలు చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలపై ఆరోపణలు చేశారు. సోషల్ మీడియాలో వస్తున్న కథనాలను చూసి కేసీఆర్, హరీశ్‌రావు భ్రమల్లో ఉన్నారని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు తిరిగి అధికారంలోకి వస్తామని కలలు కనవద్దని సూచించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన పరిణామాలను ప్రజలు మరిచిపోలేదన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కులగణన నిర్వహించి దాని వివరాలను డాక్యుమెంట్ చేశామని తెలిపారు.

ఈటల రాజేందర్, రాజయ్య వంటి నేతలను బీఆర్ఎస్ నుంచి ఎలా బయటకు పంపించారో ప్రజలు చూశారని అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి--డి శ్రీనివాస్ జోడీ తరహాలో రేవంత్ రెడ్డి--తన జోడీ కాంగ్రెస్‌ను మరోసారి అధికారంలోకి తీసుకు వస్తుందని స్పష్టం చేశారు. 2034 వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండేలా ప్రజల మద్దతుతో పనిచేస్తామని మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు.

## "ఖేలో తెలంగాణ" కార్యక్రమం ప్రారంభం


2 లో

ప్రజాబలం

01 అక్టోబర్ 2026 గురువారం

# దేవుళ్లకు పార్టీల తిప్పలు

మన దేశ రాజకీయాలలో మతం.. దేవుళ్ళు.. విశ్వాసాలు ముడిపడి ఉండడం కొత్త కాదు. ఆ రాజకీయపరటం ఇప్పుడు మరో ఆసక్తికరమైన మలుపు తిరిగింది. ఒకవైపు బిజెపి రాజకీయాలలో జైశ్రీరామ్ అనే నినాదాన్ని తరచూ వినిపిస్తూ ఉంటుంది. రాముడి చుట్టూ ఏర్పడిన పొలిటికల్ నేరేటివ్ ను డెవలప్ చేసింది. ఇప్పుడు కాంగ్రెస్ దాన్ని బద్దలు కొట్టే ప్రయత్నం చేస్తోంది. కాంగ్రెస్ వైపు నుంచి హర హర మహాదేవ్ అనే నినాదాన్ని ముందుకు తెచ్చింది. ఈ చర్చకు తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు మరింతగా ఆజ్యం పోశాయి. ఢిల్లీ నగరంలో ఓ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. శివుడిని పేదల దేవుడు అని కొనియాడారు. రాముడిని ధనికుల దేవుడు అని అర్థం వచ్చేలాగా వ్యాఖ్యలు చేశారు. బిజెపి జై శ్రీరాం అనే నినాదాన్ని ఎక్కువగా ఉపయోగిస్తుందని ఆయన ప్రశ్నించారు. ఇదే సమయంలో హర హర మహాదేవ్ అనే నినాదాన్ని ఎందుకు చెప్పరని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. శివుడు.. రాముడు ఇద్దరూ తమ దేవుళ్ళని రేవంత్ రెడ్డి చెప్పినప్పటికీ.. శివుడిని పేదల దేవుడిగా.. రాముడిని ధనికుల దేవుడిగా ఆయన చెప్పడం చర్చకు దారితీస్తోంది. రేవంత్ వ్యాఖ్యలను చూస్తే దేవుళ్ళపై చేసినట్టుగా మాత్రమే లేదు. రాజకీయ నేపథ్యంతో కూడి ఉన్న మాటలుగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. ఆయన మాట్లాడిన మాటల్లో బిజెపి రాజకీయ నినాదాలు కనిపించాయి. ఉత్తర, దక్షిణ భారతదేశ రాజకీయ సంస్కృతులు కనిపించాయి. సంపన్న వర్గాలతో బిజెపికి ఉన్న అనుబంధాన్ని ఆయన ఒక్కొక్కటిగా వివరించడం రాజకీయంగా సంచలనం కలిగించింది. ఒక వైపు బిజెపి జై శ్రీరామ్ అనే నినాదాన్ని తమ రాజకీయ ప్రతీకగా చూపిస్తోంది. కానీ ఈ విషయాన్ని పదేపదే రాజకీయ అంశంగా రేవంత్ ప్రస్తావించడం ఇక్కడ గమనార్హం. హిందూత్వ రాజకీయాల్లో విభజన తీసుకు రావడానికి కాంగ్రెస్ పార్టీ శివుడు, రాముడు అనే ఫార్ములాను గట్టిగానే ప్రయోగిస్తోంది. తాజాగా రేవంత్ రెడ్డి ఢిల్లీలో మీడియా చర్చల్లో నిర్మోహమాటంగా ఈ విభజన ప్రచారంచేశారు. భారతీయ జనతా పార్టీ హిందూత్వ అజెండా, ముఖ్యంగా రాముడి పేరుతో సాధిస్తున్న రాజకీయ ఆధిక్యానికి ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ పార్టీ సరికొత్త నరేటివ్‌ను తెరపైకి తెస్తోంది. శివుడు పేదల దేవుడని, రాముడు ధనికులు లేదా అధికార వర్గాల దేవుడని విభజించి మాట్లాడటం, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వంటి నేతలు జాతీయ వేదికలపై దీనికి ప్రచారం కల్పించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ వాదన వెనుక కాంగ్రెస్ వ్యూహం స్పష్టంగా కనిపిస్తోంది. బీజేపీ సమగ్ర హిందూత్వ ఓటు బ్యాంకును ఏకపక్షంగా ఢీకొట్టడం అసాధ్యమని భావిస్తున్న తరుణంలో, హిందూ విశ్వాసాల అంతర్గతంలోనే ఒక వర్గ పోరాటాన్ని రగిలించే ప్రయత్నమిది. సామాజిక న్యాయం, బడుగు-బలహీన వర్గాల ప్రాతినిధ్యం అనే వామపక్ష, సోషలిస్టు సూత్రాలను నేరుగా దేవుళ్లకు ఆపాదించడం ద్వారా శైవ-వైష్ణవ చీలికను తీసుకురావాలని కాంగ్రెస్ భావిస్తోంది. తద్వారా రాముడి చుట్టూ బీజేపీ నిర్మించిన రాజకీయ కోటను, శివుడిని సామాన్యుడి ప్రతినిధి గా చూపిస్తూ కూల్చవచ్చునేది ఆ పార్టీ వ్యూహకర్తల ఆలోచన. భారతీయ సనాతన సంస్కృతిలో హరిహరుల మధ్య ఎలాంటి భేదం లేదన్నది శతాబ్దాలుగా ప్రజల నమ్మకం. శివాయ విష్ణు రూపాయ.. శివ రూపాయ విష్ణవే అనే ఆధ్యాత్మిక సత్యాన్ని రాజకీయ మైలేజీ కోసం విచ్ఛిన్నం చేయడం సమాజంలో లేని విభజనలను సృష్టించడమే అవుతుంది. రాముడిని కేవలం ఒక వర్గానికో లేదా ధనికులకో పరిమితం చేయడం పురాణాలను, చరిత్రను వక్రీకరించడమేనని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. శబరి ఎంగిలి పండ్లను ఆరగించిన రాముడు, గుహుడిని సోదరుడిగా కౌగిలించుకున్న రాముడు ఎన్నడూ రాజసానికి మాత్రమే ప్రతీక కాదు. అదే సమయంలో, శివుడికి పేదరికాన్ని ఆపాదించడం కూడా హిందూ తాత్వికతను సంకుచితం చేయడమే. శివుడు సకల చరాచర సృష్టికి అధిపతి అయిన పరమేశ్వరుడు; ఆయన నిరాడంబరత అనేది త్యాగం, లయకారక లక్షణానికి చిహ్నమే తప్ప సామాజిక దారిద్ర్యానికి సంకేతం కాదు. రాజకీయ లబ్ధి కోసం భక్తుల హృదయాల్లో కొలువైన దైవాలను ధనిక-పేద వర్గాలుగా విభజించడం అనేది భారతీయ జీవన విధానంపై తీవ్రమైన అవగాహనా రాహిత్యాన్ని ప్రదర్శించడమే అవుతుంది. బీజేపీ హిందూత్వ రాజకీయాలను ఎదుర్కొనే క్రమంలో కాంగ్రెస్ తీసుకుంటున్న ఈ 'సాఫ్ట్-హిందూత్వ ప్లస్ క్లాస్ వార్' వ్యూహం ఆ పార్టీకి లాభం కంటే నష్టమే ఎక్కువ చేస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రాజకీయ పార్టీలు ఎన్నికల్లో గెలవడానికి ప్రజా సమస్యలు, నిరుద్యోగం, పాలనా వైఫల్యాలు వంటి అంశాలపై పోరాడటం ప్రజాస్వామ్య లక్షణం. రాముడిని రాజకుమానికి చెందిన దేవుడిగా మాత్రమే చూడటం వల్లే రేవంత్ అలాంటి వ్యాఖ్యలు చేసినట్టు తెలుస్తోంది. రామాయణంలో రాముడి జీవితంలో రాజులు.. రుషులు మాత్రమే కాదు.. గిరిజనులు.. సామాన్యులు.. వనవాసులు.. వివిధ సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తులు కూడా ఉన్నారు. శబరి.. గుహుడు.. ఇలాంటివారు రాముడు జీవితంలో ఉన్నారు. రాముడు జీవితంలో సామాజిక హోదా కంటే భక్తి.. అనుబంధం.. ధర్మం అంటే అంశాలు ఎక్కువ కనిపిస్తూ ఉంటాయి. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యను కేవలం రాజకీయపరంగానే చూడాల్సి ఉంటుంది. మొత్తం రామాయణ సంప్రదాయాన్ని వివరించే సమగ్ర నిర్వచనం అసలు కాదు. శివుడిది నిరాడంబరమైన రూపం. భస్మాన్ని ధరిస్తాడు. కైలాసంలో నివాసం ఉంటాడు. భూత గణాలతో అనుబంధాన్ని కొనసాగిస్తాడు. శివుడిని సామాన్యులకు దగ్గరగా చూపించే భక్తి సంప్రదాయాలు అనేకం ఉన్నాయి. అందువల్లే శివుడిని సామాన్య దేవుడిగా రేవంత్ రెడ్డి చెప్పి ఉంటారు. కానీ శివుడిని కేవలం పేదలకు మాత్రమే చెందిన దేవుడిగా చెప్పడం కూడా హిందూ తత్వంలోని విస్తృతమైన శివ స్వరూపాన్ని పరిమితం చేసినట్టు అవుతుంది.. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ కోణంలోనే కనిపిస్తున్నాయి. కానీ హరిహరుల మధ్య గీత గీసే స్థాయి ఆయనకు లేదు. ఆయన అలాంటి వ్యాఖ్యలు చేసినంత మాత్రాన రాముడిని ధనవంతులు మాత్రమే కొలవరు. శివుడిని పేదలు మాత్రమే పూజించరు.

# "ఖేలో తెలంగాణ" కార్యక్రమం ప్రారంభం

## ఆరోగ్యవంతమైన, చురుకైన తెలంగాణ కోసం రాష్ట్రవ్యాప్త ఫిట్‌నెస్ ఉద్యమం







హైదరాబాద్, సెప్టెంబర్ 30: పౌరుల్లో ఫిట్‌నెస్, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం క్రీడల శాఖ, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్+) ఆధ్వర్యంలో "ఖేలో తెలంగాణ" కార్యక్రమాన్ని ప్రారంభించింది.

పౌరులు తమ దైనందిన జీవితంలో శారీరక వ్యాయామాన్ని అంతర్భాగంగా చేసుకునేలా ప్రోత్సహించడం ద్వారా తెలంగాణను ఆరోగ్యవంతమైన, చురుకైన, ఉత్సాహభరితమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడం ఈ కార్యక్రమం లక్ష్యం. నడక, పరుగు, యోగా, క్రీడలు, ఇతర ఫిట్‌నెస్ కార్యకలాపాల్లో ప్రజలు క్రమం తప్పకుండా పాల్గొనాలని ఈ ప్రచారం ప్రోత్సహిస్తోంది.

రాష్ట్ర క్రీడల మంత్రి వాకిటి శ్రీహరి ప్రజలందరూ ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు శారీరక వ్యాయామానికి కేటాయించాలని పిలుపునిచ్చారు. ఈరోజు ఎల్బీ స్టేడియంలో జరిగిన "ఖేలో తెలంగాణ" కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే అభివృద్ధి చెందిన, సుసంపన్నమైన తెలంగాణకు పునాది అని ఆయన పేర్కొన్నారు. ఫిట్‌నెస్‌ను జీవితాంతం అలవాటుగా చేసుకోవాలని పౌరులను కోరారు.

విద్యార్థులు, యువత, మహిళలు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, వృద్ధులు, అన్ని వర్గాల ప్రజలు ఈ ఉద్యమంలో చురుకుగా పాల్గొని, తమ కుటుంబాలు మరియు సమాజాలను ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించేలా ప్రేరేపించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

సీఎంకు ఖేలో తెలంగాణ బంధన్ చాలెంజ్

ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి, మాజీ భారత క్రికెట్ కెప్టెన్ మొహమ్మద్ అజహరుద్దీన్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ జయేష్ రంజన్, ఐఏఎస్, శాట్స్+ చైర్మన్ శ్రీ కె. శివసేన రెడ్డి, శాట్స్+ వైస్ చైర్‌పర్సన్ ఉ మేనేజింగ్ డైరెక్టర్ డా. ఎ. సోనిబాలా దేవి, ఐఎఫ్ఎస్, డీజీపీ శ్రీ సి.వి. ఆనంద్, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పి.వి. సింధు, బాక్సింగ్ ఛాంపియన్ నిఖత్ జరీన్, పారా అథ్లెట్ దీప్తి జీవాంజి, షూటర్ ఈషా సింగ్ తదితర ప్రముఖులకు మంత్రి ఫిట్‌నెస్ ఛాలెంజ్ విసిరారు.

పాల్గొనేవారు మరో తొమ్మిది మందిని నామినేట్ చేయాలని ప్రోత్సహించారు. తద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్యం, ఫిట్‌నెస్ సందేశాన్ని విస్తృతం చేయవచ్చని తెలిపారు.

ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు, పౌరులు తమ ఫిట్‌నెస్ కార్యకలాపాలను ప్రదర్శించే 27 సెకన్ల వీడియో రీల్ రూపొందించి, మరో తొమ్మిది మందిని ఈ ఉద్యమంలో చేరాలని సవాలు చేయాలని కోరారు.

ఫిట్‌నెస్ అవగాహనను సమర్థవంతంగా పెంపొందించే ఉత్తమ వీడియోలను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ

గుర్తించి ప్రోత్సహిస్తుంది.

స్వామి వివేకానంద ప్రేరణాత్మక సందేశమైన "లేచి నిలబడండి, మేల్కొనండి, లక్ష్యాన్ని చేరుకునే వరకు ఆగకండి" అని ఉటంకిస్తూ, ప్రతి ఇల్లు, గ్రామం, పట్టణం "జాగో తెలంగాణ -- భాగో తెలంగాణ -- ఖేలో తెలంగాణ" స్ఫూర్తిని స్వీకరించాలని మంత్రి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ థర్టీ డిప్యూటీ డైరెక్టర్ అశోక్ కుమార్ పి ఆర్ ఓ కాలేరు సురేష్ గచ్చిబౌలి స్టేడియం అడ్మినిస్ట్రేటర్ కన్నం మధు కోచ్ లు క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ధైర్యం, దైవం కలిసి వెలిసిన ప్రాంతం సిరిసిల్ల

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**రాజన్న సిరిసిల్ల జిల్లా సెప్టెంబర్ 30, (ప్రజాబలం ప్రతినిధి)**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో దైవ చింతన, మన పూర్వీకులు నిజాం రధాకర్లపై చేసిన విరోచిత పోరాటానికి మీరు వారసులు. సిరిసిల్ల అంటే సిరులకు నిలయం, కానీ 10 సంవత్సరాల టిఆర్ఎస్ హయాంలో ఉరి సిల్లగా మారింది మనిషి నాగరికతకు మొదటి అడుగు వస్త్రం. వస్త్ర పరిశ్రమకు అసలైన చిరునామా సిరిసిల్ల. వేలాది కుటుంబాలు వస్త్ర పరిశ్రమలు నమ్ముకుని జీవనం సాగిస్తున్నాయి. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన చీరలు, అగ్గిపెట్టెలు చీరను పెట్టగల నైపుణ్యం ఇక్కడి చేనేత కార్మికుల సొంతం. సిరిసిల్ల ఉరిసిల్లగా మారితే 2009లో చీమలు పెట్టిన పుట్టలో పాములు చేరినట్లు కేకే మహేందర్ రెడ్డి తయారు చేసుకున్న స్థితిలో కేటిఆర్ చేరి 173 ఓట్లతో చావు తప్పి గెలిచారు. సిరిసిల్ల ప్రజలు వేసిన ఓట్లతో వేల కోట్లు అక్రమ సంపాదన సంపాదించుకొని ప్రపంచంలోనే ధనిక కుటుంబంగా కేసిఆర్ కుటుంబం ఆవిర్భవించింది. 2009 నుంచి 2023 వరకు అరడజనుసార్లు జరిగిన ఎన్నికలలో కేటీఆర్ గెలిచినప్పటికీ చేనేత కార్మికుల ఆత్మహత్యలను ఎందుకు ఆపలేదు. కార్మికుల గల్ఫ్ వలసులు ఎందుకు ఆగలేదు ప్రజలు ఆలోచన చేయాలి. గల్ఫ్ వెళ్లిన కార్మికులు అక్కడ ప్రమాదవశాత్తు మరణిస్తే కనీసం శవాలను తెచ్చుకునే పరిస్థితి కూడా లేదు. 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో గల్ఫ్ కార్మికుల కుటుంబాల కోసం ఒక క్షణమైన ఆలోచన చేయలేదు. గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక పాలసీ చేయాలని ఇక్కడి స్థానిక నాయకులు కోరితే ప్రమాదవశాత్తు విదేశాలలో ఇక్కడ కార్మికులు మరణిస్తే శవాన్ని తేవడంతో పాటు సంబంధిత కుటుంబానికి 5 లక్షల రూపాయలు సహాయం అంది చెప్పాల్సిన ప్రజా ప్రభుత్వం తయారు చేసిందని అన్నారు. 2004,2006,2008 మూడుసార్లు కరీంనగర్ జిల్లా ప్రజలు కేసీఆర్ను ఎంపీగా గెలిపించారని అయినప్పటికీ 2009 లో పాలమూరుకు కేసీఆర్ వలస వచ్చారు. ప్రజలను మోసం చేసిన కల్వకుంట్ల కుటుంబం లక్ష కోట్ల అవినీతి చేసింది. అమెరికాలో ఎన్ని బాత్రూం కడిగిన వేల కోట్లు ఎలా సంపాదించారో సంబంధిత కేటీఆర్ బయట పెట్టాలి. గోదావరి జలాలను అడ్డం పెట్టుకొని రవీందర్ రావు సంతోష్ రావు తారకరామారావు మానేరు ఇసుకను దోచుకున్నది వాస్తవం కాదా, వీటికి సజీవ సాక్ష్యం నేరెళ్ల బాధితులు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాట్లు కీలకపాత్ర పోషించిన లోక్సభ మాజీ స్పీకర్ మీరా కుమారి జగ్జీవన్ రామ్ బిడ్డను ఇక్కడికి తీసుకుని వస్తే పోలీసులతో నిర్బంధించిన మాట వాస్తవం కాదా. మేడ్ మానేరు డ్యాం ముంపులో కొంప పోయిందని కెసిఆర్ కుటుంబ సభ్యులు ఇండ్ల స్థలాలు పొందలేదా. సిరిసిల్ల ప్రజల ఓట్లు కేటీఆర్ కు పచ్చ నోట్లుగా తయారయ్యాయి. వేములవాడ శివయ్య, భద్రాచలం రామయ్యను మోసం చేసినవాడు కేసీఆర్ ఒక్కడు మాత్రమే. వెయ్యి రోజుల ప్రజా పాలనలో 1741 కోట్లు నేత కార్మికుల కోసం ఖర్చు చేయడం జరిగింది. వేములవాడ రాజన్న సిరిసిల్ల జిల్లాకు 1700 కోట్లు నిధులు మంజూరు చేసాం. నూలు డిపో వేములవాడలో ఏర్పాటు చేశాం. వేములవాడ ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకున్నాం. ఎమ్మార్వో కార్యాలయం సబ్ రిజిస్టర్ కార్యాలయం, మహిళా పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నాం. సిరిసిల్లలో మార్పు రాబోతుంది. ప్రజల కలలో ఆనందం కనిపిస్తుంది. రాబోయే శాసనమండలి ఎన్నికలలో ఒక పద్మశాలి బిడ్డను శాసన మండలకి పంపించాలి. రాబోయే ఎన్నికలలో సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన అభ్యర్థికి మంత్రి వర్గంలో స్థానం కల్పిస్తాం.

మానేరు నది మీద కట్టిన చెక్ డాంలు కొట్టుకపోయి కేసీఆర్ ఇంట్లో నోట్ల కట్టలుగా తేలాయి. కాలేశ్వరం ప్యాకేజీ 9 10, 11,12 పూర్తి చేయకుండా పెండింగ్ పెట్టడం వల్ల ఇక్కడ రైతులకు గోదావరి నీళ్లు చేరలేదు.

కెసిఆర్ ముఖ్యమంత్రి అయితే హరీష్ రావు కేటీఆర్ ఎర్రబలి దయాకర్ రావు మంత్రులు అయితే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ , సీతక్క మంత్రులు అయ్యారు. కుటుంబ పాలన కావాలో ప్రజా పాలన కావాలో ప్రజలు ఆలోచించుకోవాలి. గత పాలకులు ఎవరికైనా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించారా? 10 సంవత్సరాలు పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించేందుకు సరిపోలేదా. గత పాలకులు కనీసం పేదలకు రేషన్ కార్డులు ఇవ్వలేదని ఆడపిల్లలకు ఇచ్చే బతుకమ్మ చీరలో కమిషన్ కొట్టేసారని సీఎం ఆరోపించారు. బతుకమ్మ చీరలకు 350 కోట్ రూపాయల బకాయిలు ప్రజా ప్రభుత్వం చెల్లించింది. రేషన్ కార్డులు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు సన్నబియ్యం వంటి పథకాలు గత పాలకులు అమలు చేయలేదు. కోటి ఆరు లక్షల కుటుంబాలకు మూడు కోట్ల 46 లక్షల లబ్ధిదారులకు నేడు సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా సరఫరా చేస్తున్నాం. ఆర్టీసీ బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారు. మహిళల కోసం 12 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఉచిత బస్సు కింద చెల్లించింది. గత పాలకులు ఇచ్చిన బతుకమ్మ చీరలు ఎప్పుడు ఆడపిల్లలు కట్టుకోలేదు. ఈ పండుగకు చిలక చీరలను ప్రభుత్వం పంపిణీ చేస్తుంది. రైతు భరోసా కింద 36000 కోట్లు రుణమాఫీ కింద 20614 కోట్లు రైతులకు చెల్లించాము. 75 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసాం ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీకు జీతాలు చెల్లిస్తున్నాం, రిటైర్డ్ ఉద్యోగులకు బకాయిలు చెల్లించాం. నేటి పాలనలో శ్రీకాంతచారి తల్లి మహిళా కమిషన్ సభ్యురాలు చాకలి ఐలమ్మ కుటుంబ సభ్యులు మహిళా కమిషన్ సభ్యులుగా నియమించాం. ప్రత్యేక సలహాదారులు సుదర్శన్ రెడ్డి, రాజ్యసభ ఎంపీ వేమూరి నరేందర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు మల్లురవి, చామల కిరణ్ రెడ్డి, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, ప్రభుత్వ సలహాదారు వర్కర్ వేణుగోపాల్, ఎమ్మెల్యేలు వేముల వీరేశం బీర్ల ఐలయ్య, మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్, మేడిపల్లి సత్యం కవంపల్లి సత్యనారాయణ, మదన్మోహన్ రావు లక్ష్మీ కాంతరావు డాక్టర్ సంజయ్ శ్రీ గణేష్ నాగరాజు, కుంభం అనిల్ రెడ్డి నవీన్ యాదవ్, సంపత్ కుమార్, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోళ్లకు పకడ్బంది ఏర్పాట్లు చేపట్టడంతో పాటు రైతులకు సలహాలు, సూచనలపై విస్తృత ప్రచారం కల్పించాలి : జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాదు ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 30,** 2026 ఆదిలాబాదు: పత్తి కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పత్తి కొనుగోళ్ల సన్నద్ధత, ఏర్పాట్లు, ఇతర అంశాలు, ప్రణాళికలపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నాణ్యత లేని పత్తి మార్కెట్కు రాకుండా చూడటమే ఏఈఓల తొలి ప్రాథమిక బాధ్యత అని, తేమ శాతం, మాయిశ్చరైజర్ వివరాలపై ప్రతి ఏఈఓ, ఏఏఓ పూర్తి అవగాహన కలిగి ఉండాలని తేల్చిచెప్పారు. మొదటి రోజు నుంచే ఏఈఓలు బ్రాంచ్ మేనేజర్ సీసీఐతో సమన్వయం చేసుకుంటూ, ఏ క్లస్టర్ నుంచి ఎంత నాణ్యమైన, ఎంత నాణ్యత లేని పత్తి వస్తుందనే సమాచారాన్ని క్షుణ్ణంగా సేకరించాలని సూచించారు. పత్తి కొనుగోళ్లు, ఎఫ్ఎక్యూపై పోస్టర్లు, ప్యాంప్లెట్లు తయారు చేసి విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ప్రతి పత్తి కొనుగోలు కేంద్రం వద్ద హెల్ప్ డెస్క్ను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలైన ధర్మబాద్, కిన్వట్ నుండి వచ్చే పత్తి నిల్వలపై ప్రత్యేక నిఘా ఉంచి, జిన్నింగ్ మిల్లుల వద్ద లోకల్ మానిటరింగ్ కమిటీలతో పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. కౌలు రైతుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను గ్రామ స్థాయిలో ఏవో, పంచాయతీ కార్యదర్శులు పక్కాగా నిర్వహించాలని, ప్రతి లావాదేవీలోనూ ఆధార్ అనుసంధానం, ఓటీపీ తప్పనిసరి అని అన్నారు. రైతు రిజిస్ట్రీ ఐడీ ఆధారంగానే స్లాట్ బుకింగ్ ప్రక్రియ జరుగుతుందని, జిల్లాలో రైతుల భూముల వివరాలు, సాగు విస్తీర్ణం ఆధారంగా అర్హతలను నిర్ధారించి స్లాట్లు కేటాయించాలని తెలిపారు. ఒక రైతు ఒక రోజులో గరిష్ఠంగా 100 క్వింటాళ్ల వరకు స్లాట్ బుక్ చేసుకోవచ్చని, మొత్తం అర్హత పరిమితిలో (ఉదాహరణకు 120 క్వింటాళ్లు ఉంటే) మిగిలిన పరిమితిని తదుపరి రోజుల్లో బుక్ చేసుకోవడానికి అవకాశం ఉంటుందని వివరించారు. బహిరంగ మార్కెట్లో ప్రైవేట్ వ్యాపారులు ఇచ్చే ధరల కంటే మద్దతు ధర (మీఫ్రా – క్వింటాల్కు రూ. 8,667) అధికంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతులు తక్కువ ధరకు ప్రైవేట్ వ్యాపారులకు అమ్మి మోసపోకుండా ఏఈఓలు, వ్యవసాయ అధికారులు చైతన్యవంతం చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గతంలో స్లాట్ గడువు 7 రోజులు మాత్రమే ఉండగా, ఈసారి దానిని 14 రోజులకు పెంచడం జరిగిందని, దీనివల్ల రైతులు తమ సౌలభ్యం మేరకు పత్తిని విక్రయించుకోవడానికి తగినంత వెసులుబాటు ఉంటుందని తెలిపారు.

ఇంద్రవెల్లి, ఉట్నూర్, నార్నూర్, తదితర ఏజెన్సీ మండలాల్లో ప్రైవేట్ ట్రేడర్లు మార్కెట్ ధర కంటే తక్కువకు కొనుగోలు చేయకుండా అధికారులు నిరంతరం తనిఖీలు చేపట్టాలని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే షాపులను సీజ్ చేసి లైసెన్సులు రద్దు చేయాలని హెచ్చరించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించని, అనర్హమైన లావాదేవీలకు పాల్పడే వారిపై పోలీస్, రెవెన్యూ, మార్కెటింగ్ శాఖలు సంయుక్తంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా మార్కెటింగ్ అధికారి గజానన్, మార్కెఫెడ్ డిఎం మహేశ్ కుమార్, టెక్నికల్ ఏవో విశ్వామిత్ర, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, సిసిఐ ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములలో కబ్జాలు చేస్తున్న బడా బాబులపై చర్యలు తీసుకోరా: కొప్పాడి సంగీత




**మియాపూర్(ప్రజాబలం ప్రతినిధి నరేష్ )సెప్టెంబర్ 30** మియాపూర్ సర్వేనెంబర్ 100, 101 లలో ఇప్పటివరకు బడా బాబులు కోట్ల రూపాయల విలువైన భూములను కబ్జాలు చేస్తూ హారతి కర్పూరంలా కరిగించుకుంటూ పోతున్న వారిపై చర్యలు తీసుకోవడంలో అధికా రులు విఫలమవుతున్నా రని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ శేర్లింగంపల్లి ఇన్చార్జి కొప్పా టీ సంగీత స్పష్టం చేశారు.కబ్జా జరుగుతున్న భూములపై నిరుపేదలను గుడిసెలు వేసుకొని ఉన్న వారిని తొలగించి నాపై అనేక కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని ఆమె సంబంధిత అధికారుల తీరుపై ఆమె మండిపడ్డారు. నేటి వరకు కూడా ఇక్కడ చలామణి అవుతున్న బడాబాబులు ప్రభుత్వ భూములను కబ్జాలు చేసి వాటిపై వివిధ రకాల వ్యాపారాలను కొనసాగించేందు కు అద్దెలకు సైతం ఇచ్చి ఉన్నార న్నారు. ఈ కోట్ల రూపాయలు కబ్జాలు జరుగుతా ఉంటే అధికారుల దృష్టికి కానీ రెవెన్యూ విభాగపు అధికారులకు గాని కూడా అధికారులకు గాని కనిపించడం లేదా మీ ఆమె వారి తీరుపై విమర్శించారు. ఏది ఏమైనా ఏది మియాపూర్ సర్వే నంబర్ 100,101లో గతంలో జరిగిన నిరుపేదల కబ్జాలను తొలగించి భూమిని కాపాడుతా మన్న అధికారులు కబ్జాలు జరుగుతున్న తీరులను చూడ డం లేదా కళ్ళు మూసుకున్నారా అనే ఆవేదనతో ఆమె మనసు లోని బాధను వెలగగారు. ఇదే తలంపై తాను పెద్ద ఎత్తున నిరుపేదలను తీసుకొని గుడిసెల ను వేయించి ఎంతటి పోరాటా నికైనా సిద్ధంగానే ఉండి నిరుపే దల పక్షాన పోరాడుతాన ని ఆమె ఈ సందర్భంగా పాత్రికే యులతో మాట్లాడారు. మియా పూర్ ప్రాంతంలో ఇప్పటివరకు కొన్ని కోట్ల రూపాయలు విలువ చేసే భూములు హారతి కర్పూరం ల కరిగిపోయాయని ఆమె వివ రించారు.

నిరుపేదలకు న్యాయం బడా బాబులకు న్యాయం న్యాయం అందరికీ ఒకే విధంగా జరగకపోతే ప్రభుత్వంతో ఎంతటి త్యాగానికైనా సిద్ధమై నాతోపాటు 25 సంవత్సరాలకు పైగా అద్దె ఇళ్లలో నివాసముంటు న్న వందలాదిమంది నిరుపేద లకు ప్రభుత్వం తరఫున కనీసం తలదాచుకునేందుకు 70 గజాల స్థలము లేదా ప్రభుత్వం నుండి అందించే డబుల్ బెడ్ రూమ్ అనేక బ్లాక్ లలో ఖాళీ ఉన్నాయని వాటిని నిరుపేదల ను గుర్తించి ఇవ్వవలసిందిగా మరో విధంగా ప్రభుత్వాన్ని విజ్ఞ ప్తి చేసినట్లు మీడియా మిత్రుల తో స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో కొప్పాడి సంగీత నిర్మలమ్మ సత్య శోభ శాంతి మల్లేశ్వరి రమణమ్మ లక్ష్మమ్మ వైష్ణవి సుభ ద్ర బి.రాణి తదితరులు పాల్గొ న్నారు.

## మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ

**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం, సెప్టెంబర్ 30:** గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన కింద శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎం.రాధిక తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో డి డి యు - జి కె వై పథకం ద్వారా యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లిలోని శిక్షణ కేంద్రంలో ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. శిక్షణతో పాటు అర్హత కలిగిన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు.

అందుబాటులో ఉన్న శిక్షణ కోర్సులు:లి

అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్‌లి -- 3 నెలలు; కామర్స్ విద్యార్హత, 18--28 ఏళ్లు

హోటల్ సంబంధిత కోర్సులి -- 3 నెలలు; ఎస్ ఎస్ సి ఉత్తీర్ణత

ఎలక్ట్రిషియన్‌లి -- హోమ్ అప్లయెన్సెస్, మోటార్ వైండింగ్, హౌస్ వైరింగ్ -- 3 నెలలు;

ఎస్ ఎస్ సి ఉత్తీర్ణత

మల్టీ స్కిల్ టెక్నీషియన్‌లి -- సి సి టి వి తదితర సాంకేతిక నైపుణ్యాలు; 3 నెలలు; ఎస్ ఎస్ సి ఉత్తీర్ణత

కంప్యూటర్ హార్డ్‌వేర్ టెక్నీషియన్‌లి -- 3 నెలలు; ఎస్ ఎస్ సి ఉత్తీర్ణత

డ్రైవింగ్ సంబంధిత శిక్షణలి -- 3 నెలలు; 18--28 ఏళ్ల అభ్యర్థులకు

అర్హత: 18 నుంచి 28 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని అధికారులు తెలిపారు.

దరఖాస్తుకు అవసరమైన పత్రాలు:లి విద్యార్హత ధ్రువపత్రాలు, ఆధార్, కుల ధ్రువపత్రం, ఫోటోలు తదితర పత్రాలతో 5 అక్టోబర్ 2026 లోగా సంప్రదించాలని సూచించారు.

సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:లి 9133908000, 9133908111, 9133908222, 9948466111లి

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని అర్హులైన గ్రామీణ యువత ఈ ఉచిత శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి ఎం. రాధిక కోరారు.

## అనారోగ్యంతో టీడీపీ సీనియర్ నాయకుడు తాళ్లూరి పెద్ద అప్పయ్య మృతి

**భౌతిక గాయంకు టీడీపీ జెండా కప్పి నివాళులర్పించిన మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ధూపాటి భద్ర రాజు**

**పార్టీ కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం: ధూపాటి భద్ర రాజు**



:ముద్దునూరు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు తాళ్లూరి పెద్ద అప్పయ్య అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ఆయన భౌతికకాయాన్ని టీడీపీ మండల నాయకులు మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ధూపాటి భద్ర రాజు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. టీడీపీ పార్టీ జెండాను ఆయన భౌతికకాయంపై కప్పి పుష్పాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ధూపాటి భద్ర రాజు మాట్లాడుతూ.. "తాళ్లూరి పెద్ద అప్పయ్య టీడీపీ కోసం ఎంతోకాలంగా అంకితభావంతో పనిచేశారు. అని పార్టీ బలోపేతానికి ఆయన అందించిన సేవలు మరువలేనివని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ కార్యకర్తలకు, నాయకులకు అండగా నిలిచారు అని ఆయన మృతి టీడీపీకి, ముద్దునూరు గ్రామానికి తీరని లోటు అని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు రావూరి రవి ప్రసాద్, తాళ్లూరి రాము, సైధులు, ఇనపనూరి నాగేశ్వరరావు, అంబేద్కర్, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొని తాళ్లూరి పెద్ద అప్పయ్యకు నివాళులర్పించారు.

## పుల్కల్ మండలం పెద్దరెడ్డి పేట గ్రామంలో మహిళ హత్య కేసును చేదించిన పోలీసులు





**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 29 ప్రజాబలం సంగారెడ్డి జిల్లా:** పుల్కల్ మండలం పెద్దారెడ్డిపేట, గ్రామంలో వృద్ధ మహిళను హత్యచేసి బంగారం దొంగతనం చేసిన కేసును చేదించిన పోలీసులు, ప్రెస్ మీట్ లో వివరాలు వెల్లడిస్తున్న జోగిపేట సిఐ, అనిల్ కుమార్, పుల్కల్ మండలం పెద్దారెడ్డి పేట, గ్రామంలో ఒక 70 సంవత్సరాల వృద్ధురాలు హత్య గవించ బడిదని మాకు సమాచారం వచ్చింది, ఆ సమాచారం మేరకు నేను మా ఎస్ఐ పుల్కల్ మా క్రైమ్ టీం సంజీవ్, అరవింద్, మా క్రూస్ టీమ్ తోటి అక్కడికి వెళ్లడం జరిగింది, ఎవరైతే ఈ చనిపోయిన ముసలా విడ కొత్తగాడి పోచమ్మ, ఉన్నదో, ఆమె భర్త చనిపోయిండు ఆమె ఒంటరిగ ఉంటుంది, ఆమె మేనల్లుల్లు అయిన మొగులయ్య, బాలయ్య, సహాయ సహకారంతో జీవనం కొనసాగిస్తుంది ఒక రేకుల షెడ్లో ఈమె ఒంటరిగా ఉంటుంది,ఆమె ఒంటి మీద బంగారు నగలు కాళ్ళ కడియాలు ఉన్నాయన్న సంగతి గ్రామంలో అందరికీ తెలుసు, ఈమె ఒంటరి మహిళ ఓల్డ్ ఏజ్ ఒంటరిగా ఉంటుంది, ఆమె ముసలి వయసులో ఉంటది 70/75, సం వయసులో ఉంటది, ఆమె మీద బంగారు వెండి వస్తువులు ఉన్నాయన్న సంగతి గ్రామంలో అందరికీ తెలుసు, మాకు అందిన సమాచారం మేరకు మా క్లూస్ టీంతో మేము అక్కడికి వెళ్లి చూడగా అక్కడ పక్కన పగిలిపోయిన గాజులు కనిపించాయి, వాటిని మేము కలెక్ట్ చేయడం జరిగింది, అయితే అవి రెడ్ కలర్ లో ఉన్నాయి, ఎవరైతే చనిపోయి ఉన్నారో చనిపోయిన పోచమ్మ యొక్క గాజులు గ్రీన్ కలర్ లో ఉన్నాయి, అయితే దీన్ని బట్టి మాకు అర్థమైంది ఏమిటంటే, ఎవరు ఆధర్ పర్సన్ మహిళా వచ్చి ఈ హత్య చేసి బంగారు వెండి నగలు దోచుకుని పోయిందని, మాకు అనుమానం వచ్చింది, అయితే దీని మీద మేము ఇన్వెస్టిగేషన్ చేశాము, ఇన్వెస్టిగేషన్లో భాగంగా విలేజ్ లో ఉన్న కొంత సమాచారం మేరకు అక్కడ విలేజ్ లో ఉన్న సిసి ఫుటేజ్ యొక్క సిసి ఫుటేజ్ ప్రకారంగా మేము ఒక మహిళను ఐడెంటిఫై చేశము ఐడెంటిఫై చేసి ఆమె గురించి విలేజ్లో సెర్చ్ చేస్తే నిన్న గాని మాకు దొరకలేదు, ఈరోజు మాకు నమ్మదగిన సమాచారం మేరకు ఆమె ఇంటి దగ్గర ఉన్నదని తెలిసి, నేను మా ఎస్ఐ మాటీం అక్కడికి వెళ్లి ఆమె అదుపులోకి తీసుకోవడం జరిగింది, అదుపులోకి తీసుకున్న తర్వాత మేము అడిగినం, నువ్వు ఏం చేసినావ్ అమ్మ ఏంది అని అడిగితే, ఆమె వాలంటరీగా ఏదైతే చేసిందో ఆమె ఒప్పుకున్నది, ఈ విధంగా ఫలానా రోజు అర్ధరాత్రి రెండు గంటల తరువాత సమయంలో ఆమె ఇంటికి నడుచుకుంటూ వెళ్లి పిలిచింది, ముసలమే డోర్ పెట్టి పడుకున్నది, వీళ్ళిద్దరికీ ఇంతకు ముందే మంచి పరిచయం ఉంది ఒకటే గ్రాము కాబట్టి కల్లుదుకాణం కాడ అక్కడక్కడ పరిచయాలు ఉన్నాయి, ఆ ముసలావిడ కులం మాదిగ, ఈమె కులం వచ్చి ముదిరాజ్, ఆ వృద్ధురాలు ఫస్ట్ డోర్ తీయలేదు, ఎవరమ్మా నువ్వు ఇంత అర్ధరాత్రి ఎందుకొచ్చావ్ అని అంటే,లేదు లేదు నీతో కొంచెం మాట్లాడాలి అంటే ముసలవిడ తెలిసిన వ్యక్తి కదా అని డోర్ తీసింది, తీసిన వెంటనే లోపలికి వెళ్లి ఆమె ఒంటి మీద నగలు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తే, వృద్ధురాలు, సహకరించ పోవడంతో ఆమె చీర కొంగు తీసుకొని, మెడ చుట్టూ బిగించి చంపేసింది, ఆమె ఒంటి మీద ఉన్న బంగారు నగలు వెండి పట్ట గొలుసులు తీసుకొని పోయి ఇంట్లో పెట్టింది, మేము వెళ్లి అడిగినప్పుడు ఎక్కడ పెట్టినవ్ వస్తువు అని అంటే కొంచెం కన్ఫ్యూజ్ చేసి ఇంట్లోనే పెట్టిన అని చెప్పింది మేము వాటిని సీజ్ చేసుకొని వచ్చి, ఆమెను అరెస్ట్ చేసి తీసుకొని వచ్చామని ఇప్పుడు ఆమెను కోర్టులో ప్రొడ్యూస్ చేస్తామని, ఆమె పేరు వచ్చి పట్నం నరసమ్మ, భర్త యాదయ్య, మరి ఆమె ఈ విధంగా ఎందుకు చేయాల్సి వచ్చింది అంటే, ఆమెకు కొంత ఆర్థికంగా లేదు, భర్తకు, లివర్ కారాబాయి హాస్పిటల్కు బాగా తిప్పడంవల్ల ఆర్థికంగా లేకపోవడం వల్ల, ఖర్చులు ఎక్కువై, ఈ ముసలావిడ దగ్గర ఉన్న బంగారు నగలు తొలగించి అమ్ముకొని తన భర్తకు బాగు చేయించుకోవాలని ఉద్దేశంతోటి క్రిమినల్ బ్రెయిన్ తోటి ఈ పని చేసిందని ఇంకా వాటిని అమ్మలేదని, వాటిని ఆమెను కోర్టులో ప్రొడ్యూస్ చేస్తామని సీఐ తెలిపారు.....

# లోకల్ బాడీ ఎన్నికలు యధాతధం

విజయవాడ, సెప్టెంబర్ 30 స్థానిక ఎన్నికలపై ఎన్నికల సంఘం ఒక క్లారిటీ ఇచ్చింది. ఎన్నికలు ఇంకో రెండు నెలలు ఆలస్యం అవుతాయనే వార్తలను ఖండించింది. పుకార్లను నమ్మొద్దని ప్రజలను కోరింది. స్థానిక ఎన్నికలకు సంబంధించి ఏ సమాచారమైన మీడియా సమావేశం ద్వారా వెల్లడిస్తామని పేర్కొంది. సోషల్ మీడియాలో వస్తున్న సమాచారాన్ని నమ్మే ముందు.. సంబంధిత అధికారిక వెబ్‌సైట్‌లో ఉన్న వివరాలతో ధ్రువీకరించుకోవాలని సూచించింది. అలాగే స్థానిక ఎన్నికలపై పుకార్లు సృష్టించినా, ఫార్వార్డ్ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.ఏపీ స్థానిక ఎన్నికలపై ఎన్నికల సంఘం కీలక ప్రకటన చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ మరో రెండు నెలలు ఆలస్యం అవుతుందనే వార్తలను ఖండించింది. ఈ పుకార్లలో ఎలాంటి వాస్తవం లేదని రాష్ట్ర ఎన్నికల సంఘం ఒక అధికారిక ప్రకటనలో స్పష్టం చేసింది. ఎన్నికల ఆలస్యంపై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని కొట్టిపారేసింది. ఇందులో ఏ మాత్రం నిజం లేదని తేల్చి చెప్పింది. ఈ ఫేక్ వార్తలను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దని తెలిపింది. ఓటర్ల జాబితాలు, రిజర్వేషన్ల కోర్టు కేసులపై క్లారిటీ వచ్చాకే ప్రక్రియ ప్రారంభమవుతుందనే ప్రచారంలో నిజం లేదని ఏపీ ఎస్ఈసీ వెల్లడించింది. స్థానిక ఎన్నికలపై కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని, ఇలాంటి కల్పిత సమాచారాన్ని ఇతరులకు పంపించ వద్దని ఎన్నికల సంఘం కోరింది.ఏపీ స్థానిక ఎన్నికల సమాచారాన్ని మీడియా సమావేశాల ద్వారా వెల్లడిస్తామని ఎన్నికల సంఘం స్పష్టంగా చెప్పింది. ఎన్నికల కమిషన్ పేరుతో కల్పిత, తప్పుదారి పట్టించే లేదా అనధికారిక సమాచారాన్ని పుట్టించినా, ఫార్వార్డ్ చేసినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని కూడా హెచ్చరించింది. సోషల్ మీడియా, వాట్సాప్‌ల ద్వారా వచ్చే మెసెజ్‌లను నమ్మే ముందు ఎస్ఈసీ అధికారిక వెబ్‌సైట్, అధికారిక ప్రకటనల ద్వారా సమాచారాన్ని ధ్రువీకరించుకోవాలని సూచించింది.ఏపీలో మండల ప్రజా పరిషత్‌లు, జిల్లా ప్రజా పరిషత్‌ల ఐదేళ్ల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రాష్ట్రంలో 123 పట్టణ స్థానిక సంస్థలకు మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించినట్టు తెలుస్తుంది. అయితే ఎన్నికల తేదీ, పూర్తి షెడ్యూల్ ఇంకా అధికారికంగా వెలువడ లేదు. కానీ ఇప్పటికే పట్టణాలు, పల్లెల్లో ఈ ఎన్నికల హడావిడి కనిపిస్తుంది. రాజకీయ పార్టీలు కూడా స్థానిక ఎన్నికల కోసం సన్నాహాలు చేసుకుంటున్నాయి. కాగా గత 2021 మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ గెలుపొందింది. కార్పొరేషన్ వార్డుల లెక్కలోనూ ఆ పార్టీ ఆధిపత్యం సాధించింది.

మరి 2026 స్థానిక ఎన్నికల్లో ఎవరిదీ పై చేయిగా ఉండబోతుందనే అంశం ఆసక్తికరంగా మారింది.

# ఓవర్‌డ్రాఫ్ట్ సంక్షోభం నుంచి స్వయం సమృద్ధి దిశగా ఏపీ !

విజయవాడ,సెప్టెంబర్ 30 ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ గత రెండేళ్లలో విప్లవాత్మకమైన మార్పును సాధించింది. నిత్యం ఓవర్‌డ్రాఫ్ట్‌పై ఆధారపడే దయనీయ పరిస్థితి నుంచి సొంత కాళ్లపై నిలబడే స్వయం సమృద్ధి స్థాయికి రాష్ట్ర ఆర్థిక శాఖ చేరుకుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అమలు చేస్తున్న కఠినమైన ఆర్థిక క్రమశిక్షణ, నిధుల వినియోగంలో పాటిస్తున్న విచక్షణ రాష్ట్ర ఆర్థిక మూలాలను పటిష్టం చేశాయి. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి నెలా ఖజానా నిర్వహణకు, ఉద్యోగుల జీతభత్యాల కోసం ఓవర్‌డ్రాఫ్ట్ తీసుకోవడం సర్వసాధారణంగా మారగా.. ప్రస్తుతం ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయిందనడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారిక నివేదికలే అద్దం పడుతున్నాయి.ఆర్బీఐ విడుదల చేసిన ఫైనాన్షియల్ అకామడేషన్ అవైల్డ్ బై స్టేట్ గవర్నమెంట్స్ గణాంకాల ప్రకారం.. 2026 ప్రారంభ నెలల్లో ఏపీ ఆర్థిక క్రమశిక్షణ ఎంత వేగంగా పుంజుకుందో స్పష్టంగా తెలుస్తోంది. 2026 ఏప్రిల్ నెలలో రాష్ట్రం ఓవర్‌డ్రాఫ్ట్ సదుపాయాన్ని కేవలం ఒక్క రోజు మాత్రమే వినియోగించుకోగా , ఆ తర్వాతి నెల అయిన మే-2026 నాటికి ఓవర్‌డ్రాఫ్ట్ రోజుల సంఖ్య జీరోకు పడిపోయింది. అంటే మే నెలలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఓడీ తీసుకోకుండా తన అవసరాలను స్వయంగా తీర్చుకోగలిగింది. దేశంలో పలు ఇతర రాష్ట్రాలు ఇప్పటికీ భారీగా ఓడీ, వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులపై ఆధారపడుతుండగా.. ఆంధ్రప్రదేశ్ మాత్రం నెల రోజుల్లోనే ఓడీ రహిత రాష్ట్రంగా నిలవడం విశేషం.కేవలం ఓవర్‌డ్రాఫ్ట్ మాత్రమే కాకుండా, తాత్కాలిక నగదు కొరతను అధిగమించేందుకు తీసుకునే వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సెస్ వినియోగం కూడా గణనీయంగా తగ్గిపోయింది. 2026 ఏప్రిల్ నెలలో 8 రోజుల పాటు సగటున రూ.1,996 కోట్ల చొప్పున డబ్ల్యూఎంఏ తీసుకోగా.. మే నెల నాటికి అది సగానికి సగం తగ్గి కేవలం 4 రోజులకు, సగటున రూ.466.25 కోట్లకు పరిమితమైంది. అలాగే ప్రభుత్వం తన వద్ద ఉన్న సెక్యూరిటీలను హామీగా ఉంచి తీసుకునే స్పెషల్ డ్రాయింగ్ ఫెసిలిటీ కూడా ఏప్రిల్‌లో 25 రోజుల పాటు సగటున రూ. ?7,181 కోట్లు ఉండగా, మే నాటికి 21 రోజులకు, సగటు మొత్తం రూ.6,225.92 కోట్లకు తగ్గింది. ఆర్బీఐ సదుపాయాలపై ప్రభుత్వం క్రమంగా ఆధారాన్ని తగ్గించుకుంటూ వస్తోందనడానికి ఈ సంఖ్యలే నిదర్శనం.గత ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా చేసిన అప్పులు, అడ్డగోలు నిధుల మళ్లింపులతో రాష్ట్ర ఖజానా దివాళా అంచున నిలిచిన సంగతి తెలిసిందే. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఆదాయ వనరులను సమర్థవంతంగా సమీకరించుకుంటూ, అనవసర ఖర్చులకు కళ్లెం వేస్తూ ఆర్థిక నిర్వహణను పకడ్బందీగా చేపట్టింది. సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూనే, అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తూ ఖజానాను స్వయం సమృద్ధి దిశగా నడిపించడంలో ఆర్థిక శాఖ విజయం సాధించింది. ఓవర్‌డ్రాఫ్ట్ అనే పదం వినపడకుండా సొంత రాబడులతో రాష్ట్ర రథాన్ని ముందుకు తీసుకెళ్తున్న ప్రస్తుత ఆర్థిక నిర్వహణే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ప్రగతికి అసలైన వెన్నెముకగా నిలుస్తోంది.

# నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు.



వారి ప్రజ్ఞాపాట వాలను గుర్తించి వారికి సముచిత ప్రోత్సాహాన్ని అందిస్తే వారిలో విజ్ఞానదీపికలువెలుగొంది వారి జీవితాలు ప్రకాశ వంతమవ్వడమేగాక దేశ భవిష్యత్తుకు పునాది వేసిన వాళ్లమవుతామని" చిల్డ్రన్స్ వరల్డ్ " ప్రతి మూడు నెలలకు ఒక సంచికను తీసికొస్తుంది. ఇందులో ఎక్కువభాగం రచనలు బాలలు రచంచినవే. వాటితోబాటు పెద్దల రచనలు కూడా చేర్చి ప్రచురించిప్రోత్సాహాన్ని అందిస్తుంది.

ఈ నెల సంచికను సర్వాంగసుందరంగా ముద్రించి ఆ సంచికను శ్రీ సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వావిద్యాలయం వైస్ ఛాన్సెలర్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు గారి చేతులమీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతికపరిజ్ఞానం పెరిగిపోతున్న సమయంలో ఇటువంటి బాలల పత్రికను చిల్డ్రన్స్ వరల్డ్ సంస్థ ఎటువంటి ప్రతిఫలాపేక్ష లేకుండ తీసుకరావడం ఎంతో ముదావహమని,ఇటువంటి కృషి చేస్తున్న సంచిక మేనేజింగ్ ఎడిటర్ మక్కపాటి చంద్రశేఖర్ రావు, చీఫ్ ఎడిటర్ పి యన్. భానుప్రకాశ్ కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆచార్య వెలుదండ నిత్యానంద రావు గారితోబాటు చిల్డ్రన్స్ వరల్డ్ చీఫ్ ఎడిటర్ పి యన్ భాను ప్రకాష్ తో బాటు నిజాంపేటలోని రాజధాని రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి దీపిక, తెలుగు ఉపాధ్యాయురాలు శ్రీమతి కవిత, స్కూల్ కో ఆర్డినేటర్ శ్రీమతి కామేశ్వరి

లాల్ గడి మలక్ పేట్ హిందీ పండిట్ శ్రీమతి పాముల మాధవి,ఇన్ వెస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ కిషోర్, షాజహాన్, జర్నలిస్ట్ కిరణ్ పాల్గొన్నారు.

# విశాఖలో మల్లారెడ్డి వర్శిటీ

విశాఖపట్టణం, సెప్టెంబర్ 30 తెలంగాణలో బలమైన ఇంజనీరింగ్, మెడికల్ , ప్రైవేట్ విశ్వవిద్యాలయ వ్యవస్థను నిర్మించిన బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి చామకూర మల్లా రెడ్డి.. ఇప్పుడు తన దృష్టిని ఆంధ్రప్రదేశ్ వైపు సారిస్తున్నారు. తెలంగాణలో మల్లా రెడ్డి యూనివర్సిటీ'తో పాటు డీమ్డ్ విశ్వవిద్యాలయ హోదాతో విద్యా రంగాన్ని ఏలిన మల్లా రెడ్డి గ్రూప్, ఆంధ్రప్రదేశ్‌లో తన విద్యా వ్యాపారాన్ని అత్యంత వేగంగా విస్తరిస్తోంది. ఏపీలోని ప్రధాన నగరాలు, ఉమ్మడి జిల్లాలను లక్ష్యంగా చేసుకుని రీజినల్ క్యాంపస్‌లు, శాటిలైట్ క్యాంపస్‌లు , ఆఫ్-క్యాంపస్ సెంటర్ల ఏర్పాటుకు మల్లా రెడ్డి విద్యా సంస్థల యాజమాన్యం ప్రణాళికలను వేగవంతం చేసింది.

ఈ విస్తరణ ప్రణాళికలో భాగంగా ఏపీ ఐటీ, ఆర్థిక రాజధాని విశాఖపట్నంలో మల్లా రెడ్డి డీమ్డ్ యూనివర్సిటీ ఆఫ్-క్యాంపస్ పేరుతో భారీ ఆఫ్-క్యాంపస్ సెంటర్‌ను ఇప్పటికే ప్రారంభించారు. యూజీసీ అనుమతులతో ఏర్పాటు చేసిన ఈ క్యాంపస్‌లో ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, హెల్త్‌కేర్ విభాగాల్లో అత్యాధునిక కోర్సులను ఆఫర్ చేస్తున్నారు. విశాఖతో పాటు రాజధాని అమరావతి పరిధిలోని విజయవాడ, గుంటూరు బెల్ట్‌తో పాటు రాయలసీమ కేంద్రమైన తిరుపతి, కర్నూలు జిల్లాల్లోనూ కొత్త క్యాంపస్‌ల నిర్మాణానికి భూముల సేకరణ, అనుమతుల ప్రక్రియను వేగంగా పూర్తి చేస్తున్నట్లు సమాచారం.

తిరుపతిలో ఓ కాలేజీని కొని ఇప్పటికే ఆఫ్ క్యాంపస్ ను ప్రారంభించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యాసంస్థల స్థాపనకు ఇస్తున్న ప్రోత్సాహకాలు మల్లా రెడ్డి గ్రూప్‌కు కలిసివస్తున్నాయి. తెలంగాణకు చెందిన వేలాది మంది ఏపీ విద్యార్థులు ప్రతిఏటా మల్లా రెడ్డి విద్యాసంస్థల్లో చేరుతున్నందున నేరుగా ఏపీలోని స్థానిక ప్రాంతాల్లోనే నాణ్యమైన మౌలిక వసతులతో క్యాంపస్‌లను అందుబాటులోకి తెస్తే డిమాండ్ మరింత పెరుగుతుందని యాజమాన్యం అంచనా వేస్తోంది. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా ఏఐ , డేటా సైన్స్, పారామెడికల్ . లైఫ్ సైన్సెస్ కోర్సులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఏపీ విద్యార్థులను ఆకట్టుకునే వ్యూహంతో అడుగులు వేస్తున్నారు.మల్లా రెడ్డి విద్యా సంస్థల ఈ అగ్రెసివ్ నెట్‌వర్క్ విస్తరణతో ఆంధ్రప్రదేశ్‌లోని సంప్రదాయ ప్రైవేట్ కాలేజీలు , కార్పొరేట్ విద్యా సంస్థలకు గట్టి పోటీ ఎదురుకాబోతోంది. పొలిటికల్ ఇమేజ్, బ్రాండ్ మార్కెటింగ్, తక్కువ రుసుములతో కూడిన హామీలు, ప్లేస్‌మెంట్స్ నెట్‌వర్క్‌ను చూపించి ఏపీ ఉన్నత విద్యా మార్కెట్‌లో తమ ఆధిపత్యాన్ని నిలుపుకోవాలని మల్లా రెడ్డి గ్రూప్ చూస్తోంది.

రాబోయే రెండు మూడేళ్లలో ఏపీలోని ప్రధాన జిల్లాలన్నింటికీ తమ విద్యా నెట్‌వర్క్‌ను విస్తరించి, రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ తిరుగులేని విద్యా సామ్రాజ్యంగా ఎదగడమే లక్ష్యంగా మల్లా రెడ్డి తన ప్లాన్‌ను అమలు చేస్తున్నారు

# రైతుల ఆత్మ హత్యలకు ప్రభుత్వం బాధ్యత వహించాలి

## చనిపోయిన రైతు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి యునైటెడ్ జనతా దళ్ పార్టీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన : కార్య దర్శి కరణం తిరుపతి నాయుడు డిమాండ్

గుంటూరు సెప్టెంబర్30: అప్పుల బాధ భరించలేక రాష్ట్రం లో రైతుల ఆత్మ హత్యలు కొనసాగుతుండటం పట్ల యునైటెడ్ జనతా దళ్ పార్టీ (జే డి యు)ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ??ప్రధాన



కార్య దర్శి కరణం తిరుపతి నాయుడు ఆందోళన వ్యక్తం చేశారు.తాజాగా

కర్నూలు జిల్లాలో రైతు.. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఇద్దరు కౌలురైతుల బలవన్మరణం పాల్పడ్డారని తెలిపారు.

అప్రకృతి సహకరించకపోవడం... ప్రభుత్వం సాయం చేయ కపోవడం వల్ల వరుస నష్టాలతో అప్పుల ఊబిలో కూరుకుపోయిన ముగ్గురు కర్షకులు ఆత్మహత్య చేసు కున్నారని తెలిపారు.సరైన టైం కు విత్తనాలు అందకపోవటం,ఎరువును దొరకక పోవడం,బ్యాంక్స్ రుణాలు ఇవ్వక పోవడం ప్రైవేటు వ్యాపారులవద్ద వడ్డీలకు తెచ్చి పంటలు పండక రుణాలు కట్టలేక ఆర్థిక భారం తో కుటుంబాలను పోషించుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు.ముఖ్యంగా కౌలు రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారుతుందని తిరుపతినాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు లేక పంటలు ఎండిపోవడంతోపెట్టిన పెట్టుబడి రాకపోవడం బ్యాంకులు రుణాలు ఇవ్వక పోవడం ప్రైవేట్ వ్యక్తుల వద్ద అప్పులు తేవడం వరుసగా వ్యవ సాయంలో నష్టాలు రావడం తో వారికి ఆత్మ హత్యలు శరన్యంగా మారాయని అన్నారు.అంతే కాకుండా రాష్ట్రం లో వ్యవసాయ శాఖ పనితీరు కూడా బాగా లేదన్నారు.వ్యవసాయ శాఖ ఆదికారులు పంటపొలాలు వెళ్లి పంటలను పరిశీలించకపోవడం రైతులకు తగు సూచనలు ఇవ్వకపోవడం కూడా ఒక కారణంగా తిరుపతి నాయుడు పేర్కొన్నారు.ఇటీవల కాలం రాష్ట్రం లో 68 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని పేర్కొన్నారు.

వీటన్నిటికీ ప్రభుత్వం భాద్యతవహించాలని చనిపోయిన రైతు కుటుంబాలను ఆదుకోవాలని తిరుపతి నాయుడు డిమాండ్ చేశారు.

# సిరిసిల్లలో రేవంత్ రెడ్డి సభ..

## జిల్లావ్యాప్తంగా బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టు



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 30: రాజన్న సిరిసిల్ల జిల్లాలో అక్రమ అరెస్టు మొదలయ్యాయి. జిల్లాలో బుధవారం సిరిసిల్లలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన, బహిరంగ సభ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పోలీసులు ముందస్తు అరెస్టులు చేస్తున్నారు. సిరిసిల్ల, వేములవాడ పట్టణాలతో పాటు అన్ని మండలాలు, గ్రామాల్లోని ముఖ్యంగా బీఆర్ఎస్ నేతలు, సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ యూత్ , మాజీ సర్పంచ్‌లను సైతం తెల్లవారుజామునే అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్లకు తరలిస్తున్నారు. తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ లో బీఆర్ఎస్ నేతలు, సర్పంచులు వినూత్న నిరసన తెలిపారు. పోలీస్ స్టేషన్లోనే పండ్లు తోముకుంటూ సీఎం రేవంత్ రెడ్డి తీరుకు, అక్రమ అరెస్టు నిరసన గా ఆందోళన చేశారు. 6 గ్యారంటీలు, 420 హామీలు నెరవేర్చకుండా, ప్రజలను మోసం చేస్తూ సిరిసిల్లలో కేటీఆర్ పై కక్షతో సభ పెట్టారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి హోదాలో వస్తున్న రేవంత్ రెడ్డి,ఇచ్చిన హామీలు సిరిసిల్ల సభలో అమలు చేస్తున్నట్టు ప్రకటించాలని డిమాండ్ చేశారు. సిరిసిల్ల జిల్లాలోని సమస్యలను, సిరిసిల్ల అభివృద్ధికి మూడేళ్లలో ఏం చేశారని ప్రశ్నించారు. 8000 ఎకరాలు కబ్జాకు గురయ్యాయని, 2400 ఎకరాల భూమిని రికవరీ చేశామని అసెంబ్లీలో చెప్పిన రేవంత్ రెడ్డి సిరిసిల్ల సభలో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిరిసిల్లలో కేటీఆర్ చేసిన అభివృద్ధిని చూసి బుద్ధి తెచ్చుకొని కనీసం మీ కొడంగల్ లోనైనా అభివృద్ధి చేసుకోవాలని హితువు పలికారు.

## హృదయ ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం

ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్డియాలజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా (ఊాఎ) తెలంగాణ చాప్టర్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ డా. ప్రియాంక అలా, హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉణఊాఎ అధ్యక్షుడు డా. వి. ముఖేష్ రావు మాట్లాడుతూ.. "ఆనీని'బి ఓతిబబ జీ ఃవజీబి" థీమ్‌తో గుండె జబ్బుల లక్షణాలు, ప్రమాద కారకాలను ముందుగానే గుర్తించడంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, వ్యాయామం, సమతుల ఆహారం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని వైద్య నిపుణులు సూచించారు.

# అన్నాబత్తునికి బిగిస్తున్న ఉచ్చు

గుంటూరు, సెప్టెంబర్ 30 మాయ.. మంత్రం.. తంత్రం.. ఈ మూడు పదాలను ఆయన పాటించారు. బ్రహ్మాండంగా కోట్లు కొట్టేశారు. లేనిది ఉన్నట్టుగా భ్రమ కల్పించారు. మొత్తానికి మాయ చేసారు. కాకపోతే రోజులన్నీ ఒకే విధంగా ఉండవు కదా. అధికారంలో ఉన్నారు కాబట్టి అప్పట్లో ఎలా చేసినా చెల్లుబాటయింది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అలాంటి అవకాశం కూడా లేదు. మొత్తంగా చూస్తే చేసిన మోసం.. సాగించిన వ్యవహారం అన్ని కళ్ళ ముందు కనిపిస్తున్నాయి.వైసీపీ మాజీ ఎమ్మెల్యే అన్నా బత్తుని శివకుమార్ కు సంబంధించిన వ్యవహారంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ఆయన మెడకు ఉచ్చు గట్టిగానే బిగిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే భూమికి సంబంధించిన వ్యవహారంలో పత్రాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా ఆయన రుణం తీసుకున్నట్టుగా చెబుతున్న ఏపీజే ఇంపెక్స్ అనే కంపెనీకి సంబంధించిన వ్యవహారాల విషయంలో కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నట్టు సమాచారం.విజయవాడ నగరంలో ఐకెఎఫ్ అనే ఫైనాన్స్ సంస్థ ఫిర్యాదు ఇచ్చిన నేపథ్యంలో తెనాలి ఒకటో పట్టణ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ నేపథ్యంలో కంపెనీకి సంబంధించిన చిరునామాలను పరిశీలించగా అక్కడ కంపెనీ కార్యాలయం బోర్డు.. ఇతర కార్యకలాపాలకు సంబంధించిన ఆనవాళ్లు కనిపించలేదని విషయాన్ని పోలీసులు గుర్తించిన సమాచారం. పోలీసుల దర్యాప్తులో భాగంగా ఏపీజే ఇంపెక్స్ పేరుతో సుమారు మూడు కోట్ల రుణాన్ని శివకుమార్ 2019లో తీసుకున్నారు. రుణం పొందిన తర్వాత బ్యాంకు ఖాతాలలో జరిగిన లావాదేవీలు.. ఇతర అంశాలను అధికారులు పరిశీలిస్తున్నారు. లోన్ తీసుకున్న తర్వాత కంపెనీ పేరుతో శివకుమార్ వ్యాపార కార్యకలాపాలు సాగించలేదా.. కేవలం డబ్బు పొందడానికి మాత్రమే కంపెనీ పేరును ఉపయోగించారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు తెలుస్తోంది.. అయితే ఈ అంశాలకు సంబంధించి తృది నిర్ధారణ ఇంకా రావాల్సి ఉంది. అయితే ఈ కంపెనీ ద్వారా ఎటువంటి కార్యకలాపాలు సాగించారు.. రుణం ఎలా తీసుకున్నారు.. దానికి ఎటువంటి పత్రాలు సమర్పించారు.. అనే విషయాలు దర్యాప్తు పూర్తయిన తర్వాత వెలుగులోకి వచ్చే అవకాశం ఉందిఈ కేసులో కంపెనీ నిర్వహణ.. లోన్ తీసుకోవడానికి సమర్పించిన పత్రాల వంటి వాటి మీద పోలీసులు దృష్టి సారించినట్టు తెలుస్తోంది. గతంలో భూమికి సంబంధించిన సర్వే వివరాలు.. ఎన్ కంబరెన్స్ సర్టిఫికెట్లు.. వంటి పత్రాల మీద అనుమానాలు వ్యక్తమయ్యాయి. అయితే వాటిని ఎవరు జారీ చేశారు.. ఎటువంటి ఆధారాలతో వాటిని ధ్రువీకరించారు.. సంబంధిత అధికారులు వాటి మీద సంతకాలు ఎలా పెట్టారు.. వంటి అంశాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. దర్యాప్తులో భాగంగా తెనాలి పురపాలకం.. కొత్తపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అధికారులు రికార్డులు పరిశీలిస్తున్నారు.ప్రధానంగా ఏపీజే ఇంపెక్స్ కంపెనీ మీదనే ఇక్కడ ప్రశ్నలు వినిపిస్తున్నా. రిజిస్ట్రేషన్ చేసిన సమయంలో పేర్కొన్న కంపెనీ చిరునామా.. కార్యాలయం చేస్తున్న కార్యకాలపాలు.. బ్యాంకు ద్వారా సాగించిన లావాదేవీలు.. ఆడిట్ వ్యవహారాలు.. లోన్ తీసుకున్నప్పుడు సమర్పించిన ఆస్తి పత్రాలు.. ఇలా అన్ని అంశాలను పోలీసులు పరిశీలిస్తున్నారు.. ఒకవేళ పత్రాలలో పొందుపరచిన చిరునామాలలో కంపెనీ గనుక కార్యకలాపాలు సాగించలేదని తీరితే ఈ అంశం అత్యంత కీలకంగా మారుతుంది.కంపెనీ.. రుణం మంజూరు వంటి వాటికి పత్రాలు జారీ చేసిన నేపథ్యంలో వాటికి ప్రభుత్వ ధృవీకరణలు ఉన్నాయా.. ఎటువంటి వాటిని అమలు చేశారు.. వాటి వెనుక ఉన్న రికార్డులు ఏమిటి.. అనే అంశాల మీద పోలీసులు వివరాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది.. ఒకవేళ ఆ పత్రాలు నకిలీవి అయితే.. అప్పుడు ఏం చర్యలు తీసుకోవాలో కూడా పోలీసులు ఆలోచిస్తున్నారు..

# అమెరికాకు నో చెబుతున్న న్యూ ట్రెండ్

హైదరాబాద్, సెప్టెంబర్ 30, ఇంజినీరింగ్ పూర్తయిందంటే అమెరికాలో ఓ.. ఆ తర్వాత అక్కడే ఉద్యోగం. ఇదే లక్ష్యంగా వేలాది మంది విద్యార్థులు భారీ మొత్తంలో డబ్బు ఖర్చు చేసేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి క్రమంగా మారుతోంది. అమెరికా వీసా నిబంధనల్లో మార్పులు, అక్కడి ఉద్యోగ మార్కెట్‌లో అనిశ్చితి, విదేశీ విద్యపై పెరుగుతున్న ఖర్చులు.. ఇవన్నీ విద్యార్థులను మరోసారి ఆలోచించేలా చేస్తున్నాయి.ఇంజినీరింగ్ విద్యార్థుల్లో కొంతకాలంగా కనిపిస్తున్న కొత్త ట్రెండ్ ఇదే. గతంలో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌ను ఒక ఆప్షన్‌గా మాత్రమే చూసిన విద్యార్థులు.. ఇప్పుడు దానినే మొదటి ప్రాధాన్యతగా పరిగణిస్తున్నట్లు తెలుస్తోంది.అమెరికాలో ఓూ కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసి వెళ్లడం కంటే.. స్వదేశంలోనే ఉద్యోగం సంపాదించి రెండుమూడేళ్లు అనుభవం పొందితే ఎలా ఉంటుందనే ఆలోచన పెరుగుతోంది. ముఖ్యంగా కుటుంబంపై భారీ ఆర్థిక భారం పడకుండా ఉండటం, ఉద్యోగ భద్రత ఉండటం విద్యార్థులను క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ వైపు మళ్లిస్తోంది.ఈ మార్పు విద్యార్థుల ఆలోచనల్లోనే కాదు.. ఇంజినీరింగ్ కాలేజీల్లోనూ కనిపిస్తోంది. గతంలో చివరి ఏడాదిలో ప్లేస్‌మెంట్ కోసం సిద్ధమయ్యే విద్యార్థులు.. ఇప్పుడు రెండో సంవత్సరం నుంచే కోడింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ ప్రిపరేషన్‌పై దృష్టి పెడుతున్నారు.క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లకు ముందుగానే రిజిస్టర్ చేసుకుంటున్నారు. విదేశీ విద్యకు వెళ్లే ముందు ఉద్యోగం దొరికితే.. ఆ తర్వాత పరిస్థితులను బట్టి తదుపరి నిర్ణయం తీసుకోవచ్చని భావిస్తున్నారు.విద్యార్థులు క్యాంపస్ ఉద్యోగాల వైపు మొగ్గుచూపుతున్నప్పటికీ.. రిక్రూట్‌మెంట్ మార్కెట్ మాత్రం అంత ఆశాజనకంగా కనిపించడం లేదు. గత మూడేళ్లలో అనేక కాలేజీల్లో క్యాంపస్‌కు వచ్చే కంపెనీల సంఖ్య తగ్గినట్లు విద్యాసంస్థలు చెబుతున్నాయి.ఒకప్పుడు కొన్ని కాలేజీలకు 50 నుంచి 80 వరకు కంపెనీలు వచ్చేవని, ప్రస్తుతం కొన్ని చోట్ల ఆ సంఖ్య 20 నుంచి 30కి పడిపోయిందని చెబుతున్నారు. దీంతో ఉద్యోగం కావాలనే డిమాండ్ పెరుగుతున్న సమయంలో.. ఉద్యోగ అవకాశాల సంఖ్య మాత్రం తగ్గడం విద్యార్థులకు మరో సవాలుగా మారుతోంది.క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో మరో సమస్య కూడా విద్యార్థులను ఆందోళనకు గురిచేస్తోంది. కొన్ని కంపెనీలు విద్యార్థులను ఎంపిక చేసి ఆఫర్ లెటర్లు ఇచ్చినప్పటికీ.. వెంటనే ఉద్యోగంలోకి తీసుకోకుండా నెలల తరబడి జాయినింగ్‌ను వాయిదా వేస్తున్న ఘటనలు కనిపిస్తున్నాయి.దీంతో ఉద్యోగం వచ్చిందనే సంతోషం ఉన్నా.. వాస్తవంగా ఎప్పుడు పని ప్రారంభిస్తామనే అనిశ్చితి విద్యార్థులను వెంటాడుతోంది. కొన్ని ప్రముఖ విద్యాసంస్థల్లోనూ ఇలాంటి ఆలస్యాలపై కంపెనీలకు సంబంధించి చర్యలు తీసుకున్న సందర్భాలు ఉండటం ఈ సమస్య తీవ్రతను తెలియజేస్తోంది.అయితే విద్యార్థులు పూర్తిగా అమెరికా కలను వదులుకున్నారని చెప్పలేం. విదేశాల్లో చదువుకోవాలనే ఆసక్తి ఇంకా ఉంది. కానీ 'ముందు ఉద్యోగం.. తర్వాత విదేశీ ప్రయాణం' అనే వ్యూహం మాత్రం బలపడుతోంది.ఇండియాలో రెండుమూడేళ్లు పనిచేసి అనుభవం సంపాదించిన తర్వాత అమెరికా లేదా ఇతర దేశాలకు వెళ్లాలని కొందరు విద్యార్థులు భావిస్తున్నారు. ప్రారంభంలో జీతం తక్కువగా ఉన్నా.. చేతిలో ఉద్యోగం, అనుభవం ఉండటం వల్ల భవిష్యత్ నిర్ణయాలు తీసుకోవడం సులభమవుతుందని వారు భావిస్తున్నారు.ఒకప్పుడు విదేశీ విద్య అంటే అధిక జీతం, అమెరికా ఉద్యోగం, సెటిల్‌మెంట్ అనే కల కనిపించేది. ఇప్పుడు విద్యార్థులు రిస్క్, ఖర్చు, వీసా, ఉద్యోగ భద్రత వంటి అంశాలను కూడా లెక్కలోకి తీసుకుంటున్నారు.అందుకే అమెరికా వెళ్లడమే కెరీర్ విజయానికి ఏకైక మార్గం కాదనే భావన బలపడుతోంది. స్వదేశంలోనే మొదటి ఉద్యోగం సంపాదించి.. నైపుణ్యాలు పెంచుకుని.. అనుభవంతో తర్వాత విదేశీ అవకాశాలను పరిశీలించడం కొత్త కెరీర్ వ్యూహంగా మారుతున్నట్లు కనిపిస్తోంది.మొత్తంగా చూస్తే.. అమెరికా కలకు పూర్తిగా తెరపడకపోయినా, ఇంజినీరింగ్ విద్యార్థుల ప్రాధాన్యతలు మాత్రం మారుతున్నాయి. విదేశీ విద్య కోసం భారీ రిస్క్ తీసుకోవడం కంటే.. ముందుగా క్యాంపస్ ప్లేస్‌మెంట్ ద్వారా కెరీర్‌కు బలమైన పునాది వేసుకోవడానికే కొత్త తరం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది.

# ఇందిరమ్మ భీమాతో కలిసొచ్చేనా

హైదరాబాద్, సెప్టెంబర్ 30 తెలంగాణలో మరో కీలక హామీ అమలుకు రంగం సిద్ధమవుతోంది. ఎన్నికల సమయంలో పలు కీలక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ.., అధికారంలోకి వచ్చాక వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయట్లేదనే విమర్శలు ఎదర్కొంటోంది. అలాంటి వాటిలో ఇందిరమ్మ బీమా పథకం ఒకటి. ఇప్పుడు ఈ స్కీంను అమలు చేసేందుకు సన్నద్ధమైంది. నవంబర్ 19న ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించేందుకు అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు ఇచ్చింది. వీటిని కచ్చితంగా అమలు చేస్తామని మాటిచ్చింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ (గృహజ్యోతి), రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధిని రూ. 10 లక్షలకు పెంపు వంటి వాటిని ఇప్పటికే అమలు చేస్తోంది.తాజాగా 'ఇందిరమ్మ బీమా' ద్వారా ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల వరకు ఉచిత బీమా కవరేజ్ కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇది గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని అట్టడుగు వర్గాల కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇంటి పెద్దను కోల్పోయి ఆర్థికంగా చితికిపోతున్న కుటుంబాలకు ఈ బీమా పథకం ఒక పెద్ద దిక్కుగా మారుతుందనడంలో సందేహం లేదు. ఇందిరమ్మ బీమా పథకాన్ని నవంబర్‌లో ప్రారంభించడం ద్వారా, రాబోయే గ్రాడ్యుయేట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల మద్దతును మరింత సుస్థిరం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది.పథకాలను అనౌన్స్ చేయడం సులభం. అయితే క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఎటువంటి అవినీతికి తావులేకుండా ఈ బీమా ఫలాలను చేరవేయడం ప్రభుత్వానికి అసలు సిసలు పరీక్ష. గతంలో ఉన్న లోపాలను సరిదిద్దుతూ, పారదర్శకమైన విధానంలో ఈ బీమాను అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. విద్యారంగంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత అల్పాహారం వంటి విప్లవాత్మక మార్పులకు, ఈ బీమా పథకం కూడా తోడైతే ప్రభుత్వానికి తిరుగుండదని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు.

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు ట్రంప్ కొత్త పేరు..

### ఏఐకి బదులు 'సూపర్ ఇంటెలిజెన్స్' పదాన్ని వాడనున్న అమెరికా

### ఈ పదాన్నే అధికారికంగా ఉపయోగించాలని ట్రంప్ ఆదేశాలు

### వైట్‌హౌస్‌లో టెక్ దిగ్గజాలతో సమావేశంలో కీలక ప్రకటన

ఇంటర్నెట్ ఆవిష్కరణ కన్నా ఇది పెద్ద విప్లవమని వ్యాఖ్యఅమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం అధికారికంగా వినియోగించే 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' (ఏఐ) అనే పదం స్థానంలో ఇకపై 'సూపర్ ఇంటెలిజెన్స్' (ఎస్ఐ) అనే పదాన్ని వాడనున్నట్లు ఆయన ప్రకటించారు. వైట్‌హౌస్‌లో ఎలాన్ మస్క్, సుందర్ పిచాయ్, జెన్సన్ హువాంగ్ వంటి టెక్ దిగ్గజాలతో నిర్వహించిన విందు సమావేశంలో ట్రంప్ ఈ విషయాన్ని వెల్లడించారు. 'ఆర్టిఫిషియల్' అనే పదం ఈ సాంకేతికత యొక్క అసలు సామర్థ్యాన్ని తక్కువ చేసి చూపుతోందని ట్రంప్ అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో, ప్రభుత్వ అధికారిక ఉత్తరప్రత్యుత్తరాలు మరియు ప్రకటనల్లో 'సూపర్ ఇంటెలిజెన్స్' అనే పదాన్ని వినియోగించాలని ఆయన ఆదేశించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ సాంకేతికత ప్రపంచంపై, ముఖ్యంగా అమెరికాపై పెను ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు."ఇది ఇంటర్నెట్ ఆవిష్కరణ కంటే గొప్పది. ఇంతటి విప్లవాత్మక సాంకేతికతను మనం గతంలో ఎప్పుడూ చూడలేదు. టెక్నాలజీ రంగంలో అమెరికా అద్భుతమైన పురోగతి సాధిస్తోంది" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. మానవాళి సంక్షేమానికి ఈ టెక్నాలజీని ఉపయోగించాలని ఆశిస్తున్నామని, ఒకవేళ ఇది అదుపుతప్పితే ప్రభుత్వం కచ్చితంగా జోక్యం చేసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. అయితే, సాంకేతికంగా మానవ మేధస్సును అన్ని రంగాల్లో మించిపోయే సామర్థ్యమున్న 'సూపర్ ఇంటెలిజెన్స్' ఇంకా అందుబాటులోకి రాలేదని, ప్రస్తుతం ఉన్నది కేవలం ఏఐ మాత్రమేనని సాంకేతిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# సూర్యాపేట జిల్లాలో బస్సు బోల్తా

సూర్యాపేట-ఖమ్మం హైవేపై మోతె మండలం హుస్సేనాబాద్ వద్ద ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా పడింది. హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్తున్న ఈ బస్సులో 38 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదంలో ఐదుగురు ప్రయాణికులు గాయపడ్డారు. ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# సీపీఎం సీనియర్ నాయకులు కొంపల్లి వీరయ్యకు నివాళులర్పించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్



కురవి మండలం తట్టుపల్లి గ్రామానికి చెందిన సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు కొంపల్లి వీరయ్య ఇటీవల మృతి చెందగా, నేడు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ తట్టుపల్లి గ్రామంలోని వారి నివాసానికి చేరుకున్నారు. వీరయ్యరి పార్థివ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు, వీరయ్య మృతి గ్రామానికి, పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సాధుల శ్రీనివాస్, ఐలి నరహరి గౌడ్, మన్యు ప్యాట్నీ,బొడ శ్రీను నాయక్, గుగులోత్ నెహ్రూ నాయక్, గునిగంటి రాజన్న, సర్పంచ్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, రాజు, సాధుల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పోతుగంటి వెంకన్న, మాజీ సర్పంచ్ పోరెడ్డి రాంరెడ్డి, సైదులు, అంతటి సురేష్ తదితరులు పాల్గొన్నారు

# రకుల్ చుట్టూ రాజకీయాలు



ముంబై సెప్టెంబర్ 30, సినీనటి రకుల్ ప్రీత్ సింగ్ ఇంట్లో ఐటి అధికారులు సోదాలు మొదలుపెట్టారు. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో మొత్తం 12 ప్రాంతాల్లో అధికారులు ఏకకాలంలో సోదాలు చేశారు. మధ్యాహ్నం దాటిన తర్వాత ఐటీ అధికారులు ఒక్కసారిగా బృందాలుగా విడిపోయి 12 ప్రాంతాలలో తనిఖీలు చేయడం మొదలుపెట్టారు.సినిమా ఫైనాన్సింగ్ పేరుతో నిధులను మళ్లించారని తెలుస్తోంది. ఇలా నిధులు మళ్లింపు విషయంలో కొన్ని కీలక విషయాలను దాచిపెట్టడం ఐటి అధికారులకు అనుమానం కలిగించింది. దీంతో కొద్దిరోజులుగా వారు లోతుగా ఈ వ్యవహారాన్ని తవ్వుతున్నారు. దీంట్లో అనుమానాస్పద లావాదేవీలు కనిపించిన నేపథ్యంలో అధికారులు రంగంలోకి దిగారు. రకుల్ మామ వషూ భగ్నాని కార్యాలయంలో కూడా అధికారులు దాడులు చేస్తున్నారు. రకుల్ ఇంట్లో కూడా అధికారులు సోదాలు చేసినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో కీలకమైన పత్రాలు.. రికార్డులను అధికారులు పరిశీలించినట్లు సమాచారం.రకుల్ కు తెలుగు చిత్ర పరిశ్రమలో అంతగా అవకాశాలు రావడం లేదు. దీంతో ఆమె బాలీవుడ్లో సినిమాలు చేస్తోంది. ఆమె నటించిన సినిమాలు కూడా అంతగా ఆడటం లేదు. అయినప్పటికీ ఆమెకు వరుసగా అవకాశాలు వస్తూనే ఉన్నాయి. పైగా రియాల్టీ షోలలో.. టాక్ షోలలో ఆమె పాల్గొంటునే ఉంది. పైగా అప్పట్లో రకుల్ సోదరుడు మాదకద్రవ్యాలు విక్రయిస్తున్నాడని ఆరోపణలొచ్చాయి. అతడిని పోలీసులు అరెస్ట్ కూడా చేశారు. ఆ తర్వాత ఏం జరిగిందో తెలియదు. అయితే ప్రస్తుతం రకుల్ ఇంట్లో ఐటీ అధికారులు సోదాలు చేశారని వార్తలు వస్తున్న నేపథ్యంలో టాలీవుడ్.. బాలీవుడ్..లో సరికొత్త చర్చ మొదలైంది.రకుల్ వెంకటాద్రి ఎక్స్ప్రెస్ సినిమా ద్వారా ఒక్కసారిగా గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత వరుసగా ఆమె నటించిన సినిమాలు విజయవంతం అయ్యాయి. దీంతో టాలీవుడ్లో మోస్ట్ డిమాండ్ ఉన్న హీరోయిన్గా ఆమె పేరు తెచ్చుకుంది. ఆ తర్వాత చేసిన సినిమాలు వరుసగా ఫ్లాఫ్ కావడంతో ఆమెకు అవకాశాలు రావడం తగ్గిపోయింది. ఇదే అనే పద్యంలో ఆమె కొన్ని వ్యాపారాలు కూడా మొదలుపెట్టింది. ఆ తర్వాత క్రమంగా బాలీవుడ్ కు ఆమె షిఫ్ట్ అయిపోయింది. అక్కడ కొన్ని సినిమాలలో నటించింది. బలమైన పిఆర్ ద్వారా కొన్ని సినిమాల్లో అవకాశాలు పొందింది. అయితే ఆమె నటించిన సినిమాలు అంతగా ఆకట్టుకోలేదు. కెరియర్ డోలాయమానంలో ఉన్న క్రమంలో ఆమె పై ఈ స్థాయిలో విమర్శలు రావడం.. ఆదాయపు పన్ను శాఖ అధికారులు సోదాలు చేపట్టడం చర్చనీయాంశంగా మారింది.రకుల్ ప్రీత్ కు వివాదాలు కొత్త కాదు. గతంలో ఆమె సోదరుడి మీద రకరకాల విమర్శలు వచ్చాయి. ఆ తర్వాత కొన్ని వ్యవహారాలు ఆమెను వార్తల్లో వ్యక్తిగా నిలిపాయి. అయినప్పటికీ ఆమె వాటిని తట్టుకొని నిలబడింది. కానీ చివరికి ఇప్పుడు ఏకంగా ఐటీ శాఖ అధికారులు సోదాలు చేయడం చర్చకు దారి తీసింది. మరి ఈ దాడుల్లో అధికారులు ఏం స్వాధీనం చేసుకున్నారు.. ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారు.. అనే వాటిపై మరికొద్ది గంటల్లో క్లారిటీ వస్తుందని తెలుస్తోంది.

# ప్రపంచ రేబీస్ దినోత్సవం సందర్భంగా మానవహారం

ప్రపంచ రేబీస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విన్స్ బయోప్రొడక్ట్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 200 వీధి కుక్కలకు సరిపడా యాంటీ రేబీస్ వ్యాక్సిన్‌లను డీసీపీ సి. సిరిషకు అందజేశారు. అనంతరం రేబీస్ నివారణపై అవగాహన కల్పిస్తూ వైద్యులు, ప్రజారోగ్య ప్రతినిధులతో కలిసి మానవహారం నిర్వహించారు. రేబీస్ నిర్మూలనకు టీకాలు, అవగాహన, సకాలంలో వైద్య చికిత్సతో పాటు సమష్టి కృషి అవసరమని డీసీపీ సి. సిరిష పేర్కొన్నారు.

# లిక్కర్ స్కామ్ గుట్టు దొరికేసింది...

హైదరాబాద్, సెప్టెంబర్ 30, వైఎస్సార్‌సీపీ హయాంలో ఆంధ్రప్రదేశ్‌ను ఊపేసిన వేల కోట్ల లిక్కర్ స్కామ్ వ్యవహారంలో నాటి ప్రభుత్వం, అప్పటి సీఎం జగన్ మోహన్ రెడ్డి చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. నాటి ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించిన సీనియర్ ఐఏఎస్ అధికారి రజత్ భార్గవ కోర్టులో ఇచ్చిన స్టేట్‌మెంట్ ఇప్పుడు పెను తుఫాను రేపుతోంది. మద్యంపాలసీ రూపకల్పన నుంచి మద్యం విక్రయాల వరకు అంతా నాటి సీఎంవో కనుసన్నల్లోనే, పూర్తి స్థాయి రాజకీయ ఒత్తిళ్ల మధ్యే జరిగిందని ఆయన న్యాయస్థానం ముందు నిజాలను పూసగుచ్చినట్లు వివరించారు. ఈ వాంగ్మూలంతో మద్యం స్కామ్ వెనుక అసలు సూత్రధారి నాటి ముఖ్యమంత్రి జగనేనన్న ఆరోపణలకు బలమైన సాక్ష్యం లభించినట్లయింది.రజత్ భార్గవ తన వాంగ్మూలంలో నాటి సీఎంవో అధికారుల పాత్రను బహిరంగంగా ఎండగట్టారు. ప్రవీణ్ ప్రకాష్, కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి వంటి అధికారులు సీఎంవో తరఫున ప్రత్యక్షంగా చక్రం తిప్పారని, తనకు , ఎక్సైజ్ శాఖ అధికారులకు నిరంతరం ఫోన్లు చేస్తూ తీవ్ర ఒత్తిడి తెచ్చారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా తమకు కావలసిన వారికి లబ్ధి చేకూర్చేలా జీవోలు ఇప్పించుకున్నారని స్పష్టం చేశారు. చివరికి ఎన్నికల సమయానికి ఈ భారీ కుంభకోణం బయటపడే ప్రమాదం ఉందని గ్రహించిన సీఎంవో పెద్దలు, స్కామ్ మొత్తాన్ని అధికారుల నెత్తిపై రుద్దేందుకు పక్కా ప్లాన్ వేశారని.. అయితే తాను మాత్రం చట్టవిరుద్ధమైన పత్రాలపై సంతకాలు చేయకుండా తప్పుకున్నానని కోర్టుకు వెల్లడించారు.ఇప్పటికే ఈ కేసులో మరో కీలక అధికారి సత్యప్రసాద్ కోర్టుకు వాంగ్మూలం ఇచ్చిన సమయంలో వైఎస్సార్‌సీపీ నేతలు తీవ్రంగా స్పందించిన తీరు అందరికీ గుర్తుండే ఉంటుంది. అప్పట్లో సత్యప్రసాద్ మానసిక స్థితి సరిగా లేదని, ఆయనకు మెంటల్ సర్టిఫికెట్ ఉందంటూ తీవ్ర స్థాయిలో వ్యక్తిత్వ హననానికి దిగడమే కాకుండా మీడియా ముందే విమర్శలు గుప్పించారు. ఇప్పుడు రజత్ భార్గవ లాంటి సీనియర్ ఐఏఎస్ అధికారి కూడా నేరుగా సీఎంవో మరియు జగన్ రెడ్డి ఒత్తిళ్ల వల్లే అక్రమాలు జరిగాయని ఆధారాలతో సహా పూసగుచ్చినట్లు బయటపెట్టడంతో నాటి అధికార పార్టీ నేతలు డిఫెన్స్‌లో పడ్డారు.సత్యప్రసాద్ ఇచ్చిన వాంగ్మూలాన్ని తప్పించుకోవడానికి మెంటల్ డ్రామాలు ఆడిన వైఎస్సార్‌సీపీ నేతలు, ఇప్పుడు రజత్ భార్గవ ఇచ్చిన స్టేట్‌మెంట్‌పై ఎలాంటి వికారపు వ్యాఖ్యలు చేస్తారోనని సర్వత్రా చర్చ నడుస్తోంది. ఐఏఎస్ అధికారులే స్వయంగా కోర్టులో సీఎంవో అక్రమాలను పూసగుచ్చినట్లు చెప్పడంతో, ఈ మద్యం కుంభకోణంలో అసలు నిందితులకు త్వరలోనే చట్టపరమైన ట్రీట్మెంట్ ప్రారంభం కానుంది. అధికారాన్ని అడ్డుపెట్టుకుని వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకున్న వైనం ఈ స్టేట్‌మెంట్‌తో స్పష్టంగా వెల్లడైంది.

# ఖైరతాబాద్ నుంచి జనసేన పోటీ...

హైదరాబాద్, సెప్టెంబర్ 30, హైకోర్టు తీర్పుతో దానం నాగేందర్‌పై అనర్హత వేటు పడటం, తెలంగాణ అసెంబ్లీ ఖైరతాబాద్ స్థానాన్ని ఖాళీగా ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడంతో ఖైరతాబాద్ ఉపఎన్నిక అనివార్యమైంది. తెలంగాణ రాజకీయాల్లో మళ్లీ క్రియాశీలక పాత్ర పోషిస్తామని, 2029 స్థానిక ఎన్నికలు, అసెంబ్లీ పోరులో గట్టిగా నిలబడతామని పవన్ కళ్యాణ్ ఇటీవల స్పష్టం చేశారు. తెలంగాణ సిద్ధాంతకర్తలు, విద్యార్థి సంఘాలతో సమావేశాలు నిర్వహిస్తూ జనసేన పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపే ప్రయత్నం చేశారు. ఇలాంటి సమయంలో ఖైరతాబాద్ ఉపఎన్నిక రూపంలో జనసేనకు మొదటి అసలైన పరీక్ష ఎదురైంది. పార్టీని తెలంగాణలో సీరియస్‌గా తీసుకోవాలంటే ఖైరతాబాద్ బరిలో నిలవడం తప్పనిసరి. బరి నుంచి తప్పుకుంటే ఆంధ్రకే పరిమితమైన పార్టీ అనే ముద్రను కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు మరింత గట్టిగా వేసే అవకాశం ఉంది.ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ-బీజేపీ-జనసేన కూటమి అధికారంలో ఉన్నప్పటికీ, తెలంగాణ విషయంలో బీజేపీ శ్రేణులు ప్రత్యేక వ్యూహంతో ముందుకు వెళు_న్నాయి. తెలంగాణ అసెంబ్లీ, ఉపఎన్నికల్లో ఎలాంటి పొత్తులు లేకుండా ఒంటరిగానే పోటీ చేస్తామని బిజెపి తెలంగాణ నాయకత్వం ఇప్పటికే స్పష్టం చేసింది. గతంలో గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల సమయంలో చివరి నిమిషంలో జనసేన తప్పుకుని బీజేపీకి మద్దతు ప్రకటించింది. కానీ ఈసారి కూడా అదే పునరావృతమైతే జనసేన ఇక్కడి క్షేత్రస్థాయి క్యాడర్‌ను తీవ్రంగా నిరాశపరిచినట్లవుతుంది. పవన్ కళ్యాణ్ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎంగా బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నారు. ఖైరతాబాద్ బరిలో స్వయంగా అభ్యర్థిని దింపితే, బీజేపీతో గ్యాప్ వచ్చే ప్రమాదం ఉంది. పోనీ అభ్యర్థిని నిలబెట్టకుండా బీజేపీకి మద్దతు ప్రకటించి సైలెంట్ అయిపోదామంటే, పొత్తులు వద్దంటున్న బిజెపికే బలవంతంగా మద్దతు ఇస్తున్నారా అనే విమర్శలు ఇతర పార్టీల నుంచి వస్తాయి. అందువల్ల ఉపఎన్నికలో పోటీ చేయడం ద్వారా తెలంగాణలో తమ స్వతంత్ర ఉనికిని చాటుకోవాలా లేదా సంయమనం పాటించాలా అనే ధర్మసందేహంలో పవన్ కళ్యాణ్ ఉన్నారు.హైదరాబాద్ నగరంలో ఖైరతాబాద్ నియోజకవర్గానికి ఒక ప్రత్యేకత ఉంది. ఇక్కడ ఆంధ్ర మూలాలు ఉన్న ఓటర్లు , అలాగే పవన్ కళ్యాణ్‌కు విశేషమైన అభిమాన గణం, యువత, బీసీ ఓటు బ్యాంకు గణనీయంగా ఉంది. పవన్ ప్రచారానికి వస్తే ఆ ప్రభావం ఖచ్చితంగా ఓట్లపై పడుతుంది. బిఆర్ఎస్, కాంగ్రెస్‌లపై అసంతృప్తిగా ఉండి, సాంప్రదాయకంగా బిజెపికి పడని ఓటర్లను ఆకర్షించే అవకాశం జనసేనకు ఉంది. ఖైరతాబాద్ వంటి కీలక స్థానంలో పోటీ చేయాలంటే కేవలం గ్లాస్ గుర్తు ఉంటే సరిపోదు.. గట్టి ఆర్థిక, అంగ బలం ఉన్న అభ్యర్థి కావాలో. స్థానికంగా బలం ఉన్న శ్రేణులను లేదా ఇతర పార్టీల నుంచి అసంతృప్త నేతలను ఆకర్షించి అభ్యర్థిగా నిలబెడితేనే పోరు ఆసక్తికరంగా మారుతుంది. ఒకవేళ క్యాండిడేట్‌ను నిలబెడితే, పవన్ కళ్యాణ్ వచ్చి స్వయంగా ప్రచారం చేయాల్సిందే. అలా చేయని పక్షంలో క్యాడర్‌కి తప్పుడు సంకేతాలు వెళ్తాయి. డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ కళ్యాణ్, తెలంగాణలో ప్రచారానికి వస్తే వచ్చే రాజకీయ పొలిటికల్ మైలేజ్ అంతాఇంతా కాదు.ఖైరతాబాద్ ఉపఎన్నిక ప్రకటనతో జనసేన ఒక కీలక మలుపు వద్ద నిలబడింది. పొత్తులతో సంబంధం లేకుండా పోటీ చేసి తమ నిజమైన ఓటు బ్యాంకు ఎంతో తేల్చుకోవడం ఒక మార్గమైతే, బీజేపీతో సామరస్యంగా చర్చించి ఏకాభిప్రాయానికి రావడం మరొక మార్గం. ఏది ఏమైనా, తెలంగాణలో తన 'సీరియస్‌నెస్'ను నిరూపించుకోవాలంటే పవన్ కళ్యాణ్ ఈ ఉపఎన్నికను తేలికగా తీసుకోలేరు. ఖైరతాబాద్ బరిలో జనసేన మార్క్ ఎలా ఉండబోతోందో రాబోయే కొన్ని రోజుల్లో తేలిపోనుంది.

# అప్పన్న హస్తం కోసం ఎదురుచూపు

**రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన జర్నలిస్టు గాజుల నాగరాజుకుటుంబ ఆర్థిక పరిస్థితి దయనీయం..**

**చికిత్సకు సాయం కోసం ఎదురుచూపు**

జగిత్యాల సెప్టెంబర్ 30: బలహీన వర్గాల నాయకుడిగా, పాత్రికేయుడిగా సమాజంలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న గాజుల నాగరాజు ప్రస్తుతం ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. పది రోజుల క్రితం జగిత్యాలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన అపస్మారక స్థితిలోకి వెళ్లారు. ప్రస్తుతం కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో కుటుంబ సభ్యులు అత్యవసర వైద్యం అందిస్తున్నారు. గత కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న నాగరాజు కుటుంబానికి ప్రమాదం మరింత భారంగా మారింది. భార్య, ఇద్దరు కుమార్తెలతో కుటుంబాన్ని పోషించుకుంటున్న ఆయన.. అనుకోని ప్రమాదంతో ఆసుపత్రి పాలవడంతో వైద్య ఖర్చులు భరించడం కుటుంబ సభ్యులకు భారంగా మారాయి. దీంతో చికిత్స కొనసాగించేందుకు దాతలు, బీసీ సంఘాల నాయకులు, జర్నలిస్టు సంఘాలు, ప్రజాప్రతినిధులు ఆర్థికంగా అండగా నిలవాలని కుటుంబ సభ్యులు ఆశిస్తున్నారు. నాగరాజు గతంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బలహీన వర్గాల నాయకుడిగా, పూర్వ విద్యార్థి నాయకుడిగా పనిచేశారు. అనంతరం పాత్రికేయ రంగంలోకి ప్రవేశించి ఓ దినపత్రికలో జర్నలిస్టుగా కొనసాగుతున్నారు. బలహీన వర్గాల సమస్యలపై స్పందిస్తూ, పలువురు యువతను సామాజిక, రాజకీయ రంగాల వైపు ప్రోత్సహించడంతో పాటు ఔత్సాహికులను జర్నలిజం వైపు తీసుకురావడంలో తన వంతు పాత్ర పోషించారు. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న నాగరాజు ఇప్పుడు ప్రాణాలతో పోరాడుతున్న పరిస్థితి కుటుంబ సభ్యులను కలచివేస్తోంది. ఆయనకు మెరుగైన వైద్యం అందించేందుకు అయ్యే ఖర్చులను భరించే స్థోమత లేక ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. నాగరాజు పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని మానవతా దృక్పథంతో దాతలు, జర్నలిస్టు సంఘాలు, బీసీ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమకు ఫోన్ పే +919848979742 ద్వారా తోచినంత ఆర్థిక సహాయం అందించాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# హై రైజ్ భవనాలకు పొంచి ఉన్న నీటి ముంపు

హైదరాబాద్, సెప్టెంబర్ 30 భాగ్యనగరం సహా పలు ప్రధాన నగరాల్లో ఆకాశమే హద్దుగా వెలుస్తున్న హైరైజ్ భవనాలు, లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీలలో వందలాది, వేలాది ఫ్లాట్లు నివాసం ఉంటున్నాయి. ఒకే ప్రాంగణంలో వేల సంఖ్యలో జనాభా నివసించే ఈ భారీ అపార్ట్‌మెంట్లలో నిత్యం కోట్లాది లీటర్ల నీరు అవసరమవుతుంది. కేవలం భూగర్భ జలాలపై మాత్రమే ఆధారపడితే కొన్ని రోజుల్లోనే భూగర్భ జలాలు అడుగంటిపోవడం, బోర్లు పూర్తిగా వట్టిపోవడం ఖాయం. దీంతో నగరాల్లోని పెద్ద పెద్ద టవర్ల నిర్వహణకు నీటి సరఫరా అనేది ప్రస్తుతం అత్యంత ఆందోళనకరమైన సమస్యగా మారుతోంది.సాధారణంగా నగరాల్లో మున్సిపల్ కార్పొరేషన్లు , జలమండలి అందించే తాగునీటి సరఫరాపైనే ఈ హైరైజ్ ప్రాజెక్ట్‌లు ఆధారపడాల్సి ఉంటుంది. అయితే, మున్సిపల్ అధికారులు తగినంత నీటి కనెక్షన్‌లు లేదా మౌలిక వసతులు కల్పించని పక్షంలో ఆయా బిల్డర్లు, నివాసితులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మున్సిపాలిటీ నుంచి సరైన సమయంలో నీటి సరఫరా అందకపోతే, ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా రోజువారీ నీటిని కొనుగోలు చేయాల్సి వస్తోంది. దీనివల్ల అపార్ట్‌మెంట్లలో నివసించే మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థికంగా అదనపు భారం విపరీతంగా పెరుగుతోంది.ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా బిల్డర్లు ప్రాజెక్ట్ ప్రారంభ దశలోనే మున్సిపల్ జల సరఫరాకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను పరిశీలించాల్సి ఉంటుంది. మున్సిపాలిటీ నుంచి ప్రత్యేక పైప్‌లైన్ అనుమతులు పొందడం, భారీ సంపులు , ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం చేపట్టడం అత్యంత కీలకం. అంతేకాకుండా, నీటి వృధాను అరికట్టడానికి ఆధునిక మురుగునీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసి, ఆ రీసైకిల్ చేసిన నీటిని ఫ్లషింగ్, గార్డెనింగ్ వంటి ఇతర అవసరాలకు విధిగా

ఉపయోగించేలా అంతర్గత ప్లాంట్‌లను డిజైన్ చేయాల్సిన బాధ్యత బిల్డర్లపై ఉంటుంది.ప్రభుత్వాలు , స్థానిక సంస్థలు కూడా భారీ హైరైజ్ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చే ముందే, ఆ ప్రాంతానికి సమీపంలో తాగునీటి లభ్యత, సరఫరా సామర్థ్యం ఎంత ఉందనే దానిపై సమగ్ర అంచనా వేయాలి. తగిన మౌలిక వసతులు, తాగునీటి గ్రిడ్ కనెక్షన్లు కల్పించిన తర్వాతే భారీ భవనాలకు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు జారీ చేయాలి. లేనిపక్షంలో, అపార్ట్‌మెంట్ల సంస్కృతి పెరిగినప్పటికీ కనీస తాగునీరు కూడా దొరకని దుస్థితి ఏర్పడి, రేపు భవిష్యత్తులో నగరాలు తీవ్రమైన నీటి యుద్ధాలను ఎదుర్కోవాల్సి వస్తుందని నిపుణులు గట్టిగా హెచ్చరిస్తున్నారు.

## 'సాక్షి' దినపత్రికలో ప్రచురితమైన అవాస్తవ కథనంపై విజయవాడ పోలీసుల స్పందన

**లాయర్లపై లాఠీఛార్జ్ వార్త పూర్తిగా అవాస్తవం, వాస్తవ విరుద్ధం**

**న్యాయవాదులు అంటే మాకు ఎంతో గౌరవం ఉంది.**

విజయవాడ మంగళవారం నాడు విజయవాడ సివిల్ కోర్టు ఆవరణలో న్యాయవాదులపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారంటూ 'సాక్షి' దినపత్రికలో ప్రచురితమైన వార్తలు పూర్తిగా అవాస్తవం, అభూతకల్పన. విజయవాడ నగర పోలీసు కమిషనరేట్ ఈ వార్తలను విజయవాడ పోలీసు కమిషనరేట్ తీవ్రంగా ఖండిస్తోందని ప్రకటన విడుదల చేసారు.

కొంతమంది న్యాయవాదులు తమ డిమాండ్స్ పై నిరసన తెలిపే సమయంలో అదే రూట్ లో ముఖ్యమంత్రి జి+ కేటగిరీ కాన్వాయ్ పర్యటన ఉంది.ఈ సమయంలో విఐపి భద్రత, సాధారణ ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా వారిని కేవలం 2 నిమిషాలు ఆగాలని కోరినప్పటికీ, లాయర్లు బందర్ రోడ్డుపై బైఠాయించి ట్రాఫిక్కు ఆటంకం కలిగించారు.

ఈ సమయంలో పోలీసులు వారికి నచ్చజెప్పి అంబేడ్కర్ స్మారక ద్వారం వద్దకు పంపగా వారు తమ వినతిపత్రం సమర్పించారు. ఆ సమయంలో విధులు నిర్వహిస్తున్న ఏ పోలీస్ అధికారి వద్ద గానీ, సిబ్బంది వద్ద గానీ ఎలాంటి లాఠీలు లేవు. అలాంటప్పుడు లాఠీఛార్జ్ చేసే ఆస్కారమే లేదు. న్యాయవాదుల పట్ల పోలీసులు ఎలాంటి దురుసు ప్రవర్తన చేయలేదు, లాఠీఛార్జ్ కూడా జరగలేదు. న్యాయవాదులు అంటే మాకు ఎంతో గౌరవం ఉందని వివరణ ఇచ్చారు.

# భట్టి ఇంటి దగ్గర ఆందోళనా..

హైదరాబాద్, సెప్టెంబర్ 30 తెలంగాణ నూతన సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క చాంబర్ కారిడార్ నిత్యం నిరసనలకు కేంద్రబిందువుగా మారింది. విశ్రాంత ఉద్యోగుల పెన్షన్ నిధుల విడుదల, చిన్న తరహా సివిల్ కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లుల చెల్లింపుల కోసం రోజూ డజన్ల కొద్దీ బాధితులు ఆయన చాంబర్ వైపే పరుగులు తీస్తున్నారు. భద్రతా వలయం ఉండే సెక్రటేరియట్‌లో, అదీనూ ఆర్థిక మంత్రి శాఖాపరమైన విధుల్లో ఉండే కీలక ప్రాంతానికే బాధితులు నేరుగా వెళ్లి ధర్నాలకు దిగడం వెనుక కేవలం బిల్లుల ఆలస్యమేనా ఇంకా ఏమైనా గూడుపుఠాణి ఉందా అన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.నిజానికి సచివాలయ నిబంధనల ప్రకారం.. పెండింగ్ బిల్లుల మంజూరు, రిటైర్మెంట్ గ్రాట్యుటీల చెల్లింపు అనేది ఒక నిర్దిష్టమైన శాఖాపరమైన ప్రక్రియ. ట్రెజరీ డిపార్ట్‌మెంట్ నుంచి కింది స్థాయి అధికారుల స్క్రూటినీ ద్వారా ఆన్‌లైన్‌లో కుబేర్, సీఎఫ్ఎంఎస్ సిస్టమ్స్ ద్వారా ఎలక్ట్రానిక్ ఆమోదం పొంది నిధులు విడుదలవుతాయి. ఏ ఆర్థిక మంత్రి కూడా ఇండివిడ్యువల్ కాంట్రాక్టర్ల లేదా ఉద్యోగుల బిల్లుల ఫైళ్లపై వ్యక్తిగతంగా సంతకాలు పెట్టి ట్రెజరీ కిందకి నిధులు విడుదల చేసే అధికారం ఉండదు. సాధారణంగా ఫైనాన్స్ క్లియరెన్స్ మొత్తం బడ్జెటరీ రిలీజ్ ఆర్డర్స్ ప్రాతిపదికన సాగుతుంది. అలాంటప్పుడు ఈ నిరసనకారులంతా నేరుగా మంత్రినే టార్గెట్ చేస్తూ చాంబర్ వద్దకు చేరుకోవడం పరిపాలనా నిబంధనలకే పెద్ద సవాలుగా మారింది.సచివాలయం కఠినమైన పాస్‌లు, ఐడీ కార్డులతో నడిచే రక్షిత ప్రాంతం. ప్రవేశ అనుమతి ఉన్నవారు మాత్రమే భట్టి చాంబర్ వరకు రాగలరు. అలా వచ్చిన వారు కేవలం మంత్రికి వినతిపత్రం ఇచ్చే నెపంతో గుమిగూడి, అక్కడే నిరసనలకు దిగడం పట్ల ప్రభుత్వంపై ఉద్దేశపూర్వక దాడి జరుగుతోందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్ర ఆర్థిక పరిమితులు తీవ్రంగా దెబ్బతిన్నాయి అన్న సందేశాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లేందుకు ప్రతిపక్షాలు వ్యూహాత్మకంగా గ్రౌండ్ వర్క్ చేస్తున్నాయనే విమర్శ ఉంది. ఈ నిరసనల ముసుగులో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఘోరమైన సంక్షోభంలో కూరుకుపోయిందనే ఇంప్రెషన్ క్రియేట్ చేయడానికి పక్కా ప్రణాళికతోనే ఇదంతా ప్రాజెక్ట్ చేస్తున్నారనే అభిప్రాయం సెక్రటేరియట్ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది.ఆర్థిక మంత్రిత్వ శాఖ సైతం క్రమబద్ధమైన చెల్లింపుల ప్రణాళికను అమలు చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. గత ప్రభుత్వం వదిలివెళ్లిన వేల కోట్ల రూపాయల బకాయిల భారాన్ని ఒక్కసారిగా సర్దుబాటు చేయడం సవాలుగా మారినా, ప్రాధాన్యతా ప్రాతిపదికన బిల్లులను విడుదల చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. ఏది ఏమైనప్పటికీ, సెక్రటేరియట్ వంటి అత్యున్నత కేంద్రాల్లో నిబంధనలకు విరుద్ధంగా నిరసనలు జరగడం, దాన్ని ఆర్థిక సంక్షోభపు ప్రాపగండగా మార్చడం రాబోయే రోజుల్లో రేవంత్-భట్టి ద్వయం ఎదుర్కొంటున్న ప్రధాన రాజకీయ పరీక్షగా మారబోతోంది.

# మేడిగడ్డ పనులు మొదలు ఇక

కరీంనగర్ సెప్టెంబర్ 30 తెలంగాణలో కొంతకాలంగా రగిలిపోతున్న ప్రధాన అంశాలలో మేడిగడ్డ ఒకటి. కాళేశ్వరం ప్రాజెక్టులోని ప్రధాన బ్యారేజీలలో మేడిగడ్డ ఒకటి. అయితే ఇది కుంగిపోవడంతో రాజకీయ వివాదానికి దారితీసింది. బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ ప్రాజెక్టు వైఫల్యాలపై కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దర్యాప్తునకు ఆదేశించింది. అయితే మేడిగడ్డను పునరుద్ధరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే జాప్యం చేస్తోందని, కేవలం బీఆర్ఎస్ పార్టీని రాజకీయంగా బద్నాం చేయడమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి సర్కార్ వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తూ వచ్చారు. ఈ విమర్శలకు చెక్ పెడుతూ ఎట్టకేలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మేడిగడ్డ బ్యారేజ్ పునరుద్ధరణ దిశగా కీలక అడుగులు వేసింది.మేడిగడ్డ కుంగుబాటు కేవలం ఇంజనీరింగ్ వైఫల్యమా లేక రాజకీయ కుట్రల ఫలితమా అనే చర్చ గత రెండేళ్లుగా తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తోంది. బ్యారేజ్ కుంగిన వెంటనే ప్రతిపక్ష బీఆర్ఎస్ దీనిని కేవలం సాంకేతిక లోపంగా, ప్రకృతి విపత్తుగా అభివర్ణించింది. అధికార కాంగ్రెస్ పార్టీ మాత్రం దీనిని అవినీతి కట్టడంగా విమర్శించింది. బ్యారేజ్‌ను బాగుచేయకపోతే రాష్ట్రానికి తాగు, సాగునీటి కష్టాలు తప్పవంటూ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఒత్తిడి తెచ్చింది. అయినా ప్రాజెక్టు పునరుద్ధరణపై ఇన్నాళ్లూ కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. అయితే ఇప్పుడు పునరుద్ధరణ పనులకు నడుం బిగించింది.నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సిఫార్సులు, ఐఐటీ బాంబే నిపుణులు, అంతర్జాతీయ కన్సల్టెన్సీల సాంకేతిక నివేదికల ఆధారంగా ప్రభుత్వం మేడిగడ్డతో పాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజ్‌లకు కూడా సమగ్ర పునరుద్ధరణ ప్రణాళికలను సిద్ధం చేసింది. బ్యారేజ్ మొత్తం వెడల్పు మేరకు ఎండ్ టు ఎండ్ డయాఫ్రమ్ వాల్ నిర్మించి, పునాది భద్రతను పటిష్టం చేయాలని నిర్ణయించారు. అంతేకాకుండా వరద ఉధృతిని నియంత్రించడానికి దిగువన ఉన్న స్టిల్లింగ్ బేసిన్‌లను బలోపేతం చేయనున్నారు. ఈ

పనులను రాబోయే వర్షాకాలం లోపే.. అంటే 2027 జూన్ నాటికి పూర్తి చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. దెబ్బతిన్న నిర్మాణాలను పునరుద్ధరించడం సాంకేతికంగా క్లిష్టమైనప్పటికీ, రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా వెనుకంజ వేయబోమని ప్రభుత్వం స్పష్టం చేసింది.ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం వెనుక బలమైన రాజకీయ వ్యూహం ఉంది. మేడిగడ్డను వదిలేశారు.. రాష్ట్ర ప్రయోజనాలను పట్టించుకోవట్లేదు.. అనే బీఆర్ఎస్ విమర్శలకు ప్రభుత్వ నిర్ణయం గట్టి సమాధానం ఇస్తుంది. ప్రాజెక్టుల పునరుద్ధరణకు తాము వ్యతిరేకం కాదని, కేవలం అవినీతి బండారాన్ని బట్టబయలు చేయడమే తమ ఉద్దేశమని చాటిచెప్పినట్లయింది. ప్రజలకు ఉపయోగపడేలా శాశ్వత పరిష్కారాలు చూపుతున్నామని నిరూపించుకునేందుకు కాంగ్రెస్ పార్టీకి ఇది గొప్ప అవకాశంగా మారింది. రాజకీయ లబ్ధి కోసం కాలయాపన చేస్తున్నారన్న అపవాదును తొలగించుకోవడంలో రేవంత్ రెడ్డి సర్కార్ సఫలమైందనే చెప్పాలి

# ఖైరతాబాద్ లో లక్షా 23 వేల ఓట్లు గల్లంతు

హైదరాబాద్, సెప్టెంబర్ 30 దానం నాగేందర్ పై అనర్హత వేటు పడడంతో ఖైరతాబాద్ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. అయితే ఇప్పుడు ఖైరతాబాద్‌లో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల సవరణ ప్రక్రియ ప్రధాన రాజకీయ పార్టీల వెన్నులో వణుకు పుట్టిస్తోంది. నియోజకవర్గంలో ఊహించని విధంగా అనర్హత ఓట్లు పెద్ద ఎత్తున తెరపైకి వస్తున్నాయి. ఏకంగా సగం మేర ఓటర్ల జాబితా నుంచి మాయం కావడం ఇప్పుడు నగర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. గతంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య సుమారు 2.93 లక్షలుగా ఉండేది. అయితే? గైర్హాజరు, షిఫ్టెడ్, డెత్, డూప్లికేట్.. తదితర కారణాలతో అధికారులు దాదాపు 1.23 లక్షల ఓట్లను తొలగించారు. దీనివల్ల ఇటీవల ప్రకటించిన ముసాయిదా జాబితాలో ఓటర్ల సంఖ్య 1.70 లక్షలకు పడిపోయింది. ఇందులోనూ మ్యాపింగ్, ఎనామలీస్ జాబితాలో ఉన్న మరో 81 వేల మందికి పైగా ఓటర్లకు అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులకు స్పందించి సరైన డాక్యుమెంట్లు సమర్పించని వారి పేర్లు కూడా తొలగించే అవకాశం ఉంది. అదే జరిగితే తుది జాబితా నాటికి ఇక్కడి ఓటర్ల సంఖ్య ఏకంగా 1.5 లక్షలకు పడిపోయే తీవ్ర అవకాశముంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన దానం నాగేందర్ దాదాపు 22 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అనర్హత పడడంతో ఇప్పుడు మరోసారి ఎన్నిక అనివార్యమైంది. ఈ తరుణంలో ఓటర్ల సంఖ్య భారీగా తగ్గిపోవడం ఏ పార్టీ విజయావకాశాలను దెబ్బతీస్తుందనే దానిపై సర్వత్రా తీవ్ర చర్చ జరుగుతోంది. పైకి మాత్రం ప్రధాన పార్టీలన్నీ తమ విజయానికి ఢోకా లేదని చెప్తున్నాయి. కానీ, తెరవెనుక పరిణామాలు మాత్రం వారిలో గుబులు పుట్టిస్తున్నాయి. గల్లంతైన ఓట్లలో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన సానుభూతిపరులు, కార్యకర్తలు ఉండటంతో ఎవరికి నష్టం జరుగుతుందో అంచనా వేయలేక పార్టీల వ్యూహకర్తలు తలలు పట్టుకుంటున్నారు. ఓట్ల తొలగింపు వ్యవహారం రాజకీయంగా పెను దుమారం రేపుతుండటంతో పార్టీలు అప్రమత్తమయ్యాయి. పార్టీ తరఫున ఓట్లను పరిశీలించేందుకు ప్రత్యేక నిపుణులను, లీగల్ సెల్ ప్రతినిధులను రంగంలోకి దించారు. ముసాయిదా జాబితా పరిశీలన బాధ్యతలను కొందరి ముఖ్య నేతలకు అప్పగించారు. నోటీసులు అందుకున్న ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి, వారు సరైన డాక్యుమెంట్లు సమర్పించేలా చూడాలని నాయకులు క్షేత్రస్థాయి క్యాడర్‌ను ఆదేశించారు. అలాగే, ఎన్యుమరేషన్ ఫారాలు సక్రమంగా సమర్పించినప్పటికీ, సాంకేతిక లోపాలతో కొందరి పేర్లు ముసాయిదా జాబితాలో గల్లంతు కావడంతో, వారందరితో కొత్తగా ఫామ్-6 ద్వారా పేరు నమోదు చేయించేలా కార్యక్రమాలు చేపడుతున్నారు. నవంబర్‌లో ఎస్ఐఆర్ తుది ఓటర్ల జాబితా విడుదల కానుంది. అప్పటివరకు ఏ చిన్న అవకాశాన్ని కూడా వదులుకోకూడదని అన్ని పార్టీలు భావిస్తున్నాయి. =

ఎన్నికల బరిలో జనసేన

ఖైరతాబాద్ ఉపఎన్నిక వేడి అప్పుడే మొదలైపోయింది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, కవిత పార్టీల మధ్య చతుర్ముఖ పోరు ఉంటుందనుకుంటే, ఇప్పుడు జనసేన పార్టీ ఎంట్రీతో హైదరాబాద్ రాజకీయం ఒక్కసారిగా ఆసక్తికరంగా మారింది. ఇటీవలి కాలంలో తెలంగాణలో జనసేన పార్టీ వేగంగా పుంజుకుంటోంది. పార్టీ జనరల్ సెక్రటరీ రామ్ తాళ్లూరి తెలంగాణ రాజకీయంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడంతో పాటు, పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు స్పెషల్ ప్లాన్స్ వేస్తున్నారు. ఈ క్రమంలోనే గ్రేటర్ పరిధిలో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తమ మార్కు చూపించాలంటే, ఇప్పుడు వచ్చే ఖైరతాబాద్ ఉపఎన్నికను పక్కాగా వాడుకోవాలని జనసేన ప్లాన్ చేస్తోంది. ఆసక్తికరమైన విషయమేమిటంటే.. ఈసారి బీజేపీతో సంబంధం లేకుండా స్వీయ బలంతోనే ఖైరతాబాద్‌లో గ్లాస్ గుర్తును నిలబెట్టాలని జనసేన నిర్ణయించినట్లు కనిపిస్తోంది. పొత్తుల వైపు చూడకుండా ఒంటరిగానే బరిలోకి దిగి జనసేన ఓటు బ్యాంక్ ఏంటో నిరూపించుకోవాలనే ఆలోచనలో రామ్ తాళ్లూరి ఉన్నారు. గ్రేటర్ ఎన్నికలకు ముందు జరిగే ఈ సెమీఫైనల్ పోరులో ఖైరతాబాద్ లాంటి ప్రతిష్ఠాత్మక స్థానంలో పోటీ చేస్తే, పార్టీ కేడర్‌లో కొత్త ఉత్సాహం రావడమే కాకుండా అది బలమైన పునాదిగా మారుతుందని భావిస్తున్నారు. ఖైరతాబాద్ బరిలో దింపేందుకు జనసేన ఒక సీనియర్ సినీ నటుడి పేరును పరిశీలిస్తున్నట్లు ఫిలింనగర్, రాజకీయ వర్గాల్లో విపరీతంగా ప్రచారం జరుగుతోంది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు అత్యంత ఆప్తుడిగా ఉంటూ, ప్రజల్లో మంచి

గ్లామర్, ఫాలోయింగ్ ఉన్న ఒక ప్రముఖ నటుడిని ఈ సీటు నుంచి బరిలోకి దింపే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయట. స్థానిక ఓటర్లతో పాటు యువతను, సినిమా అభిమానులను ఆకట్టుకోవడానికి ఈ గ్లామర్ కాంబినేషన్ పక్కాగా వర్కవుట్ అవుతుందని పార్టీ భావిస్తోంది. ఒకవేళ ఆ సినీ నటుడు ఖైరతాబాద్ రేసులో దిగడం నిజమే అయితే.. ఇన్నాళ్లూ దానం నాగేందర్, తలసాని కుటుంబం, బీజేపీల మధ్య నడుస్తున్న సాంప్రదాయ రాజకీయం ఒక్కసారిగా గ్లామరస్ సమరంగా మారిపోవడం ఖాయం. పవన్ కళ్యాణ్ గ్లామర్, రామ్ తాళ్లూరి వ్యూహాలు, టాలీవుడ్ నటుడి ఇమేజ్ కలసి ఖైరతాబాద్‌లో ఎలాంటి సంచలనం సృష్టిస్తాయో చూడాలి!

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులపై దుమారం..

## కాంగ్రెస్‌ను నిలదీసిన కవిత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన

## రెండు స్థానాల్లోనూ రెడ్డి సామాజిక వర్గానికే అవకాశం

## ఇది సామాజిక అన్యాయమంటూ కవిత తీవ్ర విమర్శ



తెలంగాణలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థుల విషయంలో కాంగ్రెస్ పార్టీపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర విమర్శలు చేశారు. రెండు ఎమ్మెల్సీ స్థానాలనూ రెడ్డి సామాజిక వర్గానికే కేటాయించడం పూర్తి సామాజిక అన్యాయమని ఆమె ఆరోపించారు. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి సామ రామ్మోహన్ రెడ్డిని, నల్గొండ-ఖమ్మం-వరంగల్ స్థానానికి రామిరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించింది. ఈ ఇద్దరు అభ్యర్థులు రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారే కావడంతో రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఈ నిర్ణయంపై సోషల్ మీడియా వేదికగా కవిత స్పందించారు. "రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సీట్లు... రెండు చోట్లా రెడ్డి నేతలకే టికెట్లు... ఇది పూర్తి సామాజిక అన్యాయం కాదా?" అని ఆమె ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో బలహీన వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన బాధ్యత అధికార పార్టీపై ఉంటుందని, కేవలం ఒకే వర్గానికి ప్రాధాన్యం ఇవ్వడం తెలంగాణ ఆత్మగౌరవానికి విరుద్ధమని ఆమె పేర్కొన్నారు.

# యువ క్రీడాకారులకు జ్యోతి సురేఖ స్ఫూర్తిదాయకం

## శాప్ చైర్మన్ రవి నాయుడు.



అమరావతి ఏషియన్ గేమ్స్ 2026లో భారత మహిళల కాంపౌండ్ ఆర్చరీ జట్టుకు స్వర్ణ పతకం లభించిది. ఫైనల్లో చైనాను 238?234తో ఓడించి భారత్ ఘన విజయం సాధించింది. జట్టులో భాగమైన ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణి వెన్నం జ్యోతి సురేఖకు ఇది ఏషియన్ గేమ్స్లో 4వ స్వర్ణ పతకం. జ్యోతి సురేఖతో పాటు భారత మహిళల కాంపౌండ్ ఆర్చరీ జట్టులో భాగమైన చికితా తనపర్తి మరియు ప్రతికా ప్రదీప్ కు శాప్ చైర్మన్ అభినందనలు తెలిపారు.

అంతర్జాతీయ ఆర్చరీ వేదికపై జ్యోతి సురేఖ తన ప్రతిభతో భారతదేశం మరియు ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు. యువ క్రీడాకారులకు జ్యోతి సురేఖ స్ఫూర్తిదాయకమని అయన అన్నారు.

# కరీంనగర్ జిల్లాలో రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి

కరీంనగర్ జిల్లాలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందారు. జిల్లాలోని శంకరపట్నం మండలం అంబాలపూర్ క్రాస్ వద్ద రెండు లారీలు ఢీకొన్నాయి. ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి మరో లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు చనిపోయారు.

# గజ్వేల్ ఇంటికి ఎందుకు దూరం

మెదక్, సెప్టెంబర్ 30, తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలు నిత్యం కెసిఆర్ చుట్టూ తిరుగుతుంటాయి. అది వివాదం కావచ్చు.. నినాదం కావచ్చు.. ఎన్నిక కావచ్చు.. ఓటమి కావచ్చు.. గెలుపు కావచ్చు. కెసిఆర్ ప్రస్తావన లేకుండా.. కెసిఆర్ పేరు లేకుండా తెలంగాణ రాజకీయాలు ఇప్పట్లో సాగే పరిస్థితి లేదు. భవిష్యత్ కాలంలో కూడా ఇదే పరిస్థితి ఉంటుంది కావచ్చు. కెసిఆర్ సాజంగానే భారీతనాన్ని ఇష్టపడుతుంటారు. అప్పట్లో సుప్రీంకోర్టు జడ్జిగా ఉన్న ఎన్వి రమణ.. కెసిఆర్ ది పెద్ద చెయ్యి అని వ్యాఖ్యానించారు. ఆయన ఏం చేసినా సరే అలానే ఉంటుందని పేర్కొన్నారు. ఆయన మాటలకు తగ్గట్టుగానే కేసీఆర్ ఏం చేసినా సరే అలానే ఉంటుంది. అయితే కొన్ని విషయాలు మాత్రం కెసిఆర్ చేసిన భారీతనమే ఆయనకు ఇబ్బందిగా మారింది. వాస్తవానికి కెసిఆర్ ఇలా చేస్తారని.. ఇలాంటి విమర్శలు ఎదుర్కొంటారని గులాబీ పార్టీ నాయకులు కలలో కూడా ఊహించి ఉండరు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలకు ఎమ్మెల్యేలకు క్యాంపు ఆఫీసులు నిర్మించారు. ఇందులో కేసీఆర్ ప్రాతినిధ్యం వహించే గజ్వేల్ కూడా ఒకటి. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గజ్వేల్ ప్రాంతంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నిర్మించారు. ఆ క్యాంప్ ఆఫీస్ నిర్మించి ఇప్పటికీ దాదాపు తొమ్మిది సంవత్సరాలు దాటింది. ఇంతవరకు ఒక్కసారి కూడా అందులోకి ఆయన ప్రవేశించలేదు. కార్యాలయం ప్రారంభోత్సవంలో కూడా పాల్గొనలేదని అక్కడి ప్రజలు చెబుతున్నారు.. ఎంతో ఇష్టపడి కట్టించుకున్న క్యాంప్ ఆఫీస్ లోకి కెసిఆర్ ఎందుకు వెళ్లలేదనేది ఇప్పటికీ అంతుచిక్కని ప్రశ్న. వాస్తును విపరీతంగా నమ్మే కెసిఆర్ ఇలా చేయడం ఏంటో అర్థం కావడం లేదని అక్కడి ప్రజలు అంటున్నారు. ఇప్పుడంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఒకప్పుడు మాత్రం కేసీఆరే కదా ముఖ్యమంత్రిగా ఉంది.. పైగా ఆయన గజ్వేల్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్నారు. అలాంటప్పుడు క్యాంప్ ఆఫీస్ లో ఉండడానికి ఇబ్బంది ఏముందని కాంగ్రెస్ నాయకులు విమర్శిస్తున్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దాదాపు 350 కోట్లు ఖర్చుపెట్టి ప్రగతి భవన్ నిర్మించారు. ఆయన తక్కువసార్లు మాత్రమే ప్రగతి భవన్ లో ఉన్నట్టు తెలుస్తోంది. ఆయన అప్పుడప్పుడు మాత్రమే అందులో ఉండేవారు. ఎక్కువసార్లు ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో మాత్రమే ఉండేవారు. అది కూడా గజ్వేల్ ప్రాంతానికి చాలా దగ్గర. అయితే ఆయన ఎప్పుడు కూడా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కు హాజరు కాలేదు. పాత సెక్రటేరియట్లో బ్రహ్మాండమైన భవనాలు ఉన్నప్పటికీ.. కరోనా సమయంలో వాటిని పడగొట్టారు. నూతన సచివాలయం నిర్మించారు. దానికోసం భారీగాన్ని ఖర్చు పెట్టారని అప్పట్లో వార్తలు వచ్చాయి. సెక్రటేరియట్ కి కూడా ఆయన ఎక్కువసార్లు రాలేదని కాంగ్రెస్ నాయకులు అంటుంటారు. ఇప్పుడు గజ్వేల్ కి ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ కూడా.. ఆయన క్యాంప్ ఆఫీస్ కు రావడం లేదు.. ప్రజలను నేరుగా కలవడం లేదు. ఆయనకు అవసరమనుకుంటే తప్ప ప్రజలను కలవరని ఇక్కడి కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు.

# తల్లికి వైద్యం అందలేదని..

# వీల్‌చైర్‌లో ఎమ్మెల్యే ఇంటికి తీసుకెళ్లిన కొడుకు



మంచిర్యాల: ప్రభుత్వ ఆస్పత్రిలో తన తల్లికి సరైన వైద్యం అందడం లేదని ఆరోపిస్తూ ఓ కుమారుడు చేసిన పని స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అర్ధరాత్రి ఆస్పత్రి నుంచి తల్లిని వీల్‌చైర్‌లో కూర్చోబెట్టుకుని సుమారు 2 కిలోమీటర్లు తోసుకుంటూ ఎమ్మెల్యే ఇంటికి తీసుకెళ్లాడు. ఈ ఘటన మంచిర్యాలలో చోటుచేసుకుంది. మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం పులిమడుగుకు చెందిన భూక్యా బుజ్జి (55) కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నది. మంగళవారం అర్ధరాత్రి ఆమె ఆరోగ్యం ఒక్కసారిగా క్షీణించడంతో కుమారుడు భూక్యా రాజ్‌కుమార్ ఆమెను మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అర్ధరాత్రి కావడంతో ఆస్పత్రిలో సిబ్బంది అందుబాటులో లేకపోయారని రాజ్‌కుమార్ ఆరోపించాడు. తన తల్లి తీవ్ర అస్వస్థతతో బాధపడుతున్నా వైద్యం చేయాలని ఎంత వేడుకున్నా పట్టించుకోలేదని, బెడ్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ క్రమంలో ఆస్పత్రి సిబ్బంది తనపై దాడి చేశారని కూడా ఆరోపించాడు. దీంతో చేసేదేమీ లేక తల్లిని అదే వీల్‌చైర్‌లో కూర్చోబెట్టి ప్రభుత్వ ఆస్పత్రి నుంచి బయటకు వచ్చాడు. రాత్రి సమయంలో సుమారు 2 కిలోమీటర్లు వీల్‌చైర్‌ను తోసుకుంటూ మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు నివాసానికి చేరుకున్నాడు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ ఆస్పత్రి ఆర్ఎంవో శ్రీధర్ హుటాహుటిన ఎమ్మెల్యే నివాసానికి చేరుకున్నారు. బాధితులతో మాట్లాడి హామీ ఇచ్చిన అనంతరం బుజ్జిని తిరిగి ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. తల్లికి వైద్యం అందలేదని కుమారుడు అర్ధరాత్రి ఆస్పత్రి నుంచి ఎమ్మెల్యే ఇంటి వరకు వీల్‌చైర్‌లో తీసుకెళ్లిన ఘటన ప్రస్తుతం మంచిర్యాలలో చర్చనీయాంశంగా మారింది.

# రెండు కార్లు ఢీ ఒకరికి తీవ్రగాయాలు



వరంగల్ రాయపర్తి మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. హెచ్. పి బంక్ సమీపంలో వరంగల్-ఖమ్మం జాతీయ రహదారి పై ఎదురెదురుగా రెండు కార్లు ఢీ కొన్నాయి. ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. బాధితుడు పెద్ద వంగర మండలం అవతాపురం గ్రామానికి చెందిన వేముల సంతోష్(39) గా గుర్తించారు.

# సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో గంజాయి స్వాధీనం

## పరారీలో నిందితులు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో ఎస్ టీ ఎఫ్ పోలీసులు జరిపిన తనిఖీల్లో ప్లాట్ఫారం 10 లో 15.4కిలోల గంజాయి పట్టుబడింది. నిందితులు పోలీసులను చూసి గంజాయిని అక్కడే వదిలిపెట్టి పారిపోయినట్లు ఇన్ స్పెక్టర్ భిక్షపతి రెడ్డి తెలిపారు. స్టేట్ టాస్కోర్స్ బీ టీం ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించి రెండు బ్యాగుల గంజాయిని స్వాదీనం చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం సికింద్రాబాద్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించినట్లు పేర్కొన్నారు. దీని విలువ సుమారు 8లక్షలు ఉంటుందని వెల్లడించారు.

# వనపర్తి జిల్లా ఆసుపత్రిలో బాలింత మృతి

# బంధువుల అందోళన

వనపర్తి ప్రజా వైద్యశాలలో మంగళవారం నాడు కొత్తకోట మండలం అపరాలకు చెందిన భవ్య(24) అనే మహిళ నార్మల్ డెలివరీ ద్వారా బిడ్డకు జన్మనిచ్చింది. అయితే బ్లీడింగ్ అవుతుండగానే వైద్యులు జనరల్ వార్డుకు షిఫ్ట్ చేసినట్లు బంధువులు అంటున్నారు. జనరల్ వార్డులో వైద్యుల పర్యవేక్షణ లేక నిన్న సాయంత్రం భవ్య మృతి చెందిందని అరోపించారు. హాస్పిటల్ ఎదుట భవ్య కుటుంబసభ్యులు ఆందోళనకు దిగారు. బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు.

# నివారించగల ఇన్‌ఫెక్షన్లే వేలాది క్యాన్సర్ కేసులకు కారణం!

## -తెలంగాణలో పెరుగుతున్న ముప్పు..
## -టీకాలు, స్క్రీనింగ్‌లపై నిపుణుల హెచ్చరిక

**(హెచ్.ప్రతాప్)**

క్యాన్సర్ అనగానే జన్యుపరమైన కారణాలు, జీవనశైలి లోపాలు, పొగాకు వినియోగం వంటి అంశాలే ఎక్కువగా చర్చకు వస్తాయి. అయితే తాజాగా వెలువడిన అధ్యయనాలు మరో ఆందోళనకర వాస్తవాన్ని వెలుగులోకి తెచ్చాయి. సమయానికి టీకాలు, స్క్రీనింగ్‌లు, సరైన వైద్య చికిత్సల ద్వారా నివారించగల వైరస్‌లు, బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్లు కూడా వేలాది క్యాన్సర్ కేసులకు కారణమవుతున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

తాజాగా ప్రచురితమైన అంతర్జాతీయ అధ్యయనం ప్రకారం 2024లో భారత్‌లో నమోదైన దాదాపు 1.9 లక్షల క్యాన్సర్ కేసులు ఇన్‌ఫెక్షన్లకు సంబంధించినవిగా గుర్తించబడ్డాయి. ఈ కేసుల్లో అధిక భాగం హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్), హెచ్.పైలోరీ బ్యాక్టీరియా, హెపటైటిస్-బి, హెపటైటిస్-సి వైరస్‌లు, ఎప్‌స్టీన్-బార్ వైరస్ ప్రభావంతో సంభవించినవిగా తేలింది. వైద్య నిపుణుల అంచనా ప్రకారం తెలంగాణలో కూడా ఇలాంటి ఇన్‌ఫెక్షన్ల కారణంగా ప్రతి ఏడాది 6 వేలకుపైగా క్యాన్సర్ కేసులు నమోదయ్యే అవకాశం ఉంది.

ప్రత్యేకంగా మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌కు ప్రధాన కారణమైన హెచ్‌పీవీ వైరస్ రాష్ట్రంలో కీలక ఆరోగ్య సమస్యగా కొనసాగుతోంది. వ్యాక్సిన్ అందుబాటులో ఉన్నప్పటికీ అవగాహన లోపం కారణంగా అనేక మంది మహిళలు ముందస్తు పరీక్షలు చేయించుకోకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తోంది. తెలంగాణ క్యాన్సర్ బర్డెన్ ప్రొఫైల్-2026 ప్రకారం రాష్ట్రంలోని మహిళల్లో కేవలం 3.3 శాతం మాత్రమే సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకున్నారు. దీని ఫలితంగా అనేక కేసులు ముదిరిన దశలోనే బయటపడుతున్నాయని వైద్య నిపుణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మరోవైపు హెచ్.పైలోరీ బ్యాక్టీరియా దీర్ఘకాలికంగా కడుపులో వాపును కలిగించి గ్యాస్ట్రిక్ క్యాన్సర్‌కు దారితీస్తోంది. అలాగే హెపటైటిస్-బి, హెపటైటిస్-సి వైరస్‌లు కాలేయ క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా పెంచుతున్నాయి. ఈ ఇన్‌ఫెక్షన్లను ప్రారంభ దశలో గుర్తించి చికిత్స అందిస్తే క్యాన్సర్ ముప్పును గణనీయంగా తగ్గించవచ్చని వైద్యులు చెబుతున్నారు. హెపటైటిస్-బి వ్యాక్సినేషన్‌ను విస్తరించడం, యాంటీవైరల్ చికిత్సలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా కాలేయ క్యాన్సర్ భారాన్ని తగ్గించే అవకాశం ఉందని ప్రజారోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

తెలంగాణలో ప్రతి సంవత్సరం సుమారు 55 వేల నుంచి 60 వేల కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. రాష్ట్రంలో లక్ష జనాభాకు 125 క్యాన్సర్ కేసులు నమోదవుతుండగా, జాతీయ సగటు లక్షకు 110 కేసులుగా ఉంది. మహిళల్లో రొమ్ము క్యాన్సర్ అత్యధికంగా ఉండగా, పురుషుల్లో పొగాకు వినియోగంతో సంబంధం ఉన్న నోటి, తల-మెడ క్యాన్సర్లు ప్రధానంగా కనిపిస్తున్నాయి. జిల్లాల వారీగా హనుమకొండలో అత్యధిక క్యాన్సర్ సంభవాల రేటు నమోదవుతుండగా, హైదరాబాద్ రెండో స్థానంలో ఉంది.

ప్రపంచ ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం హెచ్‌పీవీ, హెచ్.పైలోరీ, హెపటైటిస్ వైరస్‌లు ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏడాది 20 లక్షలకుపైగా క్యాన్సర్ కేసులకు కారణమవుతున్నాయి. అందువల్ల టీకాకరణ విస్తరణ, ప్రజల్లో అవగాహన పెంపు, ముందస్తు స్క్రీనింగ్, త్వరిత నిర్ధారణ, సకాలంలో చికిత్స వంటి నివారణ చర్యలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని వైద్య వర్గాలు సూచిస్తున్నాయి. అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి వస్తున్నప్పటికీ క్యాన్సర్ నియంత్రణలో ముందస్తు నివారణే అత్యంత ప్రభావవంతమైన వ్యూహంగా నిపుణులు పేర్కొంటున్నారు. పాఠశాల స్థాయి నుంచే ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, హెచ్‌పీవీ మరియు హెపటైటిస్-బి టీకాల కవరేజీని పెంచడం, గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించడం ద్వారా వేలాది ప్రాణాలను కాపాడవచ్చని వారు పేర్కొంటున్నారు. సమాజం, ప్రభుత్వం, వైద్య వ్యవస్థ సమన్వయంతో పనిచేస్తే ఇన్‌ఫెక్షన్ సంబంధిత క్యాన్సర్ల భారాన్ని గణనీయంగా తగ్గించే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. క్యాన్సర్‌పై పోరాటంలో చికిత్స కంటే నివారణే అత్యంత ప్రభావవంతమైన ఆయుధమని వారు స్పష్టం చేస్తున్నారు.

# ప్రయాణికుల భద్రత కొరకు ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక చర్యలు



హైద్రాబాద్ (మెట్టు గూడ) సెప్టెంబర్ 30:ప్రయాణికుల భద్రత కొరకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు చిలుకలగూడా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జగన్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ నగరంలో రోజురోజుకు పెరుగుతున్న రద్దీని పుష్టిలో పెట్టుకొని బస్టాపుల్లో బస్టా ప్రయాణికులు బస్సుల కోసం వేచి చూస్తున్న తరుణంలో వారి భద్రత కొరకు ఈ ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా మెట్టు కూడా బస్ స్టాప్ లో చేపడుతున్న చర్యలపై ఆయన మీడియాతో మాట్లాడుతూ తన పరిధిలోని ఆయా బస్టాపుల్లో బస్సులు వచ్చిపోయే క్రమంలో ప్రయాణికులు రోడ్లపై వెళ్లకుండా బస్సులు ఎక్కే విధంగా ప్లాస్టిక్ బోలాడ్స్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు వీటిని ఏర్పాటు చేయడం వల్ల బస్టాపుల్లో ఆటోలు కానీ ఇతర వాహనాలు కానీ నిలపడానికి వీలు ఉండకుండా పోగా ప్రయాణికులు కూడా సురక్షితంగా బస్సులు ఎక్కడానికి వీలు కలుగుతుందన్నారు ఒకవేళ ఎవరైనా అధిగమించి బస్సులు వెళ్లే దారిలోకి వచ్చినట్లయితే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు

# గాంధీ హాస్పిటల్ ఆవరణలో పేదలకు అన్నదాన కార్యక్రమం




హైద్రాబాద్ సెప్టెంబర్ 30 హెయిల్ టాటా మణి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ సీఈఓ డాక్టర్ కాకుమాను లూర్దు జ్యోతి పోస్టినా ఫౌండేషన్ చైర్మన్ సీఈఓ. డాక్టర్ కాకుమాను లూర్దు జ్యోతి పిల్లర్ మాత ఫౌండేషన్ చైర్మన్ సీఈఓ డాక్టర్ పోలంకి జగదీష్ కుమార్ మూడు సంస్థలు జనహిత ట్రస్టు ద్వారా సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్ ఆవరణలో అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ కాకుమాను లూర్దు జ్యోతి, రాశి, భాగ్యలక్ష్మి లు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కాకుమాను లూర్దు జ్యోతి మాట్లాడుతూ చాలి చాలని అర్థాకలితో బాధపడే వారికి కనీసం ఒకపుట నైనా కడుపునిండా భోజనం పెట్టాలన్నదే మా సంస్థల ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎల్బీనగర్ ప్రెసిడెంట్ పుల్ల కవిత. జీడిమెట్ల ప్రెసిడెంట్ జి రాజు, పోలంకి మేరీఉషారాణి, దీ=.వెంకటరమణ, శ్రీలక్ష్మి, జై కృష్ణ, వి. జోస్ఫిన్,నా. వేణుగోపాల్, =.కుమారస్వామి, డి నరసింగరావు. తదితరులు పాల్గొన్నారు.

# వయసుకు వయసు కు తోడు... తల్లిదండ్రులకు ప్రేమను పంచండి

## నేడు అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా సాయి చౌదరితో ప్రత్యేక కథనం...,





వికారాబాద్ సెప్టెంబర్ 30: చిన్ననాటి నుండి బిడ్డల ఆలనాపాలనా చూసి తీరా మలి వయసుకు చేరుకునేసరికి అదే బిడ్డల చేతుల్లో చిత్కారాలు ఎదుర్కొనే ముసలివారు మన చుట్టూ చాలా మందే ఉన్నారు. అంతేకాదు మరి కొందరు బిడ్డలైతే తల్లిదండ్రులను ఏకంగా బ్రతికుండగానే బస్టాండ్లో వదిలేస్తూ ఉంటారు. ఇలాంటి బాధ కలిగించే ఘటనలు మన సమాజంలో కోకొల్లలు. ఇక మరికొందరేమో తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాచుకుని ఉంటారు. అయితే వృద్ధాప్యంలో మీకు కావలసింది ఏమిటి అని మళ్లీ వయసు వారిని పలకరిస్తే వచ్చే సమాధానం మాత్రం సమయానికి నాలుగు మెతుకులు పెట్టి కాస్త ప్రేమగా పలకరిస్తే చాలు అని. అది నిజమేగా, ఆ వయసులో వారిని అంతకన్నా ఆనందపరిచే అంశం మరొక మరొకటి ఉండదు కదాఅని వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి అన్నారు. నేడు అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ సందర్భంగా సాయి చౌదరితో ప్రత్యేక కథనం...,

మరి అలాంటి చిన్న చిన్న కోరికలకే సంతృప్తి పడే మన ఇంటి పెద్దలను జాగ్రత్తగా కాపాడుకోవాలంటే కేవలం ప్రేమ మాత్రమే అందిస్తే చాలదు, వారి ఆరోగ్యం కాపాడుకోవటం ముఖ్యమే. అరవై దాటాక ఆ పెద్దలు చిన్నపిల్లల కిందనే లెక్క. వారికి అది రెండో బాల్యము! పెద్దయ్యే వరకు బిడ్డను ఎలా జాగ్రత్తగా పెంచుతామో, వీరిని అంతే జాగ్రత్తగా సంరక్షించాలి. అందుకే మలి వయసు వారికి తోడుగా ఎలా మసులుకోవాలో తెలుసుకోండి! అని వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి అన్నారు.

**పదవీ విరమణ సంకేతం కాదు**

మన జీవన పరిస్థితులు, వైద్య సదుపాయాలు మెరుగవుతున్న కొద్దీ ఆయుప్రమాణము మెరుగవుతుందని కొన్ని రకాల అధ్యయనాలు చెప్తున్నాయి. ఒకరకంగా వైద్య రంగంలో సాధించిన పురోగతి ఎందుకు కారణము. అందుకే ఒకప్పుడు పదవీ విరమణ అంటే మళ్ళీ వయసు కిందకే లెక్క పెట్టేవారు. కానీ ఇప్పుడు పదవీ విరమణ అంటే జీవితంలో మరో దశకు శ్రీకారం చుట్టినట్లుగా భావిస్తున్నారు. అయితే ఆయుప్రమాణము పెరగటం మాత్రమే కాదు. వ్యాధుల వలలో ఇక్కట్లను అనుభవించే కాలము ఈ వయసుదేనని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి అని సాయి చౌదరి పేర్కొన్నారు.

**తొందర పెట్టకండి**

పెద్దవాళ్లు ఏ పనులు చేస్తున్నా సరే, వారిని తొందర పెట్టకండి. 60 దాటాక వారిలో చురుకుతనం కాస్త తగ్గుతుంది. ఏదైనా నెమ్మదిగా చేస్తుంటారు. పూర్వం లాగా చకచగా చేయలేరు. కంగారు పెడితే పని సరిగ్గా పూర్తి చేయలేక అసౌకర్యానికి గురవుతారు. పైగా ఆ వయసులో అనారోగ్య సమస్యల వల్ల కొన్ని పనులు ఆశలు చేయలేరు. ఈ విషయాలన్నీ అర్థం చేసుకుని మెల గాలి తప్ప, అన్ని వేలకు పూర్తి కావాలని వారికి హుకుం జారి చేయకూడదు. అవసరమైతే మన పెద్దవాళ్ల పనులు మనమే చేసి పెట్టాలి. వీలైనంతవరకు వారికి ఎక్కువ పని అప్ప చెప్పకపోవటమే మంచిది. ఒకవేళ చెప్పిన వారిని తొందర పెట్టకూడదు.

**ప్రేమను పంచండి**

ఎంతకాలం అనుభవించినా, ఇంకా యవ్వనంలోనే ఉన్నామన్న భావన కలిగించే మహత్యం కేవలం ప్రేమకే ఉంది. ప్రేమను స్వీకరించడమే కాదు ఇవ్వటంలో కూడా ఆనందమే ఉంది. ప్రేమ భావంఉత్సాహాన్నిస్తుంది. అందుకే మలి వయసులో పెద్దలతో కుటుంబ వివాదాల జోలికి వెళ్లకపోవటమే మంచిది. ఈర్ష, ద్వేషము, అసూయ వంటి వాటికి దూరంగా ఉండి మీ తల్లిదండ్రులకు ప్రేమను పంచండి. మీ పిల్లలకు కూడా వారితో ఎలా నడుచుకోవాలో నేర్పించండి. కన్న బిడ్డలుగా మనం వారికి తగిన గౌరవం ఇవ్వకపోతే మన పిల్లలు,భార్య కూడా వారికి గౌరవం ఇవ్వ ఇవ్వరు. అందుకే మనల్ని కనిపెంచి పెద్ద చేసిన మాన తల్లిదండ్రుల పట్ల కడవరకు ప్రేమగా మెలగాలి. ఆ వయసులో వారికి చాదస్తం ఉంటుంది. కొంతమంది అయితే ప్రతిదానికి ఏదో ఒకటి మాట్లాడుతూ ఉంటారు. పదేపదే గతాన్ని గుర్తు చేసే వాక్యానాలు చేస్తారు. ఎంత చేసినా ఇంకా చేయాలంటారు. అలాంటి సందర్భాలలో సహనం కోల్పోవడం సహజం. వారి మీద అరిచేస్తుంటారు. అందుకే పెద్దవారితో మాట్లాడేటప్పుడు, సేవలు చేసేటప్పుడు ఓపిక చాలా అవసరం. మీరు చిన్నప్పుడు చేసిన అల్లరికి మీ అమ్మ ఎంతో సహనంగా ఓపికగా ఉంటూ మిమ్మల్ని పెంచింది కదా. ఇది కూడా అలాంటిదే. అంతటి సహనము ఓపిక మీరు కూడా తెచ్చుకోవాలి. ఆఫీసుకు వెళ్లేటప్పుడు, వచ్చాక మధ్యలో ఒకసారి వారిని ప్రేమగా పలకరిస్తే వారు చాలా ప్రశాంతంగా ఉంటారు . పైగా వారికి దిగాలు అనేది ఉండదు అని సాయి చౌదరి అన్నారు

**పండుటాకులకు "ఆత్మీయ" నీడ**

జీవితంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటూ ఆయా రంగాలలో ఎంతో అనుభవం గడించిన వృద్ధుల తమ అనుభవాలను కష్టసుఖాలను పంచుకునేందుకు వేదికవుతున్నది. ఇక్కడికి వచ్చే వారిలో ప్రధానంగా ప్రభుత్వ మాజీ ఉద్యోగులు, కార్మికులు, వ్యాపార సంస్థల్లో పని చేసిన వారు, వ్యవసాయంలో ఆరితేరిన వారు, ఒకప్పటి కవులు, రచయితలు, కళాకారులు ఉంటున్నారు. వీరు రోజంతా కబుర్లు చెప్పుకుంటూ కాలక్షేపం చేస్తారు. ఇక్కడికి వచ్చి సమ వయస్కులతో గడపటం వల్ల తమ కష్టాలను మరిచిపోతున్నామని చెబుతున్నారు.

డే కేర్ సెంటర్ పండుటాకులకు చల్లని నీడలా మారింది. జిల్లా కేంద్రంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భవనములో అన్ని రకాల దినపత్రికలు, క్రీడా పరికరాలు అందుబాటులో ఉండటంతో పాటు సమ వయస్కులతో కబుర్లు చెప్పుకునే అవకాశం ఉండటంతో వృద్ధులకు మంచి కాలక్షేపమవుతుంది. అంతేకాదు పిల్లల ఆదరణ కరువైన పెద్దల్లో మనోధైర్యం నింపుతుంది. జీవితంలో ఎక్కువ సమయము పిల్లల ఉన్నతికే పాటుపడ్డారు. ప్రస్తుతము వృద్ధాప్యానికి చేరారు. వీరిలో చాలామంది పరిస్థితి దయనీయంగా మారింది. వృద్ధులను పిల్లలు పట్టించుకోకపోవడంతో నిరాదరణకు గురవుతున్నారు. ఇది ఆందోళనకర పరిణామం. కొందరు ఉద్యోగం, ఉపాధి కోసం విదేశాలలో ఉంటే, ఇక్కడ ఉంటున్నటువంటి తల్లిదండ్రులకు ఒంటరితనం తప్పడం లేదు. ఇలాంటి వయోవృద్ధుల ఇబ్బందులను దూరం చేయాలనే లక్ష్యముతో డే కేర్ సెంటర్లు ఏర్పాటుకు ప్రభుత్వము నిర్ణయించింది. జిల్లాకు ఒకటి చొప్పున మంజూరు చేసినారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వికారాబాద్ లో ఈ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి మాట్లాడుతూ ఇంట్లో ఒంటరిగా జీవనం సాగిస్తున్న వారికి డే కేర్ సెంటర్ తో ప్రయోజనం చేకూరుతుందని, కొందరు కుమారులు, కుమార్తెల వద్ద ఉంటున్నారని, కుటుంబీకులు ఉద్యోగాలకు, వారి పిల్లలు పాఠశాలలకు వెళితే సాయంత్రం వరకు ఇంట్లో ఒంటరిగా ఉండాల్సిన పరిస్థితి. డే కేర్ సెంటర్ కు వెళితే అక్కడ సాయంత్రం వరకు కాలక్షేపము చేసేందుకు వీలు ఉంటుందని సాయి చౌదరి తెలిపారు.

డే కేర్ సెంటర్లలో చేరాలంటే ముందుగా పేర్ల నమోదు చేసుకోవలసి ఉంటుంది. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చేరేందుకు అర్హత కల్పిస్తారు. సెంటర్లో వంటగది ఉంటుంది. నమోదైన వారికి ఒక పూట భోజనము అందిస్తామని, ఉదయము పూట రాగి జావ గాని, పండ్లు గాని, టీ గాని, బిస్కెట్లు గాని, ఉప్మా వంటివి అందిస్తున్నామని సాయి చౌదరి తెలిపారు. విశాలమైన హాలుతోపాటు, క్యారమ్స్ వంటి ఆట వస్తువులను ఏర్పాటు చేస్తామని ఆధ్యాత్మిక, సాహిత్య, దినపత్రికలతో కూడిన గ్రంథాలయం ఉంటుందని సాయి చౌదరి తెలిపారు. కావున వయోవృద్ధులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవలసిందిగా కోరారు.

# ధ్రువపత్రాల అప్‌లోడ్‌లో తప్పులకు తావివ్వొద్దు

**ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలి**

**బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ధ్రువపత్రాలు స్వీకరించాలి: సీఈఓ సుదర్శన్‌రెడ్డి**



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం, సెప్టెంబరు 30:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా ఇంటింటికీ వెళ్లి ధ్రువపత్రాలను స్వీకరించిన వెంటనే ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈఓ) సుదర్శన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అప్‌లోడింగ్‌లో ఎలాంటి తప్పులు జరగకుండా పకడ్బందీగా, వేగవంతంగా ప్రక్రియను నిర్వహించాలని సూచించారు.

బుధవారం కూకట్‌పల్లి మండలంలోని ప్రగతినగర్ ప్రాంతంలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలిసి సీఈఓ పరిశీలించారు. ఓటు నిర్ధారణ, ఎన్నికల సంఘం నిర్దేశించిన ధ్రువీకరణ పత్రాల స్వీకరణ, క్షేత్రస్థాయిలో అందిస్తున్న సహాయం, రికార్డుల పరిశీలన, ధ్రువీకరణ ప్రక్రియలను ఆయన స్వయంగా పరిశీలించారు. బీఎల్ఓలు తప్పనిసరిగా ఇంటింటికీ వెళ్లి ధ్రువీకరణ పత్రాలను స్వీకరించాలని, వారితోపాటు సూపర్‌వైజర్లు కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు.

ధ్రువపత్రాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని బీఎల్ఓలకు సూచించారు. బీఎల్ఓలు ధ్రువపత్రాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్న విధానాన్ని సీఈఓ స్వయంగా పరిశీలించారు. ఎక్కువగా ఏ ధ్రువీకరణ పత్రాలను సమర్పిస్తున్నారని బీఎల్ఓలను అడగగా.. ఎస్ఎస్‌సీ మెమో, పాస్‌పోర్టు ఎక్కువగా అందిస్తున్నారని వారు వివరించారు.

జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనల మేరకు పకడ్బందీగా, పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలని ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, సూపర్‌వైజర్లు, బీఎల్ఓలను సీఈఓ ఆదేశించారు. అర్హులైన ఓటర్ల వివరాలు క్రమపద్ధతిలో నమోదయ్యేలా, ధ్రువీకరణ పత్రాల పరిశీలనలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసేందుకు అవసరమైన సిబ్బందిని నియమించి.. రోజువారీ లక్ష్యాలు, ప్రామాణిక విధానాలు, సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో పనులు చేపట్టాలని ఆదేశించారు. హియరింగ్ నిర్వహణ, దరఖాస్తుల పరిశీలన, అభ్యంతరాల పరిష్కారం తదితర అంశాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, నిబంధనల ప్రకారం పారదర్శకంగా, సమర్థవంతంగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.

కార్యక్రమంలో కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మయాంక్‌సింగ్, కూకట్‌పల్లి తహసీల్దార్ అశోక్, డిప్యూటీ కమిషనర్, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, సూపర్‌వైజర్లు, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి-ఖమ్మం రూట్‌లో ప్రయాణికులకు ఆర్టీసీ శుభవార్త

## ఎక్స్‌ప్రెస్ చార్జీకే డీలక్స్ బస్సుల్లో ప్రయాణం

## ప్రతి 8 నిమిషాలకు ఖమ్మంకు బస్సు..

## డీలక్స్ ఛార్జీ రూ.120కి తగ్గింపు



**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 30 :** సత్తుపల్లి నుంచి ఖమ్మం వెళ్లే ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ శుభవార్త అందించింది. ప్రయాణికుల సౌకర్యార్థం సత్తుపల్లి-ఖమ్మం రూట్‌లో నడిచే డీలక్స్ బస్సుల్లో ఎక్స్‌ప్రెస్ చార్జీతోనే ప్రయాణించే అవకాశం కల్పించినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ తెలిపారు.

బుధవారం నుంచి ఈ విధానం అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు డీలక్స్ బస్సుల్లో సత్తుపల్లి-ఖమ్మం మధ్య ఛార్జీ రూ.130 ఉండగా, ఇకపై రూ.120గా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ రూట్‌లో మొత్తం 10 డీలక్స్ బస్సులను నడుపుతున్నామని, సత్తుపల్లి నుంచి ఖమ్మంకు ప్రతి 8 నిమిషాలకు ఒక బస్సు అందుబాటులో ఉండేలా ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. మొత్తం 99 ట్రిప్పులు నడుస్తున్నాయని తెలిపారు.

ఇతర రూట్లలోనూ అదనపు సర్వీసులు

ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సత్తుపల్లి-విజయవాడ రూట్‌లో ప్రతి 20 నిమిషాలకు ఒక బస్సు నడిచేలా ఏర్పాట్లు చేసినట్లు డిపో మేనేజర్ తెలిపారు.

సత్తుపల్లి-అశ్వారావుపేట రూట్‌లో ప్రస్తుతం ఉన్న సర్వీసులకు అదనంగా 6 ట్రిప్పులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విద్యార్థులు, ప్రయాణికుల సౌకర్యార్థం సత్తుపల్లి-అంకంపాలెం రూట్‌లో సాయంత్రం 6 గంటలకు అదనపు ట్రిప్పు నడుపుతున్నట్లు తెలిపారు.

అదేవిధంగా సత్తుపల్లి నుంచి ఏలూరుకు రెండు అదనపు సర్వీసులు, సత్తుపల్లి-అంకంపాలెం-ములకలపల్లి-పాగళ్లపల్లి-బూర్గంపాడు మీదుగా భద్రాచలానికి కొత్త పల్లెవెలుగు సర్వీస్ ప్రారంభించినట్లు వెల్లడించారు.

సత్తుపల్లి నుంచి లంకపల్లి, నీలాద్రి మీదుగా కొత్తగూడెంకు కూడా నూతన సర్వీస్ ఏర్పాటు చేసినట్లు గురిజాల లక్ష్మీనారాయణ తెలిపారు. ప్రయాణికులు ఆర్టీసీ కల్పించిన ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఈ సందర్భంగా డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణతో పాటు అసిస్టెంట్ మేనేజర్ జి. రజిత పాల్గొన్నారు.

# శ్రీశైల... దేవస్థానంలో చెంచుగిరిజనులకు ఉచిత స్పర్శదర్శనం



శ్రీశైలం... ప్రతీ నెలలోనూ ఒకరోజున అనగా ప్రతీ నెలలో చివరి బుధవారం రోజున చెంచుగిరిజనులకు ప్రత్యేకంగా ఉచిత స్పర్శదర్శనం కల్పించాలని నిర్ణయించడం జరిగింది. ఇందులో భాగంగా 259 మంది చెంచు గిరిజన భక్తులకు శ్రీస్వామివార్ల ఉచిత స్పర్శదర్శనం మరియు అమ్మవారి దర్శనం కల్పించబడింది. స్థానిక చెంచుగూడెములతో పాటు నంద్యాల జిల్లా నుంచి 45 మంది, మార్కాపురం జిల్లాలోని 104 మంది చెంచు భక్తులు, మాచర్ల నుండి 110 మంది చెంచు గిరిజనులు స్పర్శదర్శనాన్ని చేసుకోవడం జరిగింది. దర్శనానంతరం చెంచు గిరిజన భక్తులందరికీ దేవస్థాన అన్నపూర్ణా ప్రసాదవితరణ భవనంలో అన్నప్రసాదాలు ఏర్పాటు చేయబడ్డాయి. కాగా చెంచుగిరిజన భక్తులు సంప్రదాయబద్ధంగా తప్పెట వాయిద్యాలతో, చెంచు నృత్యాలతో దర్శనానికి విచ్చేశారు. వారికి ఉమారామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద సిబ్బంది ఆహ్వానం పలికారు. శ్రీస్వామివారి ఉచిత స్పర్శదర్శనానికి చెంచుగిరిజన భక్తులను ఎంపిక చేయడంలో స్థానిక ఐ.టి.డి.ఏ ప్రాజెక్టు అధికారి వారి సహకారాన్ని తీసుకోవడం జరిగింది.

# ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులకు అస్వస్థత.....



**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 30:** ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులకు అస్వస్థత అయిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం ఉప్పల చిలక గ్రామం లోని ప్రభుత్వ యూపియస్ పాఠశాల లో ఫుడ్ పాయిజన్ తో ఆరుగురు విద్యార్థులకు వాంతులు , కడుపు నొప్పి తో అస్వస్తత కు గురి అయ్యారు. బుధవారం ఉదయం పదిన్నరకు పల్లి చట్నీ తో ఉప్మా , మధ్యాహ్నం పన్నెండు గంటలకు అన్నం తో పాటు సాంబార్ ఎగ్ తిన్నారని ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థులు ఆడుకుంటూ ఉండగా స్రవంతిక, మనోజ్ కుమార్, నవీన్, శివ కేశవ, లక్ష్మి నారాయణ, ఉదయశ్రీ అనే విద్యార్థులు ఒక్కసారిగా వాంతులు చేసుకుని కడుపునొప్పి తో తీవ్ర అస్వస్థత కు గురి అయ్యారు. వెంటనే ఉపాధ్యాయులు స్థానికులు అస్వస్థత కు గురి అయిన విద్యార్థులను ఆటోలో పెనుబల్లి ఏరియా హాస్పిటల్ కు తరలించారు. లంక సాగర్ పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ కిరణ్ విద్యార్థులకు చికిత్స అందించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడ గా ఉందని తెలిపారు. దీనిపై మండల విద్య శాఖ అధికారి మోహన్ రావు విచారణ చేపట్టారు.

# పౌర హక్కులపై అవగాహన పెంచుకోవాలి

## పిల్లలకు ఉన్నత విద్య అందించడమే హక్కుల సాధనకు మార్గం

**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 30:** తెలంగాణ ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పౌర హక్కుల అవగాహన కార్యక్రమంలో భాగంగా పెనుబల్లి మండలం అడవిమల్లెల గ్రామపంచాయతీ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ వీరభద్ర నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వీఎం బంజర్ ఎస్ఐ షాకీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.



ఈ సందర్భంగా ఎస్ఐ షాకీర్ మాట్లాడుతూ రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కులను పూర్తిస్థాయిలో పొందాలంటే పిల్లలను బాధ్యతగా చదివించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. యువత వివిధ వ్యసనాలు, సామాజిక రుగ్మతలకు బలవుతున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారు పెడదారి పట్టకుండా సన్మార్గంలో నడిచేలా చూడాలని కోరారు. పిల్లల చదువుల విషయంలో తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

తహసీల్దార్ వీరభద్ర నాయక్ మాట్లాడుతూ సమాజంలో వివక్షకు గురయ్యే వారు తమకు రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకుని న్యాయం పొందవచ్చన్నారు. సమస్యలు ఎదురైతే తహసీల్దార్ కార్యాలయాన్ని లేదా పోలీస్ శాఖను సంప్రదించి న్యాయం పొందాలని సూచించారు. పిల్లలను బాధ్యతగా ఉన్నత చదువులు చదివించి ప్రయోజకులుగా తీర్చిదిద్దడం ద్వారా రాజ్యాంగ హక్కులను మరింత సమర్థవంతంగా వినియోగించుకోగలరని తెలిపారు.

ఈ కార్యక్రమంలో హాస్టల్ సంక్షేమ అధికారులు బజ్జూరు వెంకటేశ్వరరావు, తిరుపతమ్మ, అడవిమల్లెల గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ తేళ్ల ఆనందరావు, మాజీ సర్పంచ్ మందడపు అశోక్‌కుమార్, జీపీఓ బేబీ, గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్‌తో పాటు గ్రామస్తులు పులపాక వెంకటేష్, చిల్లిముంత కృష్ణ, జొన్నలగడ్డ నాగేశ్వరరావు, పులపాక రవి, కంటెపూడి రవీందర్, జొన్నలగడ్డ సునీత, జొన్నలగడ్డ నరసమ్మ, చిన్న నరసింహ, పెద్ద నరసింహ, జొన్నలగడ్డ సత్యం, కొంగల మోహన్‌రావు, కొంగల కృష్ణ, కొంగల గోపి, కొంగల వెంకటేశ్వరరావు, మోదుగు రాములు, నాగేశ్వరరావు, జొన్నలగడ్డ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్‌లో 'పౌర హక్కుల దినోత్సవం'..

## బాధితులకు అండగా ఉంటామని అధికారుల హామీ!




**కూకట్పల్లి (ప్రజాబలం ) సెప్టెంబర్ 30 :** తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు బాలానగర్ తహసీల్దార్ ఆధ్వర్యంలో బుధవారం రాజు కాలనీ కమ్యూనిటీ హాల్‌లో 'పౌర హక్కుల దినోత్సవం' (సివిల్ రైట్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహించారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) నాగమణి నేతృత్వంలో నిబంధనల ప్రకారం జరిగిన ఈ కార్యక్రమంలో బాలానగర్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) మనోహర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, స్థానిక దళిత నాయకులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన. సమస్యల పరిష్కారం ఈ సందర్భంగా ఆర్ఐ నాగమణి మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ చట్టాలు, పౌర హక్కుల పరిరక్షణపై ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. దళితులు, వెనుకబడిన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఫిర్యాదులను స్వీకరించి, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు రెవెన్యూ శాఖ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. అలాగే, బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసులకు సంబంధించిన సమగ్ర వివరాల నివేదికను వెంటనే అందజేయాలని ఈ సందర్భంగా పోలీస్ అధికారులను ఆమె కోరారు.

అస్పృశ్యత నివారణే లక్ష్యం:

సమాజంలో అసమానతలు, అస్పృశ్యత నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. బాధితులకు తగిన న్యాయం చేయడంతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అందుబాటులో ఉన్న చట్టపరమైన అవకాశాలపై అధికారుల బృందం స్థానికులకు సంపూర్ణ అవగాహన కల్పించింది.

# రూ.40 లక్షలు విలువైన సింహ, గజ వాహనాలు విరాళం

శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయానికి హైదరాబాద్ కు చెందిన దాతలు పి వి లక్ష్మీ రెడ్డి సింహ వాహనం, పి. వి.దివ్య ప్రియాంక గజ వాహనాన్ని విరాళంగా అందజేశారు.దాదాపు రూ. 40 లక్షలు విలువ చేసే బంగారు పూత పూసిన రెండు వాహనాలను ఆలయ స్పెషల్ గ్రేడ్ డెప్యూటీ ఈవో వరలక్ష్మికి అందించారు.

# ఆరోపణలపై ఇన్‌క్రెడిబుల్ ఇండియా ప్రాజెక్ట్స్ వివరణ

### వినియోగదారుల ప్రయోజనాల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని వెల్లడి

### వ్యాపార కార్యకలాపాలు, వినియోగదారుల సమస్యల పరిష్కారానికి అనుసరిస్తున్న విధానాలపై సంస్థ వివరణ

**హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, సెప్టెంబర్ 30, 2026: ఇన్‌క్రెడిబుల్ ఇండియా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపై వచ్చిన వివిధ ఆరోపణలపై వివరణ ఇచ్చేందుకు, అలాగే తమ వ్యాపార కార్యకలాపాలు మరియు వినియోగదారులకు సంబంధించిన అంశాలపై సంస్థ వైఖరిని వెల్లడించేందుకు హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఈరోజు మీడియా సమావేశం నిర్వహించింది.




ఈ సందర్భంగా ఇన్‌క్రెడిబుల్ ఇండియా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన లీగల్ & కార్పొరేట్ అఫైర్స్ విభాగం ప్రతినిధి శ్రీమతి గీతా జయదీప్ మీడియాను ఉద్దేశించి మాట్లాడారు. సంస్థకు సంబంధించి ప్రస్తావ-నకు వచ్చిన అంశాలపై సంస్థ వైఖరిని ఆమె వివరించారు.

మీడియా సమావేశంలో సంస్థ తన వ్యాపార కార్యకలాపాలు, అనుసరిస్తున్న విధానాలపై వివరాలను వెల్లడించింది. అలాగే వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు సంస్థ తీసుకుంటున్న చర్యలను వివరించింది.

వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సంస్థ కట్టుబడి ఉందని, వారి సమస్యలకు తగిన పరిష్కారాలను అందించేందుకు కృషి చేస్తున్నామని సంస్థ తెలిపింది.

వినియోగదారులకు అందుబాటులో ఉండటం, వారి సమస్యలను బాధ్యతాయుతంగా పరిష్కరించడం తమకు ముఖ్యమని యాజమాన్యం పేర్కొంది.

**సంస్థ వైఖరి**

ఇన్‌క్రెడిబుల్ ఇండియా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వినియోగదారులకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించేందుకు వారితో నేరుగా సంప్రదింపులు కొనసాగిస్తామని పునరుద్ఘాటించింది.

వినియోగదారుల నుంచి వచ్చిన సమస్యలను పరిశీలించి, ఒక్కో కేసును దాని పరిస్థితులకు అనుగుణంగా పరిష్కరించేందుకు సంస్థ కృషి చేస్తుందని తెలిపింది.

వినియోగదారులకు సంబంధించిన అంశాలను బాధ్యతాయుతంగా నిర్వహించడంతో పాటు, వారి ప్రయోజనాలను పరిరక్షించేందుకు సంస్థ కట్టుబడి ఉందని మరోసారి స్పష్టం చేసింది.

**ఇన్‌క్రెడిబుల్ ఇండియా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ గురించి**

ఇన్‌క్రెడిబుల్ ఇండియా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ రియల్ ఎస్టేట్ రంగంలో ప్రాపర్టీ మరియు భూమికి సంబంధించిన అభివృద్ధి కార్యకలాపాల్లో నిమగ్నమై ఉన్న సంస్థ.

మీడియా సంప్రదింపుల కోసం
ఇన్‌క్రెడిబుల్ ఇండియా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్
RSVP: 9908621701

# సోషల్ మీడియా ద్వారా బీఆర్ఎస్ పార్టీ గొంతుకను ప్రజల్లోకి తీసుకెళ్తున్న మన పి సురేష్



**అందోల్ నియోజకవర్గంల ప్రతినిధి సెప్టెంబర్ 29 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** మునిపల్లి మండలం సోషల్ మీడియా కన్వీనర్, పి, సురేష్, బిఆర్ఎస్ పార్టీ కోసం నిరంతరం కష్టపడుతూ, సోషల్ మీడియా వేదికగా, పార్టీ కార్యక్రమాలను, ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, ముందుండే నిబద్ధత కలిగిన నాయకుడు, పి, సురేష్, పార్టీ సిద్ధాంతాలపై అంచలంచలమైన విశ్వాసంతో, తెలంగాణ ఉద్యమ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి, శ్రీ కేసీఆర్, పై అపారమైన అభిమానం కలిగి ఉంటూ, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, సోషల్ మీడియాలో తనదైన శైలిలో నిరంతరం కృషి చేస్తున్నారు, పార్టీ కార్యక్రమాలు, నాయకుల సేవా కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, మరియు బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన ప్రతి అంశాన్ని, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరవేయడంలో, ఎప్పుడూ ముందుండే పి, సురేష్, ఆయనను, బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, ఆయనను కలిసి అభినందించారు

# ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం మండల స్థాయిక్రీడా లు మర్పల్లి విద్యాధికారి బి అశోక్

**వికారాబాద్ నియోజకవర్గం సెప్టెంబర్ 30(ప్రజా బలం) వికారాబాద్ జిల్లా:**మర్పల్లి మండలంప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకోసం మండల స్థాయి క్రీడా పోటీలను మండల విద్యాధికారిబిఅశోక్ ,ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలోని నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులకు క్యారం బోర్డ్ కప్పగంతులు మ్యూజికల్ చైర్ రన్నింగ్ వంటి పలు రకరకాల ఆటల పోటీలను





నిర్వహించారు ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యం వెలికి తీసేందుకు పట్టుదల సహనం ఓర్పు ఉంటే చాలు వారిలో ఉన్న కసి పట్టుదల విజయానికి నాంది అవుతుందని తెలిపి విద్యార్థులకు పలు రకాల సలహాలు సూచనలు ఇస్తూ చైతన్యపరిచిఉత్సాహపరిచారూ ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ మర్పల్లి కలాన్ హెచ్ఎం ఇన్చార్జ్ పండరీ మరియు జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ మర్పల్లి కలాన్ ఇన్చార్జి హెచ్ఎం రాజేశ్వర్ మర్పల్లి మండల్ స్పెషల్ ఎడ్యుకేషన్ లక్ష్మణ్ , ఎంఈఓ బి అశోక్ ,సి ఆర్ పిమల్లేశం పాల్గొనడం జరిగింది

# స్వచ్ఛతే సంకల్పం పరిశుభ్రత లక్ష్యం సర్పంచ్ జైపాల్ నాయక్



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 29 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** చౌటకూర్ మండలం బొమ్మరెడ్డిగూడెం, గ్రామంలో గల గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో, స్వచ్ఛతహే సేవ, శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు, గ్రామాన్ని పరిశుభ్రంగా ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంతో, ఈ కార్యక్రమం చేపట్టారు, విద్యార్థులు తమ పరిసర ప్రాంతాలను, పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సర్పంచి జైపాల్ నాయక్



అన్నారు, గౌ" డాక్టర్ సుధాకర్ నాయక్,( ఐ ఆర్ ఎస్ ) ఆదాయం పన్ను శాఖ కమిషనర్, ఆదేశానుసారం, బొమ్మ రెడ్డి గూడెం 17, వారం శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు, గ్రామ సర్పంచ్, జైపాల్ నాయక్, మాజీ కౌన్సిలర్ మోహన్లాల్, జీవ వైవిధ్య పరిరక్షణ కమిటీ నెంబర్ మూడ్ శివాజీ, సంతోష్ దీక్ష మహారాజ్, సురేందర్, జుదావత్ శివాజీ, బాబూలాల్,సురేష్, చందు,రమేష్, అవినాష్, గౌతమ్, నేనావత్ సతీష్, జూదావత్ ప్రభు, మూడ్ పాండు, పిఈటి సోమేష్, విద్యార్థులు పాల్గొన్నారు....

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లపై కూన శ్రీశైలం గౌడ్ సమీక్ష



కుత్బుల్లాపూర్, సిరిసిల్ల నియోజకవర్గంలోని సిరిసిల్ల పట్టణంలో రేపు జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ కూన శ్రీశైలం గౌడ్ మంగళవారం తంగళ్లపల్లి మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి జన సమీకరణ,సభా ఏర్పాట్లు, ఇతర కార్యక్రమాల నిర్వహణపై నాయకులతో చర్చించారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనేలా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో తంగళ్లపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మునిగే రాజు, సర్ కోఆర్డినేటర్ ప్రవీణ్ టోనీ, ముఖ్య నాయకులు, ఇతర నేతలు పాల్గొన్నారు.

# ఖైరతాబాద్ అసెంబ్లీ ఉప ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు తథ్యం

## బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్

**సనత్ నగర్(ప్రజాబలం ప్రతినిధి నరేష్) సెప్టెంబర్ 30** బుధవారం బేగంపేటలోని జొరాస్ట్రియన్ క్లబ్‌లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన సనత్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అదేవిధంగా పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్సీ సురభి వాణీదేవిలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గ పరిధిలో ఒక్క గ్రాడ్యుయేట్ కూడా మిస్ కాకుండా ఓటరుగా






నమోదు చేసుకునేలా కృషి చేయాలని అన్నారు. ప్రతి 50 ఇళ్లకు ఒక కమిటీ చొప్పున ఏర్పడి ఓటరు నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టాలని పిలుపునిచ్చారు. కాలనీలు, బస్తీలలో, అపార్ట్‌మెంట్ల వద్ద పార్టీ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్లను ఓటర్లుగా నమోదు చేసే కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. 2021లో జరిగిన గ్రాడ్యుయేట్ ఎన్నికలలో 10 వేల మందిని ఓటర్లుగా నమోదు చేయడం జరిగిందని, ఇప్పుడు 40 వేల ఓటర్ల నమోదు లక్ష్యంగా పని చేయాలని అన్నారు. ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా హామీలు అమలుకు నోచుకోకపోవడంతో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని వివరించారు. హామీల అమలుపై ప్రతిపక్ష పార్టీలు ప్రశ్నిస్తే నోటికి వచ్చినట్లు అడ్డూ అదుపూ లేకుండా మాట్లాడుతూ ఎదురుదాడికి దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలో జరిగే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో గ్రాడ్యుయేట్లు బీఆర్ఎస్‌కు తప్పక మద్దతు ఇస్తారని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి పాలనను గాలికొదిలి ప్రజా సమస్యలను విస్మరిస్తూ అడ్డగోలుగా భూములను దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ూ×= కార్యక్రమం విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తనకేం సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఈ సమావేశంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు నామన శేషుకుమారి, టి. మహేశ్వరి, ఆకుల రూప, కిరణ్మయి, అత్తిలి మల్లికార్జున్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్, కొలన్ బాల్ రెడ్డి, ఆకుల హరికృష్ణ, శ్రీనివాస్ గౌడ్, హన్మంతరావు, వెంకటేషన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# 8 వార్డుల్లో రూ.2.09 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**జహీరాబాద్, సెప్టెంబరు 30 ప్రజాబలం ప్రతినిధి:** జహీరాబాద్ పట్టణ అభివృద్ధిలో భాగంగా 8 వార్డుల్లో రూ.2.09 కోట్ల అభివృద్ధి నిధులతో చేపట్టనున్న వివిధ పనులకు మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్ తో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. 2, 4, 9, 10, 18, 22, 24, 30వ వార్డుల్లో స్థానిక అవసరాలకు అనుగుణంగా సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీలు, మురుగు కాలువలు, ఇతర మౌలిక వసతుల పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డులను సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి వస్తున్న అభ్యర్థనలు, స్థానికంగా నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. రోడ్లు, డ్రైనేజీలు, పారిశుద్ధ్యం, తాగునీరు, వీధిదీపాలు తదితర మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. పనుల సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జహీరాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు మున్సిపల్ పాలకవర్గం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులకు సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి, కార్మిక గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీ సురేష్‌కుమార్ శెట్కార్ లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ శిరీష సురేందర్‌రెడ్డి, డీఈ మహేష్, కౌన్సిలర్లు కవితా అశోక్, జహంగీర్, రంగా అరుణ్‌కుమార్, శ్రీధర్‌రెడ్డి, జమ్మిలుద్దిన్, నిజాముద్దీన్, జాఫర్, జావీద్, అతిక్ హక్కని, అక్రమ్, జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

# షేక్ లియకత్ అలీకి ఘన సన్మానం



**రంగారెడ్డి జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో క్లీనర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీ షేక్ లియకత్ అలీ 33 సంవత్సరాల సుదీర్ఘ సేవలను పూర్తి చేసుకొని బుధవారం, 30-09-2026న పదవీ విరమణ పొందారు.

ఈ సందర్భంగా జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించి, శ్రీ షేక్ లియకత్ అలీని కార్యాలయ అధికారి మరియు సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా సిబ్బంది అభినందించారు.



దీర్ఘకాలం పాటు కార్యాలయంలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, తన సేవలతో సహచరుల మన్ననలు పొందిన శ్రీ షేక్ లియకత్ అలీకి అధికారులు, సిబ్బంది పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి బాలేశ్వరి, ఏవీఎస్ ప్రసాద్, టైపిస్టు అనిత, ఆఫీస్ సబార్డినేట్ ఫకీర్ చంద్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు ఓరియంటేషన్ కార్యక్రమం



**కూకట్పల్లి (ప్రజాబలం ) సెప్టెంబర్ 30 :** కూకట్‌పల్లిలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. ఎన్. చంద్రన పాల్గొని, నేటి ఆధునిక కాలంలో మహిళలు అనేక రంగాలలో ప్రావీణ్యతను ప్రదర్శిస్తున్నారని, మీరు కూడా చదువుతో పాటు నైపుణ్యాలను నేర్చుకోవాలని అనేక పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని కళాశాలలో అందుబాటులో ఉన్న వివిధ విద్యా, సాంస్కృతిక ఇతర అవకాశాల గురించి వివరించారు. అలాగే విద్యార్థినులు తమ చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు సామాజిక బాధ్యతలను పెంపొందించుకోవాలని సూచించారు.మహిళా సాధికారత విభాగం (డబ్ల్యూ ఈ సి) ఆధ్వర్యంలో విద్యార్థినులలో మహిళా హక్కులు, భద్రత, స్వీయ రక్షణ, ఆత్మవిశ్వాసం సాధికారతపై అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. విద్యార్థినులు కళాశాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యాపరంగా వ్యక్తిగతంగా అభివృద్ధి చెందాలని సూచించారు. మహిళా సాధికారత విభాగం ( డబ్ల్యూ ఈ సి ) కన్వీనర్ డా. డి. పద్మ, మాట్లాడుతూ కళాశాల ప్రాంగణంలో ఎటువంటి సమస్యలు ఉన్న కమిటీ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మహిళా అధ్యాపకులు 120 డిగ్రీ ప్రథమ సంవత్సరం బాలికా విద్యార్థినులు పాల్గొని కార్యక్రమంను విజయవంతంగా చేశారు.

### చందానగర్‌లో గంజాయి స్వాధీనం.. ఇద్దరి అరెస్ట్

కొండాపూర్, సెప్టెంబర్ 30 : గంజాయి అక్రమ రవాణా, విక్రయానికి పాల్పడుతున్న ఇద్దరిని చందానగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 1.5 కిలోల గంజాయి, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారంతో చందానగర్ రైల్వే స్టేషన్ సమీపంలో పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయగా, గమనించిన నిందితులు పారిపోయేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వారిలో విశాఖపట్నానికి చెందిన మెరిపాటి మనోజ్‌కుమార్ (22), విజయనగరం జిల్లాకు చెందిన ఎం ఆశాజ్యోతి (23)లుగా గుర్తించారు. విచారణలో ఒడిశాలోని కుందులి ప్రాంతం నుంచి గంజాయిని కొనుగోలు చేసి హైదరాబాద్‌కు తరలించి విక్రయిస్తున్నట్లు వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న గంజాయి నమూనాలను ఎఫ్ఎస్ఎల్ పరీక్షలకు పంపించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ తెలిపారు.

# జెడ్ పి హెచ్ ఎస్ సికిందర్ పూర్ లో పదవి విరమణ పొందుతున్న నాగేశ్వరరావు ను ఘనంగా సన్మానించిన మహేందర్



**సంగారెడ్డి నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 30 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా** జెడ్ పి హెచ్ ఎస్ సికిందర్ పూర్ పాఠశాలలో నాగేశ్వరరావు పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఆనాటి విద్యార్థులు నేటి యువకులు విద్యావంతులు మహేందర్ స్నేహితులతో కలిసి ఘనంగా ఉపాధ్యాయులు నాగేశ్వరరావు గారిని ఘనంగా సన్మానించడం జరిగిందని ఫ్రెండ్స్ మహేందర్,తెలిపారు వారు చేస్తున్న సేవ ప్రశంసనీయం వారు విద్యార్థులపై చూపిన ప్రేమ అనురాగాలు ఆపేదలు మరపురానివని వారు ఉద్యోగరీత్యా అనేక ప్రదేశాలను ప్రశంసనీయమైన సేవలు అందిస్తూ ఎందరో విద్యార్థులను టీచర్లుగా పోలీస్ అధికారులుగా డాక్టర్లుగా విద్యావంతులుగా తీర్చిదిద్దిన ఘనత ఉపాధ్యాయులు దేనిని మహేందర్ తెలిపారు మిగిలిన జీవితం హ్యాపీగా కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా నిండు నూరేళ్ల జీతం కొనసాగించాలని తెలిపారు

# జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం




**కూకట్పల్లి (ప్రజాబలం ) సెప్టెంబర్ 30:** జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని అక్టోబర్ 1న కూకట్‌పల్లిలోని రామ్‌దేవ్‌రావు హాస్పిటల్‌లో రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు హాస్పిటల్‌లోని 4వ అంతస్తులో ఉన్న వీకేఆర్ ట్రస్ట్ బ్లడ్ సెంటర్‌లో ఈ శిబిరం జరుగుతుంది. రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్నవారికి ప్రాణదానం చేయవచ్చని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని హాస్పిటల్ యాజమాన్యం కోరింది.

రక్తదానం చేయాలనుకునేవారు ముందుగా భోజనం చేసి, తగినంత నీరు తాగాలని, తమ ఆరోగ్య పరిస్థితి వాడుతున్న మందుల వివరాలను వైద్య బృందానికి తెలియజేయాలని సూచించారు. దాతల అర్హతను వైద్య బృందం పరిశీలించిన అనంతరం రక్తదానం చేయవచ్చు. అనారోగ్యంగా ఉన్నవారు రక్తదానం చేయకూడదని, రక్తదానం అనంతరం విశ్రాంతి తీసుకుని ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు.

# ప్రజా శ్రేయస్సు కోసమే మా పాలన

## అభివృద్ధి పనులను ప్రారంభించిన నగర మేయర్ మహంకాళి స్వామి



**పెద్దపల్లి/గోదావరిఖని, సెప్టెంబర్-30, ప్రజాబలం ప్రతినిధి:** రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి బుధవారం నగరంలో విస్తృతంగా పర్యటించారు. బుధవారం కళ్యాణ్ నగర్ నుండి అడ్డగుంట పల్లి వెళ్ళే రోడ్డును ట్రాన్స్ కో అధికారులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నేతృత్వంలో వాణిజ్య ప్రాంతాల్లో రోడ్డు వెడల్పు చేసినప్పటికీ రహదారికి అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని ట్రాన్స్ కో అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే 50 వ డివిజన్ గాంధీనగర్ లో స్థానిక కార్పొరేటర్ ధూళికట్ట సతీష్ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సింగరేణి సంస్థ రూ12.50 లక్షల అంచనా వ్యయంతో ప్రతిపాదించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సింగరేణి కార్మికులు నివసిస్తున్న ఈ ప్రాంతంలో కనీస వసతుల కల్పన సింగరేణి భాధ్యతని, యుజిడి నిర్మాణం అత్యంత ఆవశ్యకమని అన్నారు. పనులను పర్యవేక్షిస్తూ అత్యంత నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. అలగే రామగుండం మండల తహశీల్దార్ రవీందర్ తో కలిసి 46 వ డివిజన్ సంజయ్ నగర్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రతిపాదించిన ఖాళీ స్థలాన్ని సందర్శించారు. ఖాళీ స్థలంలో ఇప్పటికే ట్రాన్స్ జెండర్ లకు ఇంటి స్థలాలు కేటాయించడం జరిగిందని, మిగిలిన స్థలాన్ని కూడా సర్వే చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్లాటిశీగ్ చేసి ప్రొసీడింగ్స్ జారీ చేయాలని అన్నారు. అనంతరం 47 వ డివిజన్ సాధనా నగర్ లో కార్పొరేటర్ దాసరి సాంబమూర్తితో కలిసి నిర్మాణంలో ఉన్న యుజిడి , సిసి రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాల కళాశాలలో చదువుతున్న విధ్యార్థులకు పోషకాహారం అందించాలనే ఆశయంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ సహకారంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అల్పాహార పథకం అక్టోబర్ 1 నుండి ప్రారంభించడానికి రామగుండంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో జరుగుతున్న ఏర్పాట్లను ఎంఇఓ మల్లేశం తో కలిసి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్పొరేటర్లతో పాటు నాయకులు అయోధ్యా సింగ్, కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎంపీడీవో రాజిరెడ్డి పదవి ఉద్యోగ విరమణ కార్యక్రమం..



నిజాంపేట్ మండల ప్రజాబలం ప్రతినిధి యెదుగని అంజయ్య : నిజాంపేట ఎంపీడీవో రాజిరెడ్డి పదవీ విరమణ కార్యక్రమం బుధ వారం శ్రీ రేణుక ఎల్లమ్మ ఫంక్షన్‌హాల్‌లో జరిగింది. జెడ్పీ సీఈవో ఎల్లయ్య, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్, డీపీవో యాదయ్య ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాంపేట మండలానికి ఎంపీడీవో రాజిరెడ్డి రెండేళ్ల 40 రోజులు సేవలందించడం గొప్ప విషయం అన్నారు. గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు ఆయన చేసిన సేవలు మర్చిపోలేవు అన్నారు. నిజాంపేట మండలానికి సంబంధించి అభివృద్ధి పథంలో నడిచేందుకు కిందిస్థాయి అధికారులతో కలిసికట్టుగా ఉంటూ ఉద్యోగాన్ని నిర్వర్తించేవారని ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకున్నట్లయితే మంచి ప్రభుత్వ ఉద్యోగిగా పేరు పొందవచ్చు అని తెలిపారు. అనంతరం రాజిరెడ్డి మాట్లాడుతూ గుడికందుల గ్రామానికి చెందిన నేను మొట్టమొదటిగా దుబ్బాక జూనియర్ కళాశాలలో మొదటి నియామకం పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ పనిచేయడం మొదలైందని 40 సంవత్సరాల ఐదు నెలలు నా జీవితాన్ని ప్రభుత్వ ఉద్యోగిగా సేవలందించామన్నారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ సమయపాలన పాటిస్తూ ఉద్యోగరీత్యా పై అధికారులు చెప్పిన విధంగా నడుచుకున్నట్లయితే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అలాగే నాపై చూపిన ప్రేమ ఆదరణ ఇలాగే ఉండాలని మీ ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ శ్రీనివాస్, ఇంచార్జ్ ఎంపీడీవో ముజయిద్దీన్,ఎస్సై రాజేష్, వ్యవసాయఅధికారి సోమలింగారెడ్డి,మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి, సర్పంచులు భాను ప్రకాష్ రెడ్డి, బొమ్మెన మల్లేశం,సునీత బాబు నాయక్, సుశీల సురేష్, బాబు నాయక్,ఉపసర్పంచ్ ఆకుల మహేందర్,నాయకులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,నసీరుద్దీన్ వై.వెంకటేశం,రవీందర్ రెడ్డి,లింగం గౌడ్,అమరసేనారెడ్డి మాజీ ఎంపీపీ సిద్దరాములు, తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు మండలంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

## 71 మంది లబ్ధిదారులకు రూ.19.14 లక్షల CMRF సాయం



సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 30: కల్లూరు మండలంలోని పలు గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న నూతన స్మార్ట్ రేషన్ కార్డులను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. చిన్న కోరుకొండి, పెద్ద కోరుకొండి, చెన్నూరు, ఎర్రబోయినపల్లి గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆమె పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలతో గ్రామాల్లో, ముఖ్యంగా మహిళల్లో సంతోషకరమైన వాతావరణం నెలకొందన్నారు. ప్రజల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.



71 కుటుంబాలకు రూ.19.14 లక్షల CMRF సాయం

కల్లూరు మండలం, కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF) చెక్కులను ఎమ్మెల్యే రాగమయి దయానంద్ అందజేశారు. మొత్తం 71 మంది లబ్ధిదారులకు రూ.19,14,500 విలువైన చెక్కులను పంపిణీ చేశారు.

ఆపద సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ కార్యక్రమాల్లో కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, ఆవీజ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అర్జున్ రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉస్మాన్, అధికారులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, NSUI నాయకులు, ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఉడుతలపల్లి శివారు పొదల్లో మృతదేహం లభ్యం



చండూరు, సెప్టెంబర్ 30 : చండూరు మండలం ఉడుతలపల్లి గ్రామ శివారులో రోడ్డు పక్కన గడ్డి పొదల్లో ఓ వ్యక్తి మృతదేహం బుధవారం కనిపించడం మండలంలో కలకలం రేగింది. బుధవారం ఉదయం మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే చండూరు పోలీసులకు సమాచారం అందించారు. మృతుడిని కనగల్ మండలం పోనుగోడు గ్రామానికి చెందిన బండమీది శ్రీనుగా గుర్తించారు. శ్రీను కూరంపల్లి గ్రామంలో బైక్ మెకానిక్ షాప్ నిర్వహిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. మంగళవారం రాత్రి ప్రమాదం జరిగి ఉండొచ్చని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. మృతదేహం లభించిన ప్రదేశం, పరిసరాలను పరిశీలించారు. ప్రమాదం వల్ల చనిపోయాడా లేక ఇంకా ఇతర కారణాలతో మరణించి ఉండవచ్చా అని స్థానికులు అనుమానాలు వ్యక్త పరుస్తుండడంతో మరణానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# అక్టోబర్ 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు...

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, సెప్టెంబర్ -30, ప్రజాబలం ప్రతినిధి : అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అక్టోబర్ 1న గురువారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లాలోని వయోవృద్ధులందరూ పాల్గొని అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. వయోవృద్ధుల సంక్షేమం, వారి హక్కులు, గౌరవప్రదమైన జీవనం పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని వయోవృద్ధులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనంపై నిషేధాజ్ఞలు :

## రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



పెద్దపల్లి, సెప్టెంబర్ 30, ప్రజాబలం ప్రతినిధి :సాధారణ ప్రజలు, ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి కొందరు వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ పలు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మద్యం మత్తులో వీధులు, రహదారులపై అసభ్య పదజాలంతో ప్రవర్తించడం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిషేధాజ్ఞలు విధించినట్లు పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు అక్టోబర్ ఒకటో తేదీ నుండి నవంబర్ 1 తేదీ వరకు అమల్లో ఉంటాయని, పరిస్థితులను బట్టి కాలపరిమితిని పొడిగించే అవకాశం ఉందని తెలిపారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 223, హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్,1348 ఫసలీ నిబంధనల ప్రకారం నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హెచ్చరించారు.

# పంట మార్పిడితో నీటి వనరుల సంరక్షణ

## రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గుచూపాలి: కోదండరెడ్డి

## కిసాన్ మేళాలో ఆధునిక వ్యవసాయంపై అవగాహన

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం, సెప్టెంబరు 30: వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుని, ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయడం ద్వారా నీటి వనరులను ఆదా చేయడంతోపాటు భూసారాన్ని పరిరక్షించుకోవచ్చని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ ఎం. కోదండరెడ్డి అన్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు పంట మార్పిడి విధానాన్ని పాటించాలని సూచించారు.



కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి కిసాన్ మేళాకు జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్‌రెడ్డి, రైతు సంక్షేమ కమిషన్ సభ్యురాలు భవానీ రెడ్డితో కలిసి కోదండరెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యాన పంటలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ రాయితీలు అందిస్తున్నాయని తెలిపారు.



రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం, ప్రకృతి వ్యవసాయం, జీవ ఎరువులు, జీవ పురుగుమందులు, ప్రభుత్వ వ్యవసాయ పథకాలపై అవగాహన కల్పించడమే కిసాన్ మేళా ప్రధాన ఉద్దేశమన్నారు. జిల్లాలో అమలవుతున్న వివిధ సబ్సిడీ పథకాల వివరాలను రైతులకు అధికారులు వివరించారు.

మిల్లెట్లు, పండ్లు, కూరగాయల సాగు వైపు రైతులు దృష్టి సారించాలని కోదండరెడ్డి సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న గ్రీన్ ఎరువు విత్తనాలు, ఫెర్టిలైజర్ బుకింగ్ అప్లికేషన్, రైతు భరోసా, రైతు బీమా, సాయిల్ హెల్త్ కార్డులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వ్యవసాయ స్టాళ్లను ఆయన సందర్శించారు.

కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నర్సింహులు యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఆర్టీఏ కమిటీ సభ్యుడు జైపాల్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్లు జాము రవి, శ్రీదేవి, వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పంటల మద్దతు ధరలు పెంచుతూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయం



న్యూ డిల్లి సెప్టెంబర్ 30:ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ పలు రబీ పంటల మద్దతు ధరలను పెంచుతూ కీలక నిర్ణయాలు తీసుకుంది. 2027-28కి గాను గోధుమల MSP“ క్వింటా రూ.2,585 నుంచి రూ.2,610కి, శనగలకు రూ.5,875 నుంచి రూ.5,958కి పెంచింది. అలాగే బార్లీకి 5.2,150 ?? .2,286, ? 5.7,000 నుంచి రూ.7,390కి, SAFFLOWE=(తెల్ల కుసుమ) కు 5.6,540 నుండి 5.7,215 వరకు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com